సమావేశము – III
వాల్యూము – II
నెం. 3.

వెల : రూ. 8–00
19 మార్చి, 2015
గురువారము,
(శక సం. 1936,
ఫాల్గుణం – 28)

# తెలంగాణ శాసన పరిషత్ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు ... 01 –21

2. ప్రభుత్వ ప్రతిపాదన:
"2014–2016 జడ్.ఆర్.యు.సి.సి. మరియు డి.ఆర్.యు.సి.సి. ల్లో సభ్యుల ఎన్నిక "– గురించి ... 22

3. ప్రకటన:
"2014–2016 జడ్.ఆర్.యు.సి.సి. మరియు డి.ఆర్.యు.సి.సి. ల్లో సభ్యుల ఎన్నిక షెడ్యూల్ " – గురించి ... 22

4. సభా కార్యక్రమం : ... ... 22
వాయిదా తీర్మానాల తిరస్కరణ గురించి

5. రూల్స్ కమిటి నివేదిక సమర్పణ ... ... 23

6. ప్రత్యేక ప్రస్తావన ... ... 23

7. లఘు చర్చ :
" రైతులకు గిట్టుబాటు ధర, విద్యుత్ పరిస్థితి మరియు రైతుల యొక్క ఇతర అంశాలు" – గురించి. ... 23 – 33

******

# తెలంగాణ  శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| **డెప్యూటి చైర్మన్** | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | : | డా. వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీమతి యస్. నాగమణి |

* * * * *

# తెలంగాణ శాసన పరిషత్తు

## అధికార నివేదిక

## (మూడవ సమావేశము – తొమ్మిదవ రోజు)

గురువారం, మార్చి 19, 2015

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైంది)**

**(గౌరవ చైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

మిస్టర్ చైర్మన్: అందరికీ నమస్కారం. ఇప్పుడు ప్రశ్నోత్తరాల సమయం . ప్రశ్న నెం.402.

సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు సూపర్ ఫైన్ బియ్యం సరఫరా

***ప్రశ్న నెం.402(62)** సర్వశ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి బాలసాని లక్ష్మీనారాయణ, డి. రాజేశ్వర్ రావు: గౌరవనీయులైన ఆర్థిక, పౌరసరఫరాలు, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలోని వివిధ సాంఘిక సంక్షేమ నైవాసిక వసతి గృహాలు, విద్యాసంస్థలకు అత్యంత నాణ్యమైన బియ్యాన్ని సమకూర్చాలని ఉద్దేశించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) ఈ ప్రయోజనం కోసం చేసిన బడ్జెటు కేటాయింపుల వివరాలేమిటి ;

(ఇ) అయితే, ఇప్పటి వరకు సరఫరా చేసిన పరిమాణం వివరాలు ఏమిటి, వర్తింప చేసిన వసతి గృహాల సంఖ్య ఎంత ?

గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, చిన్నమొత్తాల పొదుపు, రాష్ట్ర లాటరీలు, వినియోగదారు వ్యవహారాలు, లీగల్ మెట్రాలజీ, పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్)

(అ) అవునండీ.

(ఆ) బియ్యపు పథకం సబ్సిడి క్రింద పౌరసరఫరాల శాఖకు సమకూర్చిన బడ్జెటు సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్న భోజనానికి కూడా అత్యంత నాణ్యమైన బియ్యం జారీపై సబ్సిడికి వర్తిస్తుంది.

(ఇ) ఇప్పటి వరకు 2,695 వసతి గృహాలు, 27,865 పాఠశాలను వర్తింపచేస్తూ, 20,389 మెట్రిక్ టన్నులు (హాస్టళ్ళకు 8719 మెట్రిక్ టన్నులు, పాఠశాలలకు 11670 మెట్రిక్ టన్నులు) అత్యంత నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయడమయింది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయుల నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్): అధ్యక్షా, మేమంతా కూడా వసతి గృహాలలో చదువుకుని వచ్చిన వాళ్లం . గతంలో వసతి గృహాలలో నాణ్యమైన బియ్యం లభించేది కాదు. బియ్యం ఇచ్చినా కానీ సరైన కన్వర్షన్ ఛార్జెస్ ఇవ్వకపోవడం వల్ల హాస్టల్ వార్డెన్స్ – మీ ఇష్టముంటే తినండి లేకపోతే లేదంటూ వాటిని నిర్వహించిన విషయం మీకు తెలియంది కాదు. తెలంగాణ రాష్ట్రంలో ఆ విధానానికి స్వస్తి చెప్పి, వసతి గృహాలలో ఉంటే మన సొంత ఇంట్లో ఉన్నట్లుగా భావించేలా ఆ వసతి గృహాల నిర్వహణ మార్చాలనే ఉద్దేశ్యంతో మీ ప్రయత్నం కొనసాగుతుందా? రెండు – బియ్యం బాగా సరఫరా చేస్తున్నారు, అయితే పిల్లలకి ఇచ్చే కాస్మొటిక్ ఛార్జెస్/కన్వర్షన్ ఛార్జెస్ వార్డెన్లకి రాకపోవడం వల్ల, మూడు నాలుగు నెలల నుంచి బకాయిలు ఉండడం వల్ల, తద్వారా నాణ్యమైన భోజనం పెట్టలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఏవిధంగానైతే మీరు నాణ్యమైన సన్నబియ్యం ఇస్తున్నారో అదే మాదిరిగా ఇతరత్రా ఛార్జీలు ఏవైతే ఉన్నాయో వాటిని నెలా నెలా చెల్లించేలా పరిపాలనలో మార్పులు తీసుకొచ్చే అవకాశం ఉందా?

మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే బడ్జెట్. దీంట్లో కూడా కన్వర్షన్ ఛార్జెస్ గిట్టుబాటు కావడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది, తద్వారా ఈ వంట వండే వారికి గిట్టుబాటు లేకపోవడం వల్ల వారు ఇంట్రెస్ట్ చూపించలేకపోతున్నారు.

దానికి ప్రత్యామ్నాయంగా చర్యలు తీసుకునే అవకాశం ఉందా? మధ్యాహ్న భోజన పథకంలో ఎక్కువగా లబ్ధిదారులు గ్రామాలలో ఉండే వాళ్లే. కొన్ని జిల్లాలలో ఈ పథకాన్ని ఇతరత్రా ఉండే ఏజన్సీకి అప్పజెప్పారు. హైదరాబాదులో నంది ఫౌండేషన్‌కి అప్పజెప్పారు, మెదక్ జిల్లాలో అక్షయపాత్ర కి అప్పజెప్పారు. ఆవిధంగా దీన్ని ఏజన్సీలకి అప్పజెప్పి చేతులు దులుపుకునే ప్రయత్నం ఏదైనా చేస్తోందా? స్పష్టంగా, సముచితమైన సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక మరియు పౌరసరఫరాల శాఖామాత్యులు)ః అధ్యక్షా, వాస్తవానికి ఇందులో బియ్యం వరకే నాకు సంబంధించిన ప్రశ్న. కానీ వారు సీనియర్ సభ్యులు, టీచర్ ఎమ్మెల్సీగా వచ్చిన పెద్దలు కాబట్టి ఈ ప్రశ్నకి ఉన్నంతలో నేను సమాధానం చెప్పే ప్రయత్నం చేస్తాను. ఎందుకంటే ఇది వెల్ఫేర్‌కి సంబంధించిన ముగ్గురు మంత్రులకు –యస్సీ, యస్టీ, బి.సి. శాఖల మంత్రులకు సంబంధించిన అంశం.

ఇందులో రెండు అంశాలున్నాయి. ఒకటి – హాస్టల్స్‌కి ఇచ్చే బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం లేదు. మనం సన్నబియ్యాన్ని కొనుక్కొని ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం రూ.5.65పైసలకి కిలో చొప్పున ఇస్తే, దాన్ని మనం రూపాయికి కిలో చొప్పున అన్ని హాస్టల్స్‌కి అందజేస్తున్నాం. రెండు – ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి వరకు ఆ మూడు సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వమే పూర్తి భారాన్ని భరిస్తోంది. కేవలం ఈ చిన్న పిల్లలకే ఈ కార్యక్రమం ఉంది. ఈరోజు సన్నబియ్యం ఇచ్చి మంచి భోజనం పెడుతున్నారు కానీ వారికిచ్చే దుప్పట్లు, డ్రెస్సులు, ప్లేట్లు, గ్లాసులు, కాస్మొటిక్ ఛార్జెస్ గురించి ప్రభుత్వం ఏమైన చర్యలు తీసుకుంటుందా అని అడిగారు. ఏదైతే బాలురకి కాస్మొటిక్ ఛార్జెస్ క్రింద నెలకు రూ.50లు ఇస్తున్నారో దాన్ని రూ.100లకి పెంచాలని, బాలికలకి ఇచ్చే రూ.75లను రూ.125లకు పెంచాలని ఆల్‌రెడీ నిర్ణయం తీసుకున్నాం. బ్లాంకెట్స్ విషయంలో కూడా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఒక జత చొప్పున ఇప్పటికే ఇస్తున్నాం, అవసరమైతే చలికాలంలో అదనంగా బ్లాంకెట్స్ ఇవ్వాలని కూడా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే వారికి డ్రెస్సులు ఇస్తున్నాం. కానీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో ఎక్కడా కూడా టాయిలెట్ సదుపాయాలు సరిగా లేవు, బాతురూం సదుపాయం సరిగా లేదు, అధ్వాన్నమైన పరిస్థితుల్లో ఉన్నాయి. కాబట్టి అలాంటి వాటిల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. తప్పకుండా రాబోయే కాలంలో ప్రభుత్వపరంగా నిర్వహింపబడే హాస్టల్స్‌లో సౌకర్యాల కల్పనకి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

మధ్యాహ్న భోజన పథకంలో చాలా ఇబ్బందులున్న మాట వాస్తవం. అక్కడ కిచెన్ షెడ్లు లేవు. స్కూల్స్‌లో కిచెన్ షెడ్లు లేక, కాంపౌండ్ వాల్స్ లేక, గేట్లు లేకపోవడంతో వంచిన గంజి వాసనకి పందులు వచ్చి అవి పందుల దొడ్లుగా, పందుల నిలయాలుగా మారిపోయిన విషయం తెలుసు. వారు నేను కలిసి హెచ్ఆర్‌డిలో ఉన్నపుడు చాలా చర్చలు జరిగాయి. అలాంటి సమస్యలన్నీ క్రోడీకరించి దశల వారీగా పరిష్కరించే ప్రయత్నం తెలంగాణ ప్రభుత్వం తప్పకుండా చేస్తుంది. వంట వండే వాళ్లకి నాలుగు నెలలు, ఆరు నెలలకి ఒకసారి ఇచ్చే సిస్టం ఉంది. అలాగాకుండా ప్రతి నెలా చెల్లించేలా చర్యలు తీసుకుంటాం. ఏ స్కూలుకి పోయినా బిడ్డా మాకు పైసలు రావడం లేదని చెబుతున్నారు. మధ్యాహ్న భోజనం వండే వారంతా చిన్నచిన్న వాళ్లు కాబట్టి , వాళ్లకిచ్చే గౌరవ వేతనం కావచ్చు – ప్రభుత్వ ఉద్యోగులకు ఏవిధంగానైతే ప్రతి నెలా మొదటి వారంలో జీతాలు చెల్లిస్తున్నామో అదే పద్ధతిలో వీళ్లకి కూడా పే చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీ డి. రాజేశ్వర్ రావు(నామినేటెడ్)ః అధ్యక్షా, మంత్రిగారు బ్రహ్మాండంగా సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఈరోజు వసతి గృహాలకు సన్నబియ్యం ఇస్తున్నారు. నేను కూడా రెండు సంవత్సరాలు గవర్నమెంటు హాస్టల్‌లో ఉన్నాను. మాకు వంద గ్రాముల రైస్ ఇచ్చేవారు. భోజనం చేశామా, మంచిగా ఉన్నావా అని అడిగే వాళ్లే లేరు ఆనాడు. ఆ రోజుల్లో మేము తినే భోజనంలో రాళ్లు, పురుగులు ఉండేవి. రైస్ దొడ్డుగా ఉండేవి. ఒక పూట తింటే ఇంకొక పూట తినే వాళ్లం కాదు. కానీ నేడు ముఖ్యమంత్రిగారు యస్సీ,యస్టీ, బిసి, పేద వాళ్ల పిల్లల విషయం గురించి ప్రత్యేకంగా ఆలోచించి , ఆ పిల్లలకి మంచి భోజనం పెట్టాలి, సన్న బియ్యం ఇవ్వాలని ఆలోచన చేసి, వాళ్ల నిజమైన స్థితిని గుర్తించి, సన్న బియ్యం ఇచ్చి, మంచిగా కడుపు నిండా భోజనం చేసేలా అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, ఈ ప్రశ్న యస్సీ, యస్టీ, బిసి మంత్రులకు వర్తిస్తుందని అన్నారు. సార్, మీరు ఫైనాన్స్ మినిస్టర్, ఏ శాఖకైనా మీద్వారానే డబ్బులు వెళ్లాలి. మార్కెటులో ఆకుకూరలు, కూరగాయల రేట్లు బాగా పెరిగాయి. కాబట్టి యస్సీ,

యస్టీ,బిసి, మైనారిటీ విద్యార్థులకు ఇచ్చే మెస్ ఛార్జీలను పెంచితే బాగుంటుంది. ఆవిధంగా పెంచితే బియ్యంతోబాటు నాణ్యమైన ఆహారం వారికి దొరుకుతుంది. పుష్కలంగా తిని ఆరోగ్యంగా ఉంటారు. మంచిగా చదువుకుంటారు. రాబోయే రోజుల్లో ఈ హాస్టళ్లలో చదువుకున్న వాళ్లను బయట కాన్వెంట్లలో చదువుకున్న వాళ్లతో కంపేర్ చేసినపుడు – రెసిడెన్షియల్‌స్కూల్స్‌లో ప్రమాణాలు గొప్పగా ఉంటాయి, మెరిట్ వస్తుంది, మా భవిష్యత్తు బాగుంటుందని రాబోవు తరాలకు నమ్మకం కలిగించే విధంగా మేము చెప్పిన కార్యక్రమాలను చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి (ఉపాధ్యాయుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, ఈ సన్నబియ్యాన్ని ప్రవేశపెట్టినప్పటి నుంచి విద్యార్థుల్లో సంతోషానికి అవధులు లేవు. హాస్టల్స్‌కి, మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యం ఇస్తున్నందుకు నేను ఒక విద్యాశాఖ ప్రతినిధిగా ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రికి, ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈసందర్భంగా ప్రభుత్వానికి ఒక చిన్న విన్నపం. ఈ సన్నబియ్యం ప్రవేశపెట్టిన తర్వాత నేను చాలా పాఠశాలలను సందర్శించి, పిల్లలతోబాటు మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్నాను. మధ్యాహ్న భోజన పథకం క్రింద ఉన్నత పాఠశాలలో ప్రతి విద్యార్థికి 150గ్రాములు, ప్రైమరీ స్కూల్‌లో వంద గ్రాముల సన్నబియ్యం ఇస్తున్నారు. అయితే ఈ క్వాంటిటీ బాలికల పాఠశాలలు, కోఎడ్యుకేషన్ ఉన్న చోట్ల సర్దుబాటు అవుతోంది. కానీ నేను గమనించాను, బాలుర పాఠశాలల్లో ఈ క్వాంటిటీ సరిపోవడం లేదు, సన్న బియ్యం కాబట్టి బాలురు కొంచెం ఎక్కువగా తింటున్నారు. కాబట్టి ఈ ఇప్పుడు ఇస్తున్న 150 గ్రాములను పెంచే ఆలోచన ఏదైనా ఉందా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం): సార్, మేనిఫెస్టోలో లేకపోయినా గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ ఆర్థిక శాఖామాత్యులు సన్నబియ్యం ఇవ్వడం వల్ల, రాష్ట్ర వ్యాప్తంగా ఆ పథకాన్ని ప్రారంభించి ఆ పిల్లలతో కలిసి భోజనం చేసినపుడు గమనించాం, ఆ పిల్లలు ఎంతో సంతోషంగా ఉన్నారు. జనార్థన్‌రెడ్డిగారు చెప్పినట్లు కొంచెం ఎక్కువ కూడా తింటున్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా సన్నబియ్యం ఇవ్వాలని కోరుతున్నాను. అంగన్‌వాడీ కేంద్రాలలో న్యూట్రిషన్ ఫుడ్, ఎగ్, మిల్క్, బ్రెడ్ ఇస్తున్నారు, దానికి అదనంగా ఈ దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం ఇవ్వాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ): నిజానికి ఇదొక అద్భుతమైన ప్రణాళిక. మన గౌరవ మంత్రివర్యులు ఈటల రాజేందర్‌గారు హాస్టళ్లలో ఉండి చదువుకున్నారు. పిల్లలు ఇబ్బంది పడుతున్నారనే విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి పోతే, ఎంత డబ్బు ఖర్చయినా ఫర్వాలేదు అని ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నారు. సన్నబియ్యం కావడం వల్ల 9, 10 తరగతుల పిల్లలు కొంచెం ఎక్కువగా తింటున్నారు. సరిపోయే పరిస్థితి లేదు దాన్ని పెంచే అవకాశం ఉందా? ఉంటే పెంచాలని కోరుతున్నాను. సన్నబియ్యంతో భోజనం పెట్టడం వల్ల మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బాగా పెరిగింది. ఇదొక మంచి కార్యక్రమం అని తెలియజేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ఇదొక పెద్ద సబ్జెక్టు, ఇష్టమైన సబ్జెక్టు కూడా. ఉపన్యాసం ఇవ్వడం కాదు కానీ గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కొన్ని సమస్యలున్న మాట వాస్తవం. స్కాలర్‌షిప్పులు, మెస్ ఛార్జీలు పెంచాలని కోరుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఆలోచన చేసి కొంత మంది అనుభవం గల వ్యక్తులతో మాట్లాడారు. తప్పకుండా ఎంతో కొంత మెరుగైన వాతావరణం వస్తుందని ఆశిస్తున్నాం. ఆ దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

రెసిడెన్షియల్‌స్కూల్స్‌లో ఉండే విద్యార్థుల సంఖ్య, శాతానికి – హాస్టల్స్‌లో ఉండే దానికి చాలా వ్యత్యాసం ఉంది. మేము సర్వే చేస్తే – రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 400 మంది విద్యార్థుల అడ్మిషన్ ఉంటే 390 నుంచి 395 మంది ప్రజెంట్ అవుతున్నారు. అటెండెన్స్ బాగా ఉంటోంది. Whereas హాస్టల్‌లో వంద మంది ఉంటే, 40, 50,60 లేదా మంచి హాస్టల్ అయితే 80శాతం ప్రజెంట్ ఉంటుంది. కాబట్టి రాబోయే రోజుల్లో ఈ హాస్టల్స్ మీద ఖర్చు పెట్టేకంటే రెసిడెన్షియల్‌స్కూల్స్ మీద ఖర్చు పెడితే మంచి ఫలితాలు వచ్చే ఆస్కారం ఉంటుంది, హాస్టల్స్ సంఖ్య పెంచే పద్ధతి మంచిది కాదు. ఒక రెసిడెన్షియల్ స్కూల్ కడితే అది వంద హాస్టల్స్‌కి సమానంగా ఉండే ఆస్కారం ఉంటుంది. కాబట్టి అలాంటి రెసిడెన్షియల్ స్కూల్స్‌ని కట్టి క్రమేపీ విద్యార్థులను అక్కడికి షిఫ్ట్

చేయాలనే సంకల్పం ఉంది. ఆటోమేటిక్‌గా ఆ సౌకర్యాలన్నీ రెసిడెన్షియల్ స్కూల్‌లో వచ్చే ఆస్కారం ఉంది. అవసరం మేరకు పంచే ఆస్కారం ఉంది.

బియ్యం క్వాంటిటీ సరిపోవడం లేదన్నారు. అమ్మాయిలున్న చోట సరిపోతుంది ఎందుకంటే వాళ్లు తక్కువగా తింటారు కాబట్టి. మేము ఏమంటున్నామంటే – రీస్ట్రిక్షన్ లేదు ఏప్రిల్ వరకు ఆల్‌రెడీ రైస్ ఇచ్చాం. టీచర్లు తిన్నా మీరు ఇబ్బంది పడకండి, పిల్లలు కొంచెం ఎక్కువ తిన్నా ఇబ్బంది పడకండని చెప్పాం. ప్రైమరీ స్కూల్స్‌లో వంద గ్రాములు, ఆ పై స్కూల్స్‌లో 150 గ్రాములు ఇస్తున్నారు. హాస్టల్స్‌లో ప్రీమెట్రిక్ అయితే 400గ్రాములు, పోస్ట్ మెట్రిక్ అయితే 600గ్రాములు ఇస్తున్నాం. ఎప్పుడైనా ఆయా వార్డెన్లు, హెడ్‌మాస్టర్లు సన్నబియ్యాన్ని డ్రా చేసుకోవడానికి ప్రొవిజను పెట్టాం . ఈ రెండు నెలల్లో వచ్చిన కన్‌జమ్షన్ ఆధారంగా, వచ్చే విద్యా సంవత్సరంలో ఎంత ఇవ్వాలో ఒక పక్కా డేటా తీసుకుని ప్రభుత్వపరంగా జారీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికి మాత్రం ఎవరికీ రీస్ట్రిక్షన్ పెట్టలేదు. తెలంగాణ ప్రభుత్వం యొక్క మొట్టమొదటి ప్రాధాన్యత – పిల్లలకి సన్నబియ్యం ఇచ్చి కడుపు నిండా అన్నం పెట్టడం.

ఉ. 10.20 అంగన్‌వాడీలకు కూడా తప్పకుండా ఆలోచన చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు శాసనసభలో తెలియజేయడం జరిగింది. దానికి కూడా రాబోయేకాలంలో పాజిటీవ్‌గా ఆలోచిస్తామని ఆశిస్తున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యం పెడుతున్నారు, దానివల్ల పిల్లల హాజరు శాతం కూడా పెరుగుతోంది. అందరూ చాలా అప్రిషియేట్ చేస్తున్నారు. నల్గొండ పట్టణంలో నలభైమంది అంధ విద్యార్థులకు స్వచ్ఛందంగా ఒక స్వచ్ఛంద సంస్థ విద్యాబోధన చేస్తోంది. ఆ పిల్లలకు సన్నబియ్యం సరఫరా చేసేటువంటి సౌకర్యం కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ఇదొక్కడేకాదు. అక్కడక్కడా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అనాథల వసతి గృహాలు చాలా నడుస్తున్నాయి. దాదాపుగా అందరు కూడా వారి, వారి అవసరాలను మాకు తెలియజేయడం జరిగింది. ఒక దగ్గర ఇస్తే, అది అక్కడితో ఆగిపోదు. ఇస్తే మొత్తంగా తెలంగాణ రాష్ట్రమంతా కూడా ఇవ్వాలి. కాబట్టి, రాష్ట్రం మొత్తంగా ఎంతమంది ఉన్నారు. ప్రభుత్వానికి భారం ఎంత పడుతోందనే విషయాలు చూడాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇలాంటి పిల్లల విషయంలో పాజిటీవ్‌గా ఆలోచించే ఆస్కారం ఉంది. కాబట్టి ఈ అనాథల విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్) : అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షేమ వసతి గృహాలకు సన్నబియ్యం కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోంది. చాలా సంతోషం, వారికి కృతజ్ఞతలు. కానీ పాపం కళ్లు లేని పిల్లలకు మేము ప్రతిపాదన పెడితే రాష్ట్రమంతా అడుగుతారని అంటున్నారు. రాష్ట్రమంతా అడిగితే ఇస్తే నష్టం ఏముంది, మానవతా దృక్పథంతోటి ఇవ్వాల్సినటువంటి అవసరం ఉంది. గౌరవ మంత్రిగారు ఏదో రెస్ట్రిక్ట్ అయి మాట్లాడుతున్నారు. దయచేసి వారికి ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, వారు నా జవాబును అర్థం చేసుకున్నారని అనుకుంటున్నాను. అంధుల విషయంలో, అనాథల పిల్లల విషయంలో ఎవరున్నా కూడా ఆ సంఖ్య ఎంత ఉంది, ఎంతమందికి ఇస్తే ప్రభుత్వానికి ఎంత భారం పడుతుందనేది చూసి, ప్రభుత్వం పాజిటీవ్‌గానే స్పందిస్తుందని మనవి చేస్తున్నాను.

## ఆయుధాల లైసెన్సుల

*ప్రశ్న నెం. 438(63) సర్వశ్రీ ఎం. రంగారెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డి, టి. సంతోష్ కుమార్: గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ఆయధాల లైసెన్సులను జారీ చేయడం కోసం అనుసరిస్తున్న కార్య విధాన వివరాలు ఏమిటి;

ఆ) రాష్ట్రంలో ఆత్మ రక్షణ అనే ఆధారం చూపుతూ ఆయుధాలను కలిగి వున్న వ్యక్తుల జిల్లా వారి వివరాలు ఏమిటి;

ఇ) రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో యథేచ్ఛగా ఆయుధాలను అనాధీకృతంగా తయారు చేసి, ఉపయోగిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఈ) అయితే, ఈ విషయంలో తీసుకోవాల్సిన చర్య ఏమిటి?

గౌరవనీయులైన హోంశాఖ మంత్రి గారు (శ్రీ నాయిని నర్సింహారెడ్డి): అ)1959 ఆయుధాల చట్టం, 1962 నియమాలలోని నిబంధనలకు అనుగుణంగా ఆయుధాల లైసెన్సులను మంజూరు చేయడమవుతుంది.

ఆ) 1) ఆత్మ రక్షణ మరియు (2) టార్గెట్ షూటింగ్ పోటీలలో పాల్గొనడాన్ని ఆధారంగా చూపుతూ ఆయుధ లైసెన్సులను కలిగి వున్న వ్యక్తుల జిల్లా వారి వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| | | |
|---|---|---|
| ఆదిలాబాద్ | --- | 137 |
| సైబరాబాద్ | --- | 1833 |
| హైదరాబాద్ | --- | 4723 |
| కరీంనగర్ | --- | 228 |
| ఖమ్మం | --- | 116 |
| మహబూబ్‌నగర్ | --- | 265 |
| మెదక్ | --- | 113 |
| నల్లగొండ | --- | 265 |
| నిజామాబాద్ | --- | 73 |
| రంగారెడ్డి | --- | 106 |
| వరంగల్లు | --- | 215 |
| మొత్తం | --- | 8109 |

ఇ) లేదండీ.

~~ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.~~

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఆయుధాల లైసెన్సుల విషయంలో కొద్దిగా మానిటరింగ్ చేయాల్సిన అవసరం ఉంది. ఆయుధాల లైసెన్సులు కలిగి ఉన్నవారు ఎవరు? వారు ఏ క్యాటగిరి కలిగి ఉన్న వ్యక్తులు, గతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి, శిక్షలు పడి బయటకు వచ్చి, కొన్ని శిక్షలు పడకుండా కేసులున్నటువంటి వివరాలు. అలాగే అసాంఘిక శక్తులకు అక్రమ ఆయుధాలు ఏమైనా ఉన్నాయా? అనే వాటిమీద వెరిఫికేషన్ అవసరం. సెటిల్‌మెంట్లలో, అక్కడక్కడా దౌర్జన్యాలు చేసేటువంటి కార్యక్రమాల్లో అనేక సంఘటనలు పేపర్లో కూడా వస్తున్నాయి. ఈ ఆయుధాల సప్లై కూడా సిటీ చుట్టుప్రక్కలా పోలీసులు ఇటీవల కార్డాన్ చేసినప్పుడు లైసెన్సులు లేనటువంటి ఆయుధాలు పట్టుబడినటువంటి విషయాలు నేను వార్తాపత్రికల్లో గమనించడం జరిగింది.

గౌరవ మంత్రివర్యులను, వారి అధికార యంత్రాంగాన్ని నేను కోరేదేమంటే ఇది ముఖ్యమైన విషయంగా భావించి నిరంతరం మానిటరింగ్, కౌన్సిలింగ్, విజిలెన్స్ ఉండాలని కోరుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీల మీద మీదగ్గర enactment తీసుకువచ్చే ఆలోచన ఏమైనా ఉన్నదా, ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీలు పుట్టగొడుగులా పుట్టుకొస్తున్న వాటిమీద మీ అజమాయిషీ ఏమిటి, వారు ఆయుధాలు కలిగి ఉన్నారా. ఆయుధాలు కలిగి లేకపోతే అనాధికారికంగా ఆయుధాలు ఉపయోగిస్తున్నారా. ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీల సంఖ్య ఎంత. వాటిలో ఎంత మంది పనిచేస్తున్నారు. వాటి ప్రామాణికాలు ఏమిటి. ఎక్కడెక్కడ misuse అవుతుంది. దయచేసి ఈ విషయాలపై దృష్టి పెట్టాలని గౌరవ మంత్రి వర్యులను మీద్వారా కోరుతున్నాను. ఎందుకంటే అనేక సంఘటనలు కూడా జరుగుతున్నాయి. నాకు తెలిసి కొన్ని సంవత్సరాల క్రితం ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీ వారు గాలిలో కాల్పులు జరిపిన సంఘటనలు వార్తల్లో చూశాను. దానికి లైసెన్సు లేనటువంటి విషయం. ప్రజా భద్రతా, రక్షణలో భాగంగా మానిటర్ చేయాల్సిన అవసరం ఉంది.

అసలు లైసెన్సులు కలిగి ఉన్నవారు ఎంతమంది, అసాంఘిక శక్తుల వారు ఎవరైనా కలిగి ఉన్నారా, ఉంటే వారికి నోటీసులిచ్చి ఆయుధాలు స్వాధీనం చేసుకోవాలి. అనాధికార ఆయుధాల సప్లై మీద మీకు సమాచారం ఏమైనా ఉందా. కొన్ని పత్రికల్లో వచ్చింది గానీ, ఇతరత్రా గానీ నాకున్న సమాచారం ప్రకారం కొన్ని గ్యాంగులు యదేచ్ఛగా మనచోట కొన్ని ప్రైవేటు ఏజెన్సీలు అనధికార ఆయుధాలు అమ్మే కార్యక్రమం, లైసెన్స్ ఆయుధాలు అమ్మేటువంటి సంస్థలమీద మీ అజమాయిషీ ఏమిటీ, వీటన్నింటి మీద మీకు మానిటరింగ్ ఉందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కూమార్ (పట్టభద్రుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ): అధ్యక్షా, Issuing of armed licences అనేది మనం ఈమధ్య కాలంలో అమెరికాలో జరిగిన సంఘటనను గమనిస్తే, విచ్చలవిడిగా ప్రజలకు ఆయుధాలు ఇవ్వడం వల్ల ఎన్ని అనర్థాలకు దారితీస్తుందో చూసే ఉంటాం మనందరం. పాఠశాల విద్యార్థులని విచక్షణా రహితంగా కాల్చడం అనేది అమెరికాలో పరిపాటి అయిపోయింది. అటువంటి సంఘటనలు మన తెలంగాణ రాష్ట్రంలో రాగూడదని కోరుకుంటున్నాను. ఎందుకంటే ఇది నియంత్రించబడాలి. నిజంగా

ఎవరికీ అవసరమో వారికి మాత్రమే ఇవ్వబడాలి. నాకు 12 సంవత్సరాల నుండి లైసెన్స్ ఆయుధం ఉంది. కానీ, రెన్యువల్‌కి పెట్టుకొని ఆరు నెలలు అయింది. నాకు ఇంకా రాలేదు. ఆమధ్య ఒక నెల రోజుల క్రితం పేపర్లో ఒక ఐటెమ్ చదివాను. బార్లో చిన్న తగాదాపడి కాల్పులు కాల్చి వెళ్లిపోయాడు ఒకరు. మరి ఆయనకు లైసెన్స్ ఎలా రెన్యువల్ అయిందో, నాకెందుకు రెన్యువల్ కాలేదో నాకైతే తెలియదు. It has to be streamlined. నిజంగా నాకు ఆపద ఉందనే సెక్యూరిటీ ఇచ్చారు కదా. There has to be rationalization. Issuing of armed licence అనే దానికి కొన్ని పారామీటర్స్ మనం పెట్టుకోవాలి. వీలైనంత తక్కువ మందికి ఇవ్వాలి. గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాచారం ప్రకారమే హైదరాబాద్‌లో దాదాపుగా ఐదువేల మందికి ఉన్నాయి.

గౌరవసభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లుగా, అసాంఘిక చర్యలకు కూడా ఇట్లాంటి లైసెన్స్ ఆయుధాలు కలిగిన వారు ఈరోజు గుండాగిరికి పాల్పడుతున్నారు. కాబట్టి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకోండి. ఎవరికి అవసరం ఉందో వారికి ఇవ్వండి. There has to be rationalization and this has to be streamlined. That is what my request through you Sir.

SRI M.S. PRABHAKAR RAO (Local Bodies – Hyderabad): Un-authorized manufacturing and illegal weapons, అన్నప్పుడు it was replied that 'No, does not arise'. నేను మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. నాకు రూ.30వేలు ఇవ్వండి, పది రోజుల్లో నేను మీకు ఒక ఆయుధం తీసుకొచ్చి ఇస్తాను. అంత ఓపెన్‌గా ఉంది. మన దగ్గర తయారి కాకపోవచ్చు. కానీ, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల వారందరు కూడా మనదగ్గర యథేచ్ఛగా తిరుగుతున్నారు. ముఖ్యంగా టాస్క్‌ఫోర్స్ వారు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. Notorious Inter-State fire on suppliers Vinod Kumar Sahu, Murali and Gangineni Ganesh వీళ్లందరినీ అరెస్ట్ చేసి తీసుకువెళ్లడం జరిగింది. వీళ్లు ఇంకా హైదరాబాద్‌లో ఉన్నారా, ఇంకా వారి కార్యకలాపాలు ఇక్కడ జరుగుతున్నాయా. వీళ్ళు ఎక్కడున్నారు. వారి గురించి మన ప్రభుత్వం వద్ద ఏమైనా సమాచారం ఉందా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అదేవిధంగా హైదరాబాద్‌లో దాదాపు ఐదువందల మంది అనధికార ఆయుధాలు కలిగి ఉన్నారని అంటున్నారు. ముఖ్యంగా ఈ దక్షిణ భారతదేశంలోనే ఎక్కువ సంఘటనలు జరుగుతున్నాయని, టెర్రరిస్టులకి లింకుందని అంటున్నారు. వాటిపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయాలని అంటున్నారు. Transfer of weapon, suppose if I hold a licence and if I intend to transfer the weapon by way of gift, can I gift it to any terrorist or a person with criminal background? దీనికి క్లారిటీ ఉండాలి. లైసెన్స్ నా పేరుమీద ఉంటే, చట్టం మాత్రం గిఫ్టుడీడ్ ఇవ్వచ్చని చెబుతుంది. ఎవరికి గిఫ్టుడీడ్ ఇవ్వాలనే దానిమీద క్లారిటీ ఇవ్వాలని గౌరవ మంత్రివర్యులను మీద్వారా కోరుతున్నాను.

جناب محمد سلیم (Janab Mohd.Saleem): چیرمین صاحب! Thank you very much Sir. صاحب! یہ جتنے بھی روڈی شیٹرس ہیں، جتنے بھی weapons جو private gunmen کے پاس رہتے ہیں، ان لوگوں کو seriously لینا چاہئے۔ تلنگانہ بننے کے بعد پولیس تو اچھا کام کررہی ہے، ہمارے کمشنر اور ڈی آئی جی صاحب honestly کام کر رہے ہیں، پوری حکومت اچھا کام کررہی ہے مگر تھوڑا serious لے کر علاقوں کے جو روڈی شیٹرس ہیں جن کے پاس licences ہیں، پورے پولیس اسٹیشنس کو instructions دے کر ان روڈی شیٹرس کے licences کو suspend کرنا چاہئے، ان کو licence نہیں دیا جانا چاہئے۔ دوسری بات یہ ہے کہ ایک builder ہے یا acquirer ہے نہیں معلوم، تین دن پہلے جو اخباروں میں آیا، ایک private gunman کو لے کر جارہے ہیں، اس میں revolver بھی کانگریس کے کسی political leader کا ہے بول کر اخباروں میں آیا۔ یہ بھی ایک بات غلط ہے کہ ایسا اگر gunman جس کے نام پر گن ہے، اس کے پاس ہی وہ گن ہونا چاہئے، XYZ نہیں رکھ سکتا ہے تو اس کے لئے بھی ہم کو serious لینا چاہئے۔ میری ہوم منسٹر صاحب سے اپیل ہے، ہمارے سی ایم صاحب اچھا کام کررہے ہیں، اچھی ریاست رہنا بول کر سی ایم صاحب بول رہے ہیں، اسی حساب سے ہماری ریاست کی پولیس کو بھی اچھا کام کرنا چاہئے۔ اس کے ساتھ ہی خدا حافظ۔

శ్రీ పొట్ల నాగేశ్వర రావు (స్థానిక సంస్థలు – ఖమ్మం): అధ్యక్షా, ఖమ్మం జిల్లా పరిధిలోని వైరా పోలీస్‌స్టేషన్‌లో ఎక్కడో ఉన్నటువంటి నేరస్థుడికి ఆయుధాల లైసెన్స్ ఇవ్వడం జరిగింది. దానిమీద ఇప్పటివరకు చర్యలు ఏమి తీసుకున్నారు. ఆ కేసు పురోగతి ఏదశలో ఉందో తెలియజేయాలని మీద్వారా గౌరవ హోంమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి (హోం శాఖామాత్యులు) : అధ్యక్షా, సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఈ ప్రైవేటు ఏజెన్సీలకు లైసెన్సు తుపాకులు ఇస్తున్నారా? వారి దగ్గర ఉన్నాయా? ఉంటే వాటిమీద చర్యలేమి తీసుకున్నారని అడిగారు. ఇది కేంద్ర ప్రభుత్వ చట్టం, మన రాష్ట్రం నిర్ణయం ఏమీ ఉండదు. రాష్ట్రహోం సెక్రెటరీ ద్వారానే లైసెన్సులు ఇవ్వబడుతాయి. అట్టి వారికి సంబంధిత పోలీస్ స్టేషన్స్‌లో వారి వివరాలు నమోదు చేయబడి ఉంటాయి. సంబంధిత పోలీస్‌స్టేషన్ పోలీసులు పర్యవేక్షిస్తుంటారు. తుపాకుల లైసెన్స్‌లు మాత్రం ఇవ్వడం లేదు. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుండి అక్రమంగా వస్తున్నటువంటి ఆయుధాలు తెలంగాణ రాష్ట్రానికి రాకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఎవరైనా అలాంటి అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నారని తెలిస్తే వారిపై పి.డి. యాక్టు బుక్ చేసి జైలుకు పంపించడం జరుగుతోంది. బ్యాంకులల్లో ఉండేటువంటి సెక్యూరిటీ సిబ్బందికి లైసెన్స్‌లు ఇవ్వబడుతోంది. అసలు అనవసరంగా లైసెన్స్‌లు ఇచ్చే పద్ధతిని తగ్గించడానికి మా పోలీస్ అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. ఒకవేళ తప్పనిసరి ఇవ్వాల్సి వస్తే, చాలా restrictions పెట్టి ఇవ్వడం జరుగుతోంది. రాష్ట్ర పరిధిలోని ఆయుధాల లైసెన్స్‌లు జిల్లాలలోని సంబంధిత కలెక్టర్లు ఇస్తారు. కమీషనరేట్ పరిధిలో ఇచ్చేటువంటి ఆయుధాల లైసెన్స్‌లు అయితే, సంబంధిత పోలీస్ కమీషనర్లు మంజూరు చేసే అధికారం ఉంది. మన రాష్ట్రంతోపాటు, రాష్ట్రానికి ఆనుకొని ఉన్నటువంటి మూడు రాష్ట్రాల పరిధిలో మరియు భారతదేశం మొత్తం పరిధిలో చెల్లుబాటు అయ్యేటువంటి ఆయుధాల లైసెన్స్‌లు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని హోం సెక్రెటరీ మాత్రమే ఇస్తారు. పరిమిత సంబంధిత armed licence మంజూరు భారత ప్రభుత్వం చట్టం 2010లో రాష్ట్రాలకు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగానే అనుమతులు ఇస్తున్నాము. పోలీసులు గానీ, మిలటరీ వారు గానీ ఉపయోగిస్తున్నటువంటి ఆయుధాలను ఇవ్వడానికి లైసెన్సులు ఇచ్చేటువంటి ప్రశ్నే లేదు. ఇట్టి లైసెన్సులను Arms Act 1959 మరియు Arms Act 1962 ప్రకారం జారీ చేయబడుతాయి. రక్షణ మరియు టార్గెట్‌షూటింగులో పాల్గొనడం కొరకు అనే వాటిని ముఖ్య ప్రమాణాలుగా తీసుకొని ఆయుధాల లైసెన్సులను జారీ చేయడం జరుగుతోంది.

Armed licence జారీ చేసే ముందు సదరు వ్యక్తి యొక్క పూర్వపరాలు, అతనికి ఉన్న ముప్పు మరియు ఆయుధము కలిగి ఉండవలసిన అవసరాన్ని నిశితంగా పరిశీలించడం జరుగుతోంది. టార్గెట్ షూటింగ్ కొరకు సదరు వ్యక్తి అంతకుమునుపు పాల్గొన్న షూటింగ్ పోటీలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతోంది. హైదరాబాద్ మరియు సైబరాబాద్ పరిధిలో గానీ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో గానీ అనధికారంగా ఆయుధాలు తయారు చేస్తున్నట్లు మా దృష్టికి ఇంతవరకు రాలేదు. ఒకవేళ ఇతర రాష్ట్రాల నుండి ఏమైనా వస్తే, వాటిని నిర్బంధం చేసి పట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. కానీ, అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నారనే అభియోగంపై 2012లో నాలుగు కేసులు, 2013లో ఒక కేసు, 2014లో రెండు కేసులు నమోదు చేశాము.

అదేవిధంగా ఇట్టి ఆరోపణలపై సైబరాబాద్ పరిధిలో 2011, 2012, 2013, 2014 మరియు 2015లో ఒక్కొక్క కేసు నమోదు చేయడం జరిగింది. కానీ, నల్గొండ జిల్లాలో అనాధికారికంగా ఆయుధాలు వాడినట్లు రెండు సందర్భాల్లో పోలీసు దృష్టికి వచ్చింది. అందులో హత్య కేసులో నిందితుడు వాడిన ఆయుధాలు మరియు ఒక కేసులో నిందితుల నుండి నాలుగు ఆయుధాలు జప్తు చేయడం కూడా జరిగింది. ఈ ఆయుధాలు మన రాష్ట్రానికి సంబంధించినవి కాదు. బయటి రాష్ట్రానికి చెందినవే.

దశరెడ్డి గూడెంకు చెందిన మొనపూరు శంకర్ హత్యా కేసు వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నిందితుడి నుండి నాటు తుపాకీ స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి అక్రమ ఆయుధాలు అరికట్టడానికి అనేక చర్యలు తీసుకుంటున్నాము. నిరంతరం వాహనాల చెక్కింగ్, నాకా బందీలు చేస్తున్నాము, అనుమానితుల మీద నిరంతరం నిఘా పెడుతున్నాము. నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో సెర్చ్ కూడా చేస్తున్నాము. వీలైనంత వరకు బయటి రాష్ట్రాల నుండి వచ్చే వాటిని ఇక్కడ నిషేధించబడుతోంది. ఎట్టి పరిస్థితుల్లో అలో చేయం. ఉంటే కూడా వారిని నిర్బంధించి కేసులు కూడా పెడుతున్నాము, ఒక్కొక్కప్పుడు పి.డి. యాక్టులు పెట్టి జైళ్లకు పంపే కార్యక్రమాలు కూడా చేస్తున్నాము. నిజంగా మన రాష్ట్రంలో మాత్రం లైసెన్స్ లేని ఆయుధాలు తయారు చేసేది ఇంతవరకు మా దృష్టికి రాలేదని తెలియజేస్తున్నాను.

ఉ. 10.40 శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, గౌరవ హోం శాఖామాత్యులు అసలు ఈ ప్రశ్నే ఉత్పన్నం కాదు అనే దగ్గర నుంచి కేసుల వివరాలు చెప్పడం వరకు సంతోషం. నేను on-record చెప్పాను, గతంలో, ఇప్పుడు కూడా. మన పోలీసులకి ఉన్నటువంటి నైపుణ్యత భారతదేశంలో మంచి ఉన్నత ప్రమాణాలలో

ఉన్న వ్యవస్థలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ప్రధానమంత్రి స్థాయిలో కూడా సెక్యూరిటీ వ్యవస్థని coordinate చేసిన ఘనత మనది. పోలీసు యంత్రాంగాన్ని పటిష్టపరచి, ఆధునీకరించే ఈ తరుణంలో, ఇంత పెద్ద ఎత్తున పలుచోట్ల అనేక సంఘటనలు జరుగుతున్నాయి. మీరొక Monitoring Agency ని ఏర్పాటు చెయ్యండి. compulsory vigilance ఉండాలి. తరువాత అనధికారికంగా సెటిల్‌మెంట్స్ జరుగుతున్నాయి. ప్రైవేట్ సెక్యూరిటీ పట్ల నియంత్రణ లోపించింది. నేను స్పెసిఫిక్‌గా గౌరవ హోం మంత్రిగారిని అడిగాను. వారు పెద్దలు. వారిపట్ల నాకు చాలా గౌరవం ఉంది. అయితే నాకు ఆన్సర్ పాక్షికంగా వచ్చింది. కాబట్టి full-fledged answer కావాలి. గతంలో నక్సలైట్ల సంఘటనలు అనేకం జరిగాయి. పేర్లతో చెప్పడం బాగుండదు. వాటిమీద మీకు ఉన్న ఆజమాయిషీ ఏమిటి? అందులో anti-social elements ఎవరైనా ఉన్నారా? అసలు మీ దగ్గర సరైన రికార్డ్ ఉందా? మీరు పకడ్బందీగా moniter చెయ్యండి. ఇదంతా ప్రజా ఉపయోగ, ప్రజా సంరక్షణ, బహుళ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ సూచనలు చేస్తున్నాను. కాబట్టి జవాబు పూర్తి స్థాయిలో వస్తే, సభకీ గౌరవం, ప్రభుత్వానికీ మంచి పేరొస్తుందని నా ఉద్దేశ్యం.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు: అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో illegal weapons గురించి చెబుతూ, NO అని చెప్పారు. కాని స్టేట్‌మెంట్‌లో మాత్రం మేము కేసులు పెట్టామని తెలిపారు. కాబట్టి ఈ సమాధానంలో చాలా contradiction కనబడుతుంది. అక్కడ అరెస్టులు చేసాం, ఇక్కడ అరెస్టులు చేసామని చెబుతున్నారంటే, that means illegal is going on. ఇంకొక విషయం. Transfer of weapons గురించి తమరు చెప్పలేదు. అసలు ఆ పద్ధతి ప్రస్తుతం ఉందా, లేదా అని సమాధానం చెప్పాలని కోరుకుంటున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్ (నామినేటెడ్) : అధ్యక్షా, మొన్ననే రామ శేఖర్ అనే ఒక సినిమా నటుడు రాత్రిపూట drunken driving పట్టుబడినప్పుడు, అతని సెక్యూరిటీ గార్డు దగ్గర ఒక ఆయుధం దొరికింది. ఆ ఆయుధం అతనిది కాదు, ఆ సెక్యూరిటీ గార్డుది కూడా కాదు. తీరా అది ఒక కాంగ్రెసు నాయకుడికి చెందినదని పేపర్లలో వార్త వెలువడింది. నేను tribal areas లో ఎక్కువగా తిరుగుతూ ఉంటాను. నక్సలైట్లు తిరిగే ప్రాంతాలలో నేను కూడా పర్యటించవలసి వస్తుంటుంది. గిరిజనులు ఉండే మారుమూల ప్రాంతాలకి వెళుతుంటాను. కాని నా ఆయుధాన్ని కూడా cease చేసారు అధ్యక్షా. నేను ఒక పార్టీలో polit-bureau Memberని. కార్మిక సంఘాలలో ఒక చిన్న తగాదా గురించి, నా పై కేసు పెట్టి, ఆ కారణంతో నా ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ weapon licence నేను మెదక్ నుంచి తీసుకోవడం జరిగింది. వారు ఏమన్నారంటే, మీరు మెదక్‌లో ఉండడం లేదు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో ఉంటున్నందువల్ల, అక్కడి అడ్రసు ఇవ్వండి, అక్కడికి మీకు transfer చేస్తామన్నారు. నేను రంగారెడ్డి జిల్లా అడ్రసు కూడా ఇచ్చాను. నేను కార్మిక నాయకుణ్ణి. కార్మిక సంఘాలలో, కార్మికుల సమస్యలపై గొడవలు జరిగితే, కాంగ్రెసుకి సంబంధించిన ఒక నాయకుడు నా పైన attempt to murder కేసు పెట్టించారు. దాన్ని సాకు చేసుకున్నారు. attempt లేదు, murder లేదు. ఏమీ లేకుండానే, బలమైన కారణం లేకుండానే, ఒక అమాయక గిరిజనుడి లైసెన్సు తీసేసుకున్నారు. అసలు గిరిజనుల దగ్గర వెపన్స్ ఉండవు. ఆ ఇచ్చిన ఒక్క లైసెన్సుని ఇప్పటివరకు సీజ్ చేసి, కేసులో ఇరుక్కున్న వారిదేమో తిరిగి ఇచ్చివేసారు. అక్కడేమో కలెక్టర్లు ఇస్తారని, ఇక్కడేమో DCP ఇస్తారని చెబుతుంటారు. మరి సీజ్ చేసిన licence ఎవరు ఇస్తారు? భూ తగాదాలలో రౌడీ షీటర్లు గూండాలు యథేచ్ఛగా రివాల్వర్లు వాడి, ప్రజలను భయపెడుతుంటారు. కాబట్టి మీ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే నా రివాల్వర్ లైసెన్సు ఇప్పటికైనా నాకు తిరిగి ఇప్పించవలసిందిగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, భాను అనే నేరస్తుడు తన weapon license ను ఖమ్మం జిల్లా, వైరా నుండి తీసుకున్నాడు. అతను తప్పుడు అడ్రసు ఇచ్చి, లైసెన్సు పొందాడు. దానిపై ప్రస్తుతం CID విచారణ జరుగుతున్నది. అతడిని అరెస్టు కూడా చేయడం జరిగింది. కోర్టులో trial కూడా కొనసాగుతున్నది. శ్రీ సుధాకరరెడ్డిగారు చెబుతూ మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వలేదన్నారు. వారు detailed గా సమాచారం అడిగితే, detailed గా సమాధానం చెబుతాము. మీరు అడిగిన మేరకు మేము సమాధానం తయారు చేసుకుని వచ్చాము. ఇంకా మీకు అదనంగా సమాచారం కావాలనుకున్నట్లయితే, మేము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ఇందులో మేము దాచిపెట్టడానికి ఏమీ లేదు. మన తెలంగాణలో ప్రైవేటు వ్యక్తులు ఆయుధాలు తయారు చేయడం లేదు. అటువంటి వాటికి మేము తావు ఇవ్వడం లేదు.

ఒకవేళ బయటి రాష్ట్రాల నుంచి వచ్చిన సంఘటనలు ఏవైనా ఉంటే, సంబంధిత వ్యక్తులను అరెస్టు చేసి, PD Act క్రింద జైలుకి పంపిస్తున్నాం. అలాగే మీ దృష్టికి వచ్చినవి ఏవైనా ఉంటే, ఆధారాలు మాకు ఇవ్వండి. ఇప్పటికే చాలా మంది రౌడీషీటర్లని మా కమీషనర్‌గారు జైలుకి పంపడం జరిగింది. ఎట్టి పరిస్థితులలోను సంఘవిద్రోహ శక్తులను తెలంగాణ ప్రభుత్వం సహించదని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. వారిపై ఉక్కుపాదం మోపి, కంట్రోలే చేసే పద్ధతిలో డిపార్టుమెంటు వ్యవహరిస్తుంది. రౌడీయిజానికి, గూండాయిజానికి తెలంగాణలో తావు లేనే లేదని మనవి చేస్తున్నాను. అసాంఘిక శక్తులను అరికట్టడానికి ఈ ప్రభుత్వం క్లబ్బులను కూడా మూసివేయించింది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉండే క్లబ్బులన్నిటిని మూసివేయించాము. లైసెన్సు లేకుండా ఆయుధాలు కలిగి, దాడులకు పాల్పడే వారిని సహించేది లేదు. వారిని వదిలిపెట్టే సమస్యే లేదు.

మిస్టర్ ఛైర్మెన్ : Thank you Sir. Qn. No. 414. Only signatories please. సభ్యులందరూ దయచేసి ఒక విషయం గమనించాలి. ఒక Question House property అని మనం మాట్లాడుకున్నాము. బిఏసీలో మనం చర్చించుకున్నట్లు మొదట ఒకటి, రెండు supplementaryని అనుమతించి, ఆ తరువాత సమయం దృష్టిలో పెట్టుకొని, signatories కి మాత్రమే అవకాశం ఇవ్వాలనే ఒక అవగాహనకి వచ్చాం. ఆ అవగాహన ప్రకారమే సభను నడుపుతున్నాము.

## చిట్‌ఫండ్ కంపెనీల మోసపూరిత కార్యకలాపాలు

***ప్రశ్న నెం.414 (64)** శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) ప్రయివేటు ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్ కంపెనీలు కపటోపాయానికి పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అట్టి సంఘటనలను నివారించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి ?

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి శ్రీ నాయని నర్సింహారెడ్డి : (అ) అవునండీ.

(ఆ) 1982, చిట్‌ఫండ్‌ల చట్టం (కేంద్ర చట్టం), 2008, ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్‌ల నియమావళి, 1999, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థలలోని డిపాజిట్‌దారుల పరిరక్షణ చట్టం ప్రకారం నకిలీ చిట్ ఫండ్, ఫైనాన్స్ కంపెనీలు, వాటి వ్యవస్థాపకులపై ప్రభుత్వం కఠిన చర్యను తీసుకుంటున్నది.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి: అధ్యక్షా, మొన్న ఒక చదువుకున్న పిల్లవాడు నన్ను కలుసుకున్నాడు. ప్రస్తుతం ఏం చేస్తున్నావు బాబూ అని అడిగితే, ఏం చేస్తాను సార్, మంచిగా రియల్ ఎస్టేట్ చేస్తున్నా అని బదులు చెప్పాడు. ఒక ఫైనాన్స్ కంపెనీ కూడా పెట్టాను సార్, బ్రహ్మాండంగా ఉందని కూడా చెప్పాడు. అధ్యక్షా, మంత్రిగారిని నేను కోరేది అదే. ఈ ఫైనాన్స్ కంపెనీలు, ఈ రియల్ ఎస్టేట్ కంపెనీలు ప్రజలను మోసం చేస్తున్నటువంటి కంపెనీలే తప్ప, ఎక్కడా ప్రజా శ్రేయస్సు దృష్ట్యా, ప్రజలకు అనుగుణంగా పని చేయడం లేదు. ఇప్పుడు ఏ గ్రామంలో చూసినా మోసం చేసే సంస్థలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. కాబట్టి నేను కోరేది ఒక్కటే. ఈ రోజు మన రాష్ట్ర ప్రభుత్వం పోలీసు వారికి మోటరు సైకిళ్లిచ్చింది, కార్లు, జీపులు సమకూర్చింది. అందుకని ప్రజలకు పోలీసు వ్యవస్థ మీద నమ్మకం ఉండేటట్లుగా మంచి పరిపాలన కావాలని ప్రజలు కోరుతున్నారు. అందుకని రిజిస్ట్రేషన్ లేనటువంటి బోగస్ కంపెనీలు నిర్వహింపబడుతున్నట్లయితే, ఎవరైనా వ్యక్తులు ప్రజలను మోసం చేస్తున్నట్లుగా తేలితే, వారికి కఠినమైనటువంటి శిక్షలు వేయడానికి తగిన చట్టం లేకపోయినట్లయితే, ఆ చట్టాన్నయినా సవరించి, పకడ్బందీ చట్టం రూపొందించవలసిన అవసరం ఉంది. ఏది ఏమయినా ఇది కొత్త రాష్ట్రం. కొత్త ఒరవడిలో పరిపాలన జరగాలి. ప్రజలకు నమ్మకం కలగాలి. అందుకని పోలీసు వ్యవస్థలో ప్రక్షాళన జరగాలి. ఇటువంటి బోగస్ కంపెనీలకు తెలంగాణ రాష్ట్రంలో తావు ఉండకూడదు. ఈ దిశలో చట్టాలు గాని, జి.ఓ.లు గాని తీసుకువచ్చే ప్రయత్నం మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందా అని మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మెన్ : ఒక్క విషయం. signatories కి మాట్లాడే అవకాశం ఇస్తానని ముందే చెప్పాను. అన్నీ ముఖ్యమయిన ప్రశ్నలే. ఇందులో ఏదీ తక్కువ, ఎక్కువ ఉండదు. కాబట్టి ఒకరికి అవకాశం ఇస్తే, మిగతావారికి కూడా ఇవ్వవలసి ఉంటుంది కాబట్టి, ఆ విధంగా ఇవ్వమంటే అందరికి ఇస్తాను. లేదు strict గా follow అవుదాము అంటే అందరం అలాగే follow అవుదాం. పదకొండు

గంటల నుంచి signatories ని అనుమతించాలనుకున్నాము. సభ్యులు కూడా దయచేసి అర్థం చేసుకోండి. Supplementaryని supplementaryలాగా అడగండి. ఒక్క నాగేశ్వరరావు గారు తప్ప, ఆ విధంగా అడిగిన వారు ఎవ్వరూ లేరు. వాస్తవం ఒప్పుకోవాలి. అందుకే supplimentariesని supplementary గా మాత్రమే అడగండి. జవాబు కూడా అలాగే వస్తుంది. నేను అందర్నీ allow చేస్తా.

శ్రీ టి. హరీష్ రావు (సాగు నీటిపారుదల మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు) ః అధ్యక్షా, ఒక రిక్వెస్ట్ ఏమిటంటే మాకు ఉ.11.30 నుంచి ఈ రోజు అక్కడ ఇరిగేషన్ డిపార్టుమెంటు పద్దుల మీద చర్చ ఉంది. కాబట్టి మేము అక్కడికి వెళ్లవలసి ఉంటుంది. కాబట్టి ఈ question hour ని 11.30 లోపు ముగించేటట్లు ప్రయత్నం చేస్తే ఏమయితుందంటే మేము అక్కడా, ఇక్కడా balance చేసుకునే అవకాశం ఉంటుంది. అలా కాకుండా మీరు 12 గంటల వరకు question hour జరిపినట్లయితే, Ministersకి ఇబ్బందవుతుంది.

మిస్టర్ ఛైర్మెన్: లేదు. 11.30 కి ముగించేస్తాం.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, అందర్నీ ఒక గాటిలో కట్టారు. ఈ total session లోనే రెండు సప్లిమెంటరీలు అధ్యక్షా. అయినప్పటికి మీరు అన్న దానికి లోబడి, ఒక దానికి పరిమిత మవుతాను. రాజకీయాలలో ఉన్నాము కాబట్టి, అనునిత్యం ఎవరో ఒకరు వచ్చి ఏదో అడుగుతారు. ఈ చిట్‌ఫండ్ లేక ఫైనాన్స్ కంపెనీల గురించి మాట్లాడుతుంటారు. ఈ రోజు సరిగ్గా నేను ఇంట్లోంచి బయటకు వస్తుంటే మా ఊరికి చెందిన వ్యక్తి ఒకరు వచ్చారు. అతని పేరు కె. లక్ష్మయ్య. అతను లారీ తీసుకున్నాడు. చాలా పేదవాడు. ఒక నెలో, రెండు నెలలో డబ్బులు కట్టలేదట. అందుకని దానిపైన చక్రవడ్డీ, బారువడ్డీలు వేసారు. ఆయనకు అప్పచెప్పిన లెక్క ఎంతంటే రెండున్నర లక్షల రూపాయలట అధ్యక్షా. నేను యాజమాన్యానికి కూడా ఫోన్ చేసి అడిగాను పేద వాళ్లని ఎందుకిలా బాధపెడతారు. వారికి కష్టమవుతుంది. ఎలా బ్రతుకుతారు అని అడిగాను. నిజానికి ఈ ప్రశ్నకి నేను ప్రిపేరయి రాలేదు. సుధాకర రెడ్డిగారు మాట్లాడుతుంటే, ఈ రోజే ఈ సంఘటన జరిగింది కాబట్టి నాకు గుర్తుకు వచ్చింది. మీ ద్వారా హోం మంత్రిగారిని కోరుతున్నాము ఇటువంటి వారు హైదరాబాదులో విచ్చలవిడిగా ఉన్నారు. దయచేసి సీరియస్‌గా ఆలోచించండి. మా నాయని నర్సింహారెడ్డిగారు ఉక్కుమనిషి, తప్పకుండా గట్టి చర్యలు తీసుకుంటారని నాకు నమ్మక ఉంది.

جناب الطاف حیدر رضوی (Janab Altaf Hyder Razvi): صاحب! یہ private financers کا issue بہت اہم ہے۔ Especially in the city of Hyderabad, روز کما کر کھانے والے ایسے بہت سارے لوگ ہیں جو بنڈی پر، جو petty vendors ہوتے، جو footpath پر کام کرنے والے رہتے، چھوٹے چھوٹے کام کرنے والے رہتے، ان کا unauthorized, unlicensed, unregistered finance companies کے ذریعہ پورا exploitation ہو رہا ہے۔ اس میں ایک بہت بڑا racket چل رہا ہے۔ ہمارے South Zone میں recently Police has done a very wonderful job, I congratulate them. کافی جگہوں پر ایسے private financers کو پکڑا گیا، اور بعض کے اوپر پی ڈی ایکٹ بھی لگایا گیا، بہت اچھا کام کیا گیا۔ Kindly continue those drives Sir, so that these poor people are not exploited, اور حکومت تلنگانہ ہر علاقہ میں اچھا کام کر رہی ہے، فینانس میں بھی حکومت کی طرف سے کوئی ایسا mechanism بنائیے کہ جو لوگ روز آنہ کماتے ہیں، ان کے لئے کوئی راستہ نکالئے جس سے غریبوں کا فائدہ ہو اور ان کا exploition نہ ہو۔ اس میں کئی لوگ مجبور ہو کر، مسائل میں آ کر خودکشی کر رہے ہیں۔ اس بارے میں میں گزارش کرتا ہوں کہ منسٹر صاحب تھوڑی وضاحت کریں۔

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, ఈ మధ్యన భారత రిజర్వు బ్యాంకు చాలా స్పెసిఫిక్‌గా ఒక స్టేట్‌మెంట్ కూడా ఇచ్చింది. ప్రజల నుంచి ఎలాంటి పేరుతో కూడా, Multi-level Marketing (MLM) ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలు డబ్బు వసూలు చేసే అధికారం లేదు. అందుకు భారత రిజర్వు బ్యాంకు అనుమతి ఉండాలి అని చెప్పారు. Agri Gold అనే సంస్థ మీద ఈ రకంగా అనేక రకాల ఆరోపణలు ఉంటే, మన పక్క రాష్ట్రం వారు CBCID Enquiry వేసారు. మా సత్తుపల్లిలోనే అనేక మందిని లూటీ చేసి, ఆ డబ్బుతోనే బస్టాండు దగ్గర ఒక పెద్ద complex కట్టారు. నేను ముఖ్యమంత్రిగారికి కూడా ఈ విషయమ్మై ఒక లెటర్ రాయడం జరిగింది. దీనిపైన తక్షణమే విచారణ పూర్తి చేసి, డిపాజిట్లు మెచ్యూరయని వారికి వారి డబ్బు తిరిగి ఇప్పించాలి. కంపెనీ వారి ఆస్తులు సీజ్ చేసి, లబ్ధిదారులందరికి ఉపయోగపడే చర్యలు తీసుకోవాలి. అగ్రి గోల్డ్‌లో చాలా పెద్ద కుంభకోణం జరిగింది. అనేక జిల్లాలలో కోట్లాది రూపాయలు లూటీ చేసారు. పక్క రాష్ట్రంలో మాదిరిగానే ఇక్కడ కూడా వారిపైన CBCID

వెయ్యమని కోరుతున్నాను. ఇంతకు ముందు అక్షయ గోల్డ్. ఎక్కడా, ఎవరూ కూడా భారత రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలు పాటించడం లేదు. ఇట్లాంటి అనేక సంస్థలు పుట్టుకువస్తున్నాయి. వీటిమీద కఠినాతి కఠినమైన చర్యలు తీసుకోవాలి. అగ్రి గోల్డ్ మీద CB CID announce చెయ్యాలి.

శ్రీ ఫారూక్ హుస్సేన్ (నామినేటెడ్) : గౌరవ మంత్రివర్యులకు నేను తెలియ చేసేది ఏమిటంటే హైదరాబాద్‌లో గాని, జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో గాని, చిన్న, చిన్న Financers, చిన్నచిన్న వ్యాపారస్తులకు రూ.900/- పొద్దున అయిదు గంటలకు లోన్‌గా ఇస్తారు. సాయంత్రం ఆరు, ఏడు లోపల వారికి వెయ్యి రూపాయలు వాసను చెయ్యాలి. ఇలాంటి సంఘటనలు చార్మినార్ ఏరియాలో ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో పోలీసులు కుమ్మక్కయి ఉన్నారు. ఇటువంటి ఆఫీసర్స్ మీద చర్యలు తీసుకోవాలి. అలాగే అటువంటి Financers మీద కూడా కఠినంగా చర్యలు తీసుకోవాలి. అలాగే రియల్ ఎస్టేట్‌వారు కూడా ఎక్కడ ఖాళీ స్థలం కనబడితే అక్కడ ఆక్రమణలు చేస్తున్నారు. వారి మీద కూడా చర్యలు తీసుకోమని కోరుతున్నాను.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ఈ చిట్‌ఫండ్ కంపెనీల మీద తీసుకునే చర్యలు చూస్తే, ఏదో చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లు ఉంది. మనం ప్రతిరోజూ పేపర్లలో చూస్తున్నాం. ఈ చిట్టి వ్యాపారి కోట్లతో ఉడాయించినప్పుడు, వారిమీద కేసులు పెట్టేదాని కంటే ఏదయితే ప్రైవేటు పరంగా, లైసెన్సు లేని వ్యక్తులు చిట్టీలు నడిపేవారిని, మన పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి, వారి మీద చర్య తీసుకునే అవకాశం ఉందా, వారిని నిరోధించడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో అగ్రి గోల్డ్‌కంపెనీ మీద ఎనిమిది కేసులు రిజిష్టర్ చేయడం జరిగింది. వాటి విచారణ కూడా జరుగుతున్నది. CID వారు దీనిని సీరియస్‌గా విచారణ చేస్తున్నారు. కఠిన చర్యలు తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది. ఫారూక్ హుస్సేన్ గారు చార్మినార్ ఏరియాలో అధిక వడ్డీల వ్యాపారం జరుగుతున్నదని, ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. అందుకు సంబంధించిన ఆధారాలు మీవద్ద ఉన్నట్లయితే మాకు ఇవ్వండి, తప్పకుండా విచారణ చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం. అలాగే ఈ ప్రైవేటు చిట్‌ఫండ్ కంపెనీలో మెంబర్‌గా చేరేటప్పుడు, ప్రజలు కూడా కొంత ఆలోచించి, మెంబర్‌గా చేరాలి. ఆ కంపెనీకి రిజిస్ట్రేషన్ ఉందా, లేదా విచారించాలి. బోగస్ కంపెనీల దగ్గర డబ్బులు జమ చేయడం, వాడు ముంచి పోవడం, ఇవన్నీ అన్యాయాలు జరుగుతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం కూడా తీవ్రంగా ఆలోచిస్తున్నది. ఇలాంటి కంపెనీల మీద ఆంక్షలు విధించి, ఇటువంటి మోసాలు జరగకుండా, ప్రజలకి అన్యాయం జరగకుండా, చర్యలు తీసుకుంటాం. మోసాలకి పాల్పడే బోగస్ కంపెనీల మీద నిఘా పెట్టి, ముందస్తు చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనుకాడదు.

ఉ. 11.00

పోలీసు డిపార్టుమెంటుకి తగిన విధంగా సూచనలు ఇచ్చినట్లయితే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆర్‌బిఐ లైసెన్స్‌లేని, ఉన్న గైడ్‌లైన్స్‌ని ఫాలో కానీ ఫైనాన్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటాం, అవసరమైతే అటువంటి వాటిని తెలంగాణ రాష్ట్రంలో బంద్ చేస్తాం . చక్రవడ్డీ వేస్తూ ప్రజలను ముప్పతిప్పలు పెడుతున్న మనీ లెండింగ్ ఫైనాన్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. హైదరాబాదులో పి.డి.యాక్ట్‌ని పెట్టి కొంత మందిని అరెస్టు కూడా చేయడం జరిగింది. బోగస్ చిట్‌ఫండ్ మరియు ప్రైవేటు ఆర్థిక సంస్థలపై సెంట్రల్ చిట్‌ఫండ్ యాక్ట్-1982, ఎ.పి. చిట్‌ఫండ్ రూల్స్-2008 మరియు ఎ.పి. ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్(ఫైనాన్షియల్) యాక్ట్-1990 ప్రకారం ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. ప్రజలను వివిధ రకాలుగా వంచన, మోసం చేసే చిట్‌ఫండ్ మరియు ప్రైవేటు ఆర్థిక సంస్థలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అభయ గోల్డ్ లాంటి అనేక కంపెనీలు ప్రజలకు అధిక వడ్డీ ఇస్తామనే ఆకర్షణ స్కీములు పెట్టి, అధికమొత్తంలో డిపాజిట్స్ సేకరించి తర్వాత కంపెనీలను మూసేసి ప్రజలను మోసం చేస్తున్నారు. అటువంటివి ప్రభుత్వ దృష్టికి వస్తే సదరు కంపెనీల మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇట్టి కేసులను సిఐడి నిశితంగా పరిశీలించి ఇన్వెస్టిగేషన్ చేస్తుంది. మోసపూరిత ఆర్థిక సంస్థలు మరియు బోగస్ చిట్‌ఫండ్ కంపెనీల నుంచి ప్రజలకు జరిగే నష్టాన్ని, కీడును అరికట్టేందుకు సిఐడి అన్ని సంస్థలు మరియు చిట్‌ఫండ్ కంపెనీల వివరాలను సేకరించడం మరియు చట్టంలోని సంబంధిత సెక్షన్ల క్రింద చర్యలు తీసుకోవాలనే ఒక ముఖ్యోద్దేశ్యంతో సిఐడి లో ఎకనామిక్ ఇంటెలిజెన్స్ విభాగాన్ని ప్రారంభించడం జరిగింది.

ఇట్టి సంస్థలు ఆర్జించిన ఆస్తులను ఎ.పి. ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఫైనాన్షియల్ యాక్ట్,1999, సెక్షన్-5 ప్రకారం జప్తు చేయడం కూడా జరుగుతోంది. రిజర్వ్‌బ్యాంకు, సెబీ అధికారులు మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌తో రెగ్యులర్‌గా మీటింగులు నిర్వహించి సమాచారాన్ని పంచుకోవడం జరుగుతోంది. డిపాజిటర్స్ లేదా బాధితుల నుంచి ఎప్పుడైనా ఫిర్యాదులు వస్తే అట్టి వాటిపై క్రిమినల్ కేసులు బుక్ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కి పంపడం జరుగుతోంది. ఇట్టి కేసుల్లో సరైన ఛార్జ్‌షీట్లు కోర్టుల్లో దాఖలు చేస్తున్నాం. ఇప్పటికే ఉన్న ఇట్టి కేసుల్లో ముద్దాయిలు కోర్టులో ట్రైయల్స్ ఎదుర్కొంటున్నారు. పరారీలో ఉన్న ముద్దాయిలను, నేరస్తులను అరెస్టు చేయడానికి స్పెషల్ పోలీసు పార్టీలను నియమించడం జరుగుతుంది. ప్రజలు ఇట్టి కంపెనీలను నమ్మి మోసపోకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు ఈ విషయాలు తెలియజేయడం జరుగుతోంది.

శ్రీ యం .యస్. ప్రభాకర్ రావుః ఎ.పి. యాక్ట్ గురించి చెబుతున్నారు. Unless and until you change this Act, ఈ చట్టం ప్రకారం మీరు చర్యలు తీసుకోలేరు కదా!

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః ఈ చట్టం రెండు సంవత్సరాల వరకు ఉంటుంది. తర్వాత అమలు కాదు. మొన్ననే మన గవర్నమెంటు వచ్చింది. చాలా డిపార్టుమెంట్లలో అమెండ్ చేస్తున్నాం, ఇది కూడా చేయడం జరుగుతుంది.

## నక్కలగండి ఎత్తిపోతల ప్రాజెక్టు

***ప్రశ్న నెం. 400(65)** శ్రీ కర్నె ప్రభాకర్ : గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) నల్లగొండ జిల్లాలో మునుగోడు, దేవరకొండ వంటి ఫ్లోరైడ్ ప్రభావిత నియోజక వర్గాలలో నక్కలగండి ఎత్తిపోతల సాగునీటు ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయితే, సాగు క్రింద ఏర్పడే మొత్తం ఆయకట్టు ఎంత, సదరు ప్రాజెక్టు అంచనా వ్యయం ఎంత ?

సాగునీటి, మార్కెటింగు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు)ః

(అ) అవునండీ.

(ఆ) మొత్తం ఆయకట్టు దాదాపు 3,41,500 ఎకరాలు. ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.6565.00కోట్లు.

(ఇ) ప్రస్తుతం డిపిఆర్ పరిశీలనలో ఉన్నందున త్వరలో ప్రాజెక్టును చేపట్టడమువుతుంది.

శ్రీ కర్నె ప్రభాకర్ ః అధ్యక్షా, నల్గొండ జిల్లాలో సుదీర్ఘ పోరాటం జరిగిన అనంతరం, జిల్లాలో ఉన్న రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు , ముఖ్యంగా టిఆర్‌యస్ పార్టీ ఆనాడు సాగునీటి కోసం పోరాటం చేయడం జరిగింది. ముఖ్యంగా నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ జిల్లా. అదృష్టం ఏమంటే – ఆనాడు పోరాటంలో ఉన్న మాపార్టీ అధ్యక్షులు కెసిఆర్‌గారు పాద యాత్ర చేస్తే అందులో భాగస్వామిగా, బస్సు యాత్ర చేస్తే ఆ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉద్యమ నాయకుడు ఈరోజు నీటిపారుదల శాఖా మంత్రిగా ఉన్న సందర్భంలో మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాం. పూర్వాపరాలను ఒక నిముషం మాట్లాడుకుందాం. గత ప్రభుత్వం 2007లో జీ.ఓ. జారీ చేస్తూ ఆరు నెలల్లో డిపిఆర్ ఇవ్వాలని చెప్పింది. కానీ దురదృష్టవశాత్తు ఈరోజు నీళ్ల కోసం పోరాటాలు చేస్తున్నామని పేపర్లలో స్టేటుమెంట్లు ఇస్తున్నటువంటి ప్రభుత్వంలో జరిగిన నిర్వాకం ఏమిటంటే, జూన్, 2014 వరకు డిపిఆర్ రాలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత జూన్ 18న నీటిపారుదల శాఖని రెవ్యూ చేస్తే , ఆ తర్వాత డిపిఆర్ వచ్చింది. అది మా నల్గొండ జిల్లా చేసుకున్న అదృష్టం.

సార్, నక్కలగండి ప్రాజెక్టు ద్వారా నాలుగువేల కూసెక్కుల నీళ్లను మేము ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం. యస్‌యల్‌బిసి సొరంగ మార్గానికి మొన్న రూ.100కోట్లు ప్రభుత్వం విడుదల చేసినట్లుంది. ఈ వంద కోట్లు ఇవ్వమని మేము గతంలో రోజూ అడిగిన ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం వచ్చి రాగానే వంద కోట్లు విడుదల చేసింది. సొరంగ మార్గం ద్వారా వచ్చే నాలుగువేల క్యూసెక్కులలో మూడు వేల క్యూసెక్కులు నక్కలగండికి, వెయ్యి క్యూసెక్కులు ఉదయ సముద్రానికి కేటాయిస్తారు. సొరంగ మార్గం మూడున్నర సంవత్సరాలలో పూర్తవుతుందని అంటున్నారు కాబట్టి సరిగ్గా ఇప్పుడే నక్కల గండి ప్రాజెక్టుని కూడా ప్రారంభిస్తే ఇది కూడా మూడున్నర సంవత్సరాలలో పూర్తయ్యే అవకాశం ఉంటుంది. వెంటనే లిఫ్ట్ చేసుకునే అవకాశం ఉంటుంది. మంత్రిగారిని అడుగుతున్నాను, ఎప్పటిలోగా ఇది పూర్తవుతుంది, దీనికి సంబంధించి నిధులేమిటి? ఇది నల్గొండ

జిల్లాకి సంబంధించిన చిరకాల డిమాండు కాబట్టి, సుదీర్ఘ పోరాటం ఉంది కాబట్టి పూర్తి వివరాలు తెలియజేయాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి.హరీష్ రావు: అధ్యక్షా, ప్రభాకర్ గారు చెప్పినట్లు నక్కలగండి ప్రాజెక్టు నల్గొండ జిల్లా కి సంబంధించిన చాలా ఏళ్ల కల. ముఖ్యంగా ఈ ఫ్లోరోసిస్ సమస్య కేవలం త్రాగునీరు అందిస్తేనే తీరదు. ఆ మట్టిలో, అక్కడి పాలల్లో, వాళ్లు తినే ఆహారంలో ఫ్లోరైడ్ ఉంది, వాటిల్లో మార్పు రావాలని, జాతీయ అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు చెప్పిందేమంటే త్రాగునీరే కాదు సాగునీరు కూడా ఇవ్వగలిగినప్పుడే రాబోవు కొద్ది రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుంది, కేవలం తాగునీరు ఇచ్చినట్లయితే ఈ ఫ్లోరైడ్ సమస్య నుంచి ఆ నల్గొండ జిల్లా బిడ్డలను దూరం చేయలేమని ఆ సంస్థలు రిపోర్టు ఇచ్చాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆనాడు ఒక ఉద్యమకారుడిగా ఆ ప్రాంతంలో పాదయాత్ర, బస్సు యాత్ర చేసినపుడు ఆ ప్రజలకి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దాంట్లో భాగంగా గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రంలో రెండు ప్రధాన కొత్త ప్రాజెక్టులను చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. అవి ఒకటి – పాలమూరు ఎత్తిపోతల పథకం, రెండు – నక్కలగండి ప్రాజెక్టు. ఈ రెండు ప్రాజెక్టులను తెలంగాణ ప్రభుత్వం చేపడుతుంది. వాస్తవానికి ఎన్నికల కోడు ఒకటి అడ్డు వచ్చింది, లేకపోతే ఈపాటికి జీఓలు ఇచ్చి ఫౌండేషన్ వేయాలనే ఆలోచనలో గౌరవ ముఖ్యమంత్రిగారున్నారు. ఈ ప్రాజెక్టుకి సంబంధించి 341500 ఎకరాలు మొత్తం ఆయకట్టయితే, అందులో నల్గొండ జిల్లాలో 14మండలాలు, 181గ్రామాలలో 309950 ఎకరాలకు నీరు ఇచ్చే ప్రాథమిక డపిఆర్ ప్రభుత్వానికి అందింది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఐదు మండలాలు, 20 గ్రామాలలో 31550 ఎకరాలకు నీరిచ్చే విధంగా ఈ ప్రాజెక్టు ఉంది.

ఈ ప్రాజెక్టులో వచ్చే 14 నల్గొండ జిల్లా మండలాలు, ఐదు మహబూబ్‌నగర్ జిల్లా మండలాలు, మొత్తం 19 మండలాలలో మరొక 70 చెరువుల క్రింద ఆయకట్టును స్థిరీకరించే అవకాశం ఉంది. దీంట్లో భాగంగా మరొక 24273 ఎకరాల ఆయకట్టుని స్థిరీకరించడం ద్వారా నీళ్లు ఇవ్వగలం. దీంతోబాటు 204 గ్రామాలకు తాగునీరు ఇచ్చే అవకాశం ఈ ప్రాజెక్టు ద్వారా ఉంది. ఈ ప్రాజెక్టుకి సంబంధించి మరొక నాలుగు ప్రత్యామ్నాయాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. ఇవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఎన్నికలు అయిపోయిన వెంటనే వాటి మీద ప్రభుత్వం చర్చించి, తొందరగా జీఓలు ఇచ్చి, టెండర్లు పిలిచి, యుద్ధప్రాతిపదిక మీద ఈ పనులను ముందుకు తీసుకుపోతాం. ప్రభాకర్ గారు చెప్పినట్లు యస్‌యల్‌బిసి పనులను కూడా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటోంది. ఎందుకంటే గ్రావిటీ ద్వారా నల్గొండ జిల్లాకి నీళ్లు వచ్చే అవకాశం ఉంది. ఆ పనులను అత్యంత వేగంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం దృష్టిసారించింది. యస్‌యల్‌బిసి పూర్తి అయ్యే లోపల నక్కలగండి ప్రాజెక్టుని పూర్తి చేసినట్లయితే, రెండింటి పనులను simultaneous గా పూర్తి చేస్తే, ఫ్లోరైడ్ బారి నుంచి ఆ ప్రజలను విముక్తి చేసే అవకాశం ఉంటుంది. ఈ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలలో ఒక ముఖ్యమైన ప్రాజెక్టుగా పొందుపరుచుకోవడం జరిగింది. అతి త్వరలో దీన్ని చేపడతామనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**ఆబ్కారీ రాబడి**

***ప్రశ్న నెం.387(66)** శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: గౌరవ నీయులైన మద్యనిషేధం, అబ్కారీ శాఖ మంత్రిగారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) రాష్ట్రంలో మద్యం తయారీ, డిమాండ్, సరఫరా వివరాలు ఏమిటి ;

(ఆ) వివిధ పన్నుల క్రింద ఆబ్కారీ రాబడి వివరాలు ఏమిటి ;

(ఇ) మద్యం అక్రమ తయారి, అమ్మకాలను నివారించడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి ;

(ఈ) క్రొత్త డిస్టిల్లరీలను ఏర్పాటు చేయడానికి ఏదైన ప్రతిపాదన ఉందా ?

గౌరవనీయులైన మద్య నిషేధ, ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ టి.పద్మారావు): (అ) 2014-15 సంవత్సరంలో అంటే 02-06-2014 తేదీ నుండి 28-02-2015 వరకు మద్యం తయారి (భారతదేశంలో తయారు చేసిన విదేశీ మద్యం) 162.40 లక్షల కేసులు. 151.45 లక్షల కేసుల డిమాండుకు గాను 151.45 లక్షల కేసుల మేరకు సరఫరా చేయడమయింది.

(ఆ) 2014-15 సంవత్సరంలో అంటే 02-06-2014 తేదీ నుండి 28-02-2015 తేదీ వరకు మొత్తం ఆబ్కారీ రాబడి అంటే రూ.7721.27 కోట్లుగా ఉంది. వివిధ పన్నుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| | | |
|---|---|---|
| లైసెన్సు ఫీజు | -- | రూ.1290.55కోట్లు |
| ఆబ్కారీ సుంకం | -- | రూ.1074.46కోట్లు |
| విక్రయ విధానాల నుండి అదనపు ఫీజు | -- | 131.29కోట్లు |
| ఇతరములు | -- | 115.94కోట్లు |
| ఆబ్కారీ ద్వారా వ్యాట్ | -- | రూ.5109.03కోట్లు |

(ఇ) అమలు బృందాలు, రాష్ట్రటాస్క్‌ఫోర్స్ బృందాలు సమీకరణ ద్వారా మద్యం అక్రమ తయారీ, అమ్మకాలను నివారించడానికి కఠినమైన చర్యలు తీసుకోవడమవుతున్నది.

(ఈ) లేదండీ.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః మంత్రిగారు సవివరమైన సమాధానం ఇచ్చారు. మద్యపాన నిషేధం జరగాలని మా ఉద్దేశ్యం. మొన్న మా ముఖ్యమంత్రిగారు వరంగల్‌కి పోయినప్పుడు – గుడుంబా తయారీ ఎక్కువగా జరుగుతోంది, గుడుంబా తాగినట్లయితే శరీరమంతా అనారోగ్యానికి గురవుతుంది, కాబట్టి గుడుంబా తయారీ కేంద్రాలను ఎటువంటి పరిస్థితుల్లో ప్రోత్సహించకూడదని చెప్పారు. కానీ మామంత్రిగారు జవాబు చెబుతూ – డిమాండుకి అనుగుణంగా సప్లై చేస్తున్నామన్నారు. డిమాండుకి అనుగుణంగా సప్లై జరిగితే, డిమాండు ఉన్నపుడే గుడుంబా తయారవుతుంది. గుడుంబాని నివారించాలంటే డిస్టిల్లరి కావాలి. అనారోగ్యానికి గురవుతున్న ప్రజలను ఆదుకోవాలంటే తప్పకుండా ఈ గుడుంబా తయారు కాకుండా ఉండేలా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? అని అడిగాను. వాళ్లు చెప్పిన ప్రకారం రాబడి మాత్రం పది శాతం ఎక్కువ ఎక్సైజ్ ద్వారా వస్తున్నట్లుగా చూపించారు. చాలా సంతోషం. ఎంత ఆదాయం వస్తుందో గానీ ఎట్టి పరిస్థితుల్లో గుడుంబా తయారీ జరగకుండా ఉండేలా కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారా లేదా? సవివరంగా చెప్పాలని కోరుతున్నాను.

డాక్టర్ కె. నాగేశ్వర్ (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్)ః అధ్యక్షా, నేను ఉమ్మడి రాష్ట్ర స్టాండింగ్ కమిటీలో ఒక క్వశ్చన్ వేస్తే ఇప్పుడు ఆన్సర్ వచ్చింది. డబ్బున్న వాళ్లు స్టార్ హోటల్స్‌లో తాగే మందు మీద వ్యాట్ తక్కువగా ఉంది, నేను తాగను కాబట్టి ఆ పేర్లు నాకు తెలియవు, పేద వాళ్లు తాగే మందు మీద మాత్రం వ్యాట్ ఎక్కువగా ఉంది. నేను ఒకసారి తిరుగుతున్నపుడు బస్టాండులో ఒక తాగుబోతు కలిసి ఈ విషయం చెప్పాడు. దీన్ని నేను ఆనాడు స్టాండింగ్ కమిటీలో అడిగితే, అది నిజమని అన్నారు. అది ఇప్పటికీ నిజమేనా?

శ్రీ టి. పద్మారావు(ఎక్సైజ్, క్రీడలు మరియు యువజన సర్వీసులు శాఖామాత్యులు)ః అధ్యక్షా, ఐడి లిక్కర్‌ని ప్రభుత్వం ప్రోత్సహించే పరిస్థితుల్లో లేదు. దానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు చెబుతాం. మద్యం అక్రమ ఉత్పాదన మరియు రవాణ అరికట్టడానికి తీసుకున్న చర్యలుః

మన తెలంగాణ రాష్ట్రంలో నేరానికి ఆస్కారం ఉండి గుర్తించబడిన గ్రామాలు 29440 ఉన్నాయి. వాటిని మా ఎక్సైజ్ డిపార్టుమెంటు ఎ, బి, మరియు సి అని మూడు విభాగాలుగా వర్గీకరించడం జరిగింది. అక్రమ మద్య నిల్వలను అరికట్టడానికి జిల్లా స్థాయి, స్టేషన్ స్థాయి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుంటాం. అవసరమైతే దాన్ని కూడా ఎప్పటికప్పుడు మార్చుకుంటుంటాం. గుర్తించబడిన 'ఎ' గ్రామాలపై ఎన్‌ఫోర్స్‌మెంటు బృందాలు, ఇయస్‌సియఫ్ మరియు స్టేషన్ హౌస్ అధికారులను తరలించి అటువంటి సమూహాలపై దాడులు నిర్వహిస్తుంటాం. గుర్తించబడిన భారీ డిస్టిల్లరీ కేంద్రాల మీద ఎప్పటికప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంటు బృందాలు దాడులు చేస్తుంటాయి, కేసులు బుక్ చేస్తూనే ఉంటాం. గుర్తించబడిన భారీ రవాణ మార్గాలు .. ఆ రవాణ ఎలా ఉంటుందంటే ఉదయం నాలుగు గంటలు, ఐదు గంటలకు వివిధ రకాలుగా రవాణా చేస్తుంటారు. అయితే ఆ సమయంలో night road watch ఉంటుంది. వారంలో రెండు, మూడు, నాలుగు రోజులు నైట్ వాచ్ కూడా చేస్తాం. అప్పుడు మాకు కొన్ని కేసులు దొరుకుతాయి. వాటి వివరాలు కూడా చెబుతాను.

ప్రస్తుత సంవత్సరం అంటే జూన్ 02, 2014 నుంచి ఈ ఫిబ్రవరి వరకు ఈ శాఖ 72027కేసులను కనిపెట్టి వారిపై వివిధ రకాల కేసులు బుక్ చేయడం జరిగింది. ఈ కేసులలో 28714 మందిని అరెస్టు చేశాం. దాని తర్వాత 1226772 లీటర్ల ఐడి లిక్కర్‌ని స్వాధీనం చేసుకున్నాం. 36896930 లీటర్ల వాష్‌ని ధ్వంసం చేయడం జరిగింది. 617474 కేజీల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నాం. 3247 వాహనాలను జప్తు చేయడం జరిగింది. దీంట్లో భాగంగా నలుగురు బూట్‌లెగ్గర్స్ మీద పి.డి. యాక్టు క్రింద

కేసు బుక్ చేసి జైలుకి పంపడం జరిగింది. అలవాటు పడిన 63 మంది నేరస్తులపై సిఆర్‌పిసి 110 సెక్షన్ ఉపయోగించి వాళ్లనడవడిక బాగు పడడానికి సరెండర్‌లోకి తీసుకున్నాం. 1968 యాక్టుని అమలు చేస్తూ అక్రమ మద్యాన్ని తయారు చేయడానికి ఉద్దేశించబడిన, మళ్లించబడుతున్న బెల్లాన్ని జప్తు చేశాం. నల్లబెల్లం మళ్లింపును నిరోధించడానికి బెల్లం వ్యాపారుల నుంచి ఖాతాల రిటర్నులను తీసుకుంటున్నాం. ఎన్‌ఫోర్స్‌మెంటు చర్యలతోబాటు ఈశాఖ ధూళ్‌పేట స్టేషన్ ప్రాంతంలో పునరావాస చర్యలు తీసుకుంటోంది. పి.డి.(డిఆర్‌డిఏ), పి.ఓ(ఐటిడిఏ) సహకారంతో, ఐకెపి సభ్యులతో కలిసి అక్రమ మద్యం తాలూకు చెడు ప్రభావాల గురించి, అక్రమ మద్యం వినియోగంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం, అవగాహన సదస్సుల వల్ల మంచి ఫలితాలు వచ్చాయి.

ఉ. 11.20 కొత్త డిస్టిలరీలు స్థాపించాలని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. తెలంగాణ డిస్టిలరీ, బీరు మరియు వైను కాకుండా ఐఎంఎఫ్ఎల్ తయారి నియమాలు, 2006, 4/3 నియమావళి నందు కొత్త ఐఎంఎఫ్ఎల్ డిస్టిలరీ స్థాపనకు సంబంధించి ఐఎంఎఫ్ఎల్ లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఈ) మంజూరు కొరకు ప్రభుత్వంచే ఒక ప్రకటన విడుదల చేయబడింది. జిఓ ఎం.ఎస్.నెం.728, తేదీః 10-06-2008 నాటి రెవెన్యూ, ఎక్సైజ్ శాఖా ద్వారా జారీ చేయబడిన గత నోటిఫికేషన్‌ను జిఓ ఎం.ఎస్.నెం.98/ఎస్3 తేదీః 19-12-2012 ద్వారా ఉపసంహరించుకోబడినది. కాబట్టి అది ఇప్పుడు అమలులో లేదు. కావున నేటి రోజున కొత్త డిస్టిలరీ స్థాపనకు సంబంధించి ఏ ప్రభుత్వానికి కూడా అనుమతి లేదు కాబట్టి డిస్టిలరీలకు అనుమతి ఇవ్వడం లేదు.

ఒక ప్రక్క తెలంగాణ బిడ్డలను కాపాడుకునే దానిలో భాగంగా మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఐడి లిక్కర్ పైనా జిల్లాల వారిగా నేను కూడా డిస్టిలరీలకు వెళ్లి ఆ స్థానిక ఆబ్కారీ శాఖ వారితో కాకుండా ఎస్టిఎఫ్ వారితో రెయిడ్స్ చేసుకుంటూ దీనిని అరికట్టడానికి ప్రయత్నం చేస్తున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, లంబాడీలు చిన్న వయస్సులో త్రాగి అసువులు బాయడంవల్ల 16, 17 సంవత్సరాలకే వితంతువులు అయినటువంటి ఉదంతాలున్నాయి. కష్టపడేటువంటి జాతి, గిరిజన జాతి. కాబట్టి వరంగల్ జిల్లాలోని మహబూబా బాద్‌లో, నల్గొండ జిల్లా దేవరకొండలో, వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, మెదక్ జిల్లాలోని నారాయణఖేడ్‌లో, నిజామాబాద్ జిల్లాలోని మద్దునూర్‌లోని గిరిజనులందరూ ఇల్లిసిట్ లిక్కర్ వల్ల అనారోగ్య పాలయ్యేటువంటి పరిస్థితులు వస్తున్నాయి. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఇల్లిసిటీ లిక్కర్‌ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమనే సంకేతం ప్రజలకు వెళ్లే విధంగా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, గత ఐదారు సంవత్సరాలుగా తాటి, ఈత చెట్లమీదనుండి పడి చాలామంది గీత కార్మికులు చనిపోయారు, కొంతమంది అంగవైకల్యం పొందారు. కానీ, వారికి ఇంతవరకు కూడా ప్రభుత్వం నష్టపరిహారం విడుదల చేయలేదని బాధపడుతున్నారు. కాబట్టి దయచేసి వారికి రెండు లక్షల వరకు నష్టపరిహారం ప్రభుత్వం తరఫున విడుదల చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఫారూక్ హుస్సేన్ : అధ్యక్షా, హైదరాబాద్‌లోని ధూళ్‌పేటలో గుడుంబా తయారు చేసేటువంటి ప్రాంతంలోని వారికి గాని, ఇతర ప్రాంతాల్లోని వారికి గతంలో నష్టపరిహారం చెల్లించేది. ఇప్పుడు కూడా అలాంటిదేమైనా చెల్లిస్తున్నారా? సిద్ధిపేటలో పందులుండవద్దని గౌరవ మంత్రివర్యులు శ్రీ టి. హరీష్ రావు గారు చర్యలు తీసుకున్నారు. దానికి మేమందరం సహకరించాము. దాదాపు 32 కుటుంబాలకు రిహాబిలిటేషన్ చెల్లించి, 3500 పందులను లేకుండా చేయడం జరిగింది. దానివల్ల ఇప్పుడు సిద్ధిపేట చాలా పరిశుభ్రంగా ఉంది. కాబట్టి లంబాడీలకు అలాంటి రిహాబిలిటేషన్ ఏమైనా ఇచ్చి వారిని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి(స్థానికసంస్థలు -నిజామాబాద్) : అధ్యక్షా, కర్ణాటక రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యాలు అనారోగ్యపాలు కాకుండా ఉండేందుకు అర్బన్ విస్కీ తయారు చేయబడుతోంది. అలానే తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు కూడా అనారోగ్యపాలు కాకుండా ఉండేందుకు వారికి అలాంటి అర్బన్ విస్కీ తయారు చేసే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? లేదంటే ఇంకా ఏమైనా ప్యాకెట్స్ తయారు చేసేటువంటి ఆలోచన ఏమైనా చేస్తున్నారా? గౌరవ మంత్రివర్యులు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్ : అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో గుడుంబా ఎక్కువగా తయారు చేయడం జరుగుతోంది. గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు అన్నట్టు నారాయణ ఖేడ్, మహబూబా బాద్, దేవరకొండ లాంటి ప్రాంతాల్లో గిరిజనులు

గుడుంబా తయారు చేస్తున్నప్పటికీ, వారు ఆర్థికంగా బలోపేతం అయినట్లుగా ఏమీ కనిపించడం లేదు. అలాగే ఆరోగ్యం కూడా చెడిపోతుంది. ఏదైనా ఒక అవగాహన సదస్సు పెట్టి వారికి వేరే ఉపాధి కల్పన కలిగిస్తే బాగుంటుందని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, ఆసరా పథకం క్రింద చెక్కుల పంపిణీకీ వెళ్లినప్పుడు నలభై ఏళ్లలోపు వితంతువులు చాలా మంది కనిపించారు. దీనికి ప్రధాన కారణం అన్ని గ్రామాల్లో, పట్టణాల్లోని ప్రాంతాల్లో గుడుంబా సెంటర్లు వెలిసి పెద్ద వ్యాపారంగా తయారు అయింది. గుడుంబా ప్యాకెట్లు పాల ప్యాకెట్ల లాగా విచ్చలవిడిగా అమ్ముతున్నారు. దీనిమీద చర్యలు చేపడితే చిన్న వయస్సులో చనిపోయే వారిని కాపాడగలుగుతాము. అలాగే ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో సెకండ్స్ కూడా నడుస్తున్నాయి. దానిమీద ఆబ్కారీ శాఖా వారు ప్రత్యేకమైన నిఘా వేసి చర్యలు చేపడితే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది, ప్రజల ఆరోగ్యం బాగుపడుతుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

جناب پیر شبیر احمد (Janab Peer Shabbir Ahmed): [illegible]

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, సభలో సభ్యులందరికీ సమాధానాల పేపర్లు అందడం లేదు. ఉన్నదే కొద్దిమంది కాబట్టి అందరికీ సమాధాన పేపర్లు అందితే చదువుకొని అర్థం చేసుకోడానికి ఉపయోగకరంగా ఉంటుంది. సభ మొదలయ్యేసరికీ సమాధానాలు మా టేబుళ్ల మీద ఉంటే చాలా ధన్యవాదాలు. గౌరవ సభ్యులు శ్రీ పొట్ల నాగేశ్వర రావు గారు మాట్లాడుతూ, పేదలు త్రాగే వాటికి టాక్స్‌లు ఎక్కువగా ఉన్నాయని, స్టార్ హోటళ్లో త్రాగే వారికి టాక్స్‌లు తక్కువగా ఉన్నాయని అడగడం జరిగింది. మొదటగా రాష్ట్రం ఏర్పడినప్పుడు పాలసీ వేరేగా ఉంది కాబట్టి, దానిపైనా అంతగా శ్రద్ధ చూపబడలేదు. అప్పుడు అదే పాలసీని ఒక సంవత్సరానికి పొడగించి విడుదల చేయడం జరిగింది. ఈసారి ప్రభుత్వం వద్ద తగినంత సమయం ఉంది. అటువంటివి ఇంకా ఏమైనా ఉన్నా కూడా ప్రభుత్వం ఖచ్చితంగా సరిదిద్దుతుంది. ఉన్నత వర్గాలకే కాకుండా, బీదవర్గాలకు ఇబ్బంది కాకుండా చూస్తాం. ఐడి లిక్కర్ గురించి చాలామంది గౌరవ సభ్యులు తెలియజేయడం జరిగింది. మొన్నీమధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా చాలామంది వితంతువులు అవుతున్నారని, ఐడి లిక్కర్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారికి తెలియజేయడం జరిగింది. మాకు చట్టపరంగా ఎవరు చుట్టాలుండరు. ఏ రకంగా దాడులు చేయాలో, ఏ రకంగా కేసులు పెట్టాలో అవి కూడా పెడుతున్నాము. అవసరమైతే పిడి యాక్టులు కూడా పెట్టడం జరుగుతోంది. ఇప్పటికే నాలుగు జిల్లాలో నాలుగు పిడి యాక్టులు పెట్టడం జరిగింది. తెలంగాణాలో టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నిక్కచ్చిగా వ్యవహరించడం జరుగుతోంది. నా తమ్ముడో, అన్నో అని వదిలి పెట్టే సమస్యే లేదు. అవసరమైతే జైళ్లకైనా పంపించడానికి సిద్ధంగా ఉన్నాము. ఎవరిపైనా పక్షపాత ధోరణి అవలంబించే ప్రసక్తే లేదు.

ధూళ్‌పేటలో రిహాబిలిటేషన్ గురించి గతంలో రూ.5కోట్లు మంజూరు చేయడం జరిగింది. దాంట్లో ఆ ప్రాంత వాసులకు వివిధ రకాలైన వృత్తులను చేపట్టడానికి రూ.1.5కోట్లు ఇవ్వడం జరిగింది. రూ.50,000 గానీ, లక్ష రూపాయలు గాని ఇస్తే తీసుకోడానికి ఎవరు ముందుకు రావడం లేదు. ఇంకా ఇప్పటికీ రూ.3.5కోట్లు బ్యాంకులో డిపాజిట్ గానే ఉన్నప్పటికీ దానికి రూ.1.5కోట్లు interest జమ అయి, ప్రస్తుతం అది రూ.5కోట్లుగా బ్యాంక్‌లో డిపాజిట్ రూపంలో ఉంది. ధూళ్‌పేటలో దాదాపు 75శాతం మంది గుడుంబా, ఐడి లిక్కర్ తయారు చేసే దానిలో లేరు. 25శాతం మంది మాత్రం బట్టీలు పెడుతున్నారు, వారిపై మేము రెయిడ్స్ చేస్తూనే ఉన్నాము.

యాభై వేలు గానీ, లక్ష రూపాయలు గానీ వారికి చెల్లించడం కాకుండా రూ.5లక్షలు గానీ, రూ.10లక్షలు గానీ నిధులు వెచ్చించి వారికి జీవనాధారం చూపించే విధంగా ఏదైనా పథకాలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది. దానికి ఇప్పుడున్న ఐదు కోట్లే కాకుండా ఇంకా అవసరమైతే రూ.10కోట్లైనా పెంచి ఆ ప్రాంత వాసులకు సక్రమంగా నిధులు ఏర్పాటు చేసి ఆ గుడుంబా దారిమళ్లించే ఏర్పాట్లు చేస్తున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

అదే విధంగా తెలంగాణాలో లిక్కర్, గుడుంబా త్రాగి చనిపోయిన వారి భార్యలంతా మా అక్కా, చెల్లెల్లే. అందుగురించి అందరిపై జిల్లాల్లో ఖచ్చితంగా రెయిడ్స్ చేయడం జరుగుతోంది. అందుకని వాటిని అంచెలంచెలుగా మూసివేయడానికి ప్రభుత్వ పరంగా చర్యలు చేపట్టి గుడుంబా బారిన పడినటువంటి బిడ్డలను కాపాడడానికి శాయశక్తులా కృషి చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

ఉదాహరణకు గ్రామాల్లో కూలీ, నాలీ చేసుకునే చిన్న, చిన్న కార్మికులు రూ.10కి 90ఎం.ఎల్, రూ.20కి 180ఎమ్మెల్ త్రాగడానికి అలవాటు పడుతున్నారు. సభ్యులు చెప్పినట్లుగా అర్బన్ విస్కీ అని ఏదో తయారు చేస్తున్నారని, అది ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నారు. కానీ అటువంటివి తయారు చేసేందుకు ప్రభుత్వం దగ్గర ప్రతిపాదనలు ఏమీ లేవు. కానీ, ఇదివరకే మా ప్రభుత్వాధికారులను కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు పంపించడం జరిగింది. ఆయా రాష్ట్రాల్లో ఇంకా మంచివేమన్నా మా బిడ్డల ఆరోగ్యాలను కాపాడడానికి ఉన్నాయని తేలితే ఖచ్చితంగా అందరి సభ్యులను పిలిపించి పాలసీలను తయారు చేయడానికి మాకు ప్రభుత్వం తరపున ఎటువంటి అభ్యంతరాలు లేవు.

వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో తాటి, ఈత చెట్లపై నుండి పడిపోయి చనిపోయిన గీత కార్మికుల కుటుంబాలు దాదాపుగా 176 ఉన్నాయి. జీవితాంతం అంగవైకల్యం చెందిన కుటుంబాలు దాదాపుగా 600 ఉన్నాయి. వారికి గత ఐదు సంవత్సరాలుగా ఏమాత్రం నష్టపరిహారం చెల్లించలేదు. కానీ, ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు, ఆ శాఖా మంత్రిగా నేను కలసి రూ.25కోట్లు విడుదల చేశాము. 176 కుటుంబాల్లో ఒక్కో కుటుంబానికి దాదాపుగా రూ.2లక్షల చొప్పున చెక్కుల రూపంలో ఈ సమావేశాలు ముగిసే లోపలే వారిని హైదరాబాద్‌కి పిలిపించి అందజేయడం జరుగుతుంది. జీవితాంతం అంగవైకల్యం పొందినటువంటి 600ల కుటుంబాల్లో ఒక్కొక్క కుటుంబానికి రూ.50వేల చొప్పున నష్టపరిహారం విడుదల చేయడం జరిగింది. అదేవిధంగా, టిపి, డిపిలు చెల్లించనటువంటి దాదాపు 1200 మందికి నష్టపరిహారం చెల్లించాలని జిల్లా అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది. ఇలా ఎవ్వరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించేటువంటి బ్యాలెన్స్ లేకుండా చేసింది మా ప్రభుత్వమేనని గౌరవంగా తెలియజేస్తున్నాను.

ఉ. 11.40 శ్రీ డి. శ్రీనివాస్ (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, వారు అభివృద్ధి చేసినారు, బాగానే ఉంది. వారు చేసే ప్రతి మంచి పనిని అభినందిస్తాము. కాని మేము ఏ కార్యక్రమాలు చేయలేదనడం తప్పు. మేము సొసైటీస్‌కి లాండ్స్ కూడా ఇచ్చాము. Ex-gratiaకోసం డబ్బులు allocate చేసిన దాఖలాలున్నాయి. మా ప్రభుత్వం ఐదు కోట్లు ఇస్తే, అందులోంచి ఒకటిన్నర కోట్లు ఇచ్చామని చెప్పారు. ఆ డబ్బు ఎవరిచ్చారు? కనుక మీరు ఇంకా బాగా పనులు చేస్తున్నారు. చెయ్యండి. కాని కాంగ్రెసు ప్రభుత్వం ఏమీ చేయలేదని చెప్పడం పొరపాటు. కాంగ్రెసు ప్రభుత్వం Prohibition తెచ్చే ప్రయత్నం చేసింది. మీరు కూడా చెయ్యండి. సంతోషం.

శ్రీ అరికెల నర్సారెడ్డి (స్థానిక సంస్థల నియోజక వర్గం–నిజామాబాద్): అధ్యక్షా, మొట్టమొదట గీతా కార్మికులకు లైసెన్సు విధానం తీసుకొచ్చిందే తెలుగుదేశం పార్టీ. అయితే ఆ గీతా కార్మికులకు ఇప్పుడు అన్యాయం జరుగుతుంది, ఎందుకంటే కొన్ని చోట్ల లోకల్ రాజకీయాలు చేయడం వల్ల, వారిమీద కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మీరు ఆ కుటుంబానికి సంబంధించిన మంత్రి కాబట్టి, రాజకీయాలను పక్కకు పెట్టి, గౌడ్‌ల మీద పెడుతున్న కేసులను పెట్టి, వారిని భయపెట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మీరు ఆ సామాజిక వర్గానికి చెందిన వారు కాబట్టి, ఆ వర్గాన్ని కాపాడే ప్రయత్నం చేయండి. వారిని అనవసరంగా కేసుల్లో ఇరికించి, వారిని ఇబ్బంది పెట్టవద్దని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, మీ మీద గౌరవంతో, మీరు నా rescue కి రావాలని కోరుతూ, నేను లేవనెత్తిన పోలవరం సబ్జెక్ట్ మీద పోయిన సెషన్‌లో అరగంట చర్చకి అనుతించిన తరువాత, సాంకేతికకారణాలతో, పక్క రాష్ట్రం నుంచి సమాచారం వచ్చిన నేపథ్యంలో, ఖమ్మం జిల్లాలో గిరిజనుల ఘోషను వినిపించడానికి నాకు అతి కష్టం మీద అవకాశం వచ్చింది. నేను ఐదు నిమిషాల కంటే కూడా ఎక్కువ తీసుకోను. నా అప్పీల్ ఏమిటంటే దయచేసి గతంలో జరిగిన అన్యాయాన్ని సవరించండి. మీరు అనుమతిస్తే, పోలవరం వ్యవహారంలో నా questionని admit చేసి, ఇక్కడే మంత్రిగారు కూడా ఉన్నారు.

మిస్టర్ ఛైర్మెన్ : ఐదు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : I put the question.

**పోలవరం బ్యారేజి ఎత్తు పెంపుదల**

***ప్రశ్న నెం.313(68)** శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : గౌరవ నీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) వరద నీటిని ఎత్తిపోతల ద్వారా మళ్ళించే ఉద్దేశంతో పోలవరం బ్యారేజి ఎత్తును పెంచబోతున్న విషయం వాస్తవమేనా ;

(ఆ) అయితే, పెంచే ఎత్తు వల్ల ఖమ్మం జిల్లాలోని వ్యవసాయ భూములు, నైవాసిక ప్రాంతాలు ముంపుకు గురి అవుతాయనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ;

(ఇ) ఆ విధంగా నష్టపోయే వ్యక్తుల ప్రయోజనాలను కాపాడటానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి శ్రీ టి హరీష్ రావు ః (అ) లేదండీ.

(ఆ–ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, చెబితే రామాయణం అంత, వింటే భాగవతం అంత అనే సామెత ఒకటి ఉంది. విభజన చట్టంలో ఎవరు ఏ,ఏ కార్యక్రమాలు చేసారు అన్నది వేరే వ్యవహారం. కేంద్ర చట్టాలను ఉల్లంఘన చేసి, టిఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ మానిఫెస్టోలో పోలవరం డిజైన్ మార్పు కోసం పోరాటం అని స్పష్టంగా చెప్పింది. రాజీలేని పోరాటం చేస్తామని, ఎంత దూరమైనా పోతామని చెప్పారు. ఇది ఎందుకు చెబుతున్నానంటే, పక్క రాష్ట్రముఖ్యమంత్రిగారు తన ప్రయత్నాలు తాను చేస్తున్నారు. నేను ఏదన్నా అంటే నా సోదరులకి కోపం వస్తుంది. ఇప్పుడు పట్టిసీమ అనే ప్రాజెక్టు ఉంది. GO No. 1, I&CAD Deptt, Dt. 1.1.2015, issued by Government of A.P. రూ.1300 కోట్లతో, 80టిఎంసీల నీటిని అక్రమంగా మళ్లించడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. దీని కొరకు కేంద్ర ప్రభుత్వ అనుమతి లేదు, సెంట్రల్ వాటర్ కమీషన్ వారి అనుమతి లేదు. విభజన చట్టంలో క్లియర్‌గా పొందుపరిచారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, తదితరులు సభ్యులుగా ఉన్నారు. Godavari Barrage Board అనుమతి లేదు. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రి చేసిన వ్యక్తి మా ఘోష వినిపించుకోడా? 1వ తారీఖున పోలవరం విజిట్ చేసి, ఇంకా 15 అడుగుల ఎత్తు పెంచడానికి ఏమన్నా అవకాశం ఉంటే చూడండి, మొదట 200 అడుగులు ఉంటే 150 చేసారు, దానిని 165 చెయ్యండి అని పక్క రాష్ట్ర ముఖ్య మంత్రి చెప్పడం జరిగింది. ఇది ఎక్కడికి పోతుంది? అప్పటి ప్రత్యేక పరిస్థితులలో, తెలంగాణ రాష్ట్రం రావాలనే ఉద్దేశ్యంతో, 132 గ్రామాలు మాత్రమే పెట్టినటువంటి పరిస్థితులలో, మా ఏడు మండలాలు బుల్డోజ్‌చేసి, ఇప్పుడు కూడా 15 అడుగులు పెంచే కార్యక్రమం జరుగుతున్నది.

ఇది చాలా అన్యాయం. ఇది పది నిముషాల చర్చతో తేలే విషయం కాదు. ఒక ప్రత్యేకమైన చర్చ పెట్టండి. మంత్రిగారిని నేను కోరేది తక్షణ చర్యలు ఏం తీసుకుంటున్నారు? మమ్మల్ని ముంచి పోలవరం కడతారా? ఆ ప్రాంతం వ్యక్తి హనుమంతరావు గారు చెప్పారు మూడు చోట్ల బ్యారేజి కట్టండని. ఆయన ఇంజనీర్–ఇన్–చీఫ్‌గా చేసారు. World Bank Consultant మూడు చోట్ల బ్యారేజీలు కడితే నష్టనివారణ చెయ్యవచ్చని సూచించారు. ప్రాణహిత–చేవెళ్లకి జరిపినట్లు, మా ప్రాంతంలో కూడా సర్వే చెయ్యండి. కాబట్టి ఈ పెంపు ప్రతిపాదన లేదనడం అన్యాయం. కుట్ర జరుగుతుంది. ఈ కుట్రని ఛేదించవలసిన అవసరం ఉంది. 15అడుగుల ఎత్తు పెంచే కార్యక్రమానికి సంబంధించి, చంద్రబాబు నాయుడు గారిచ్చిన పేపర్ statement నా దగ్గర ఉంది. నేను ఆధారాలు లేకుండా మాట్లాడడం లేదు. అసలు తెలంగాణ నుంచి కమిటీలో సభ్యుడిని కూడా పెట్టవద్దని ఆయన కేంద్రానికి రాసారు. మన ముఖ్యమంత్రి సభ్యుడు వద్దు, మన ఇరిగేషన్ ఇంజనీర్లు సభ్యులుగా వద్దు అని చెబితే మా ఖమ్మం జిల్లా ఎక్కడికి పోవాలి? మా ఖమ్మం జిల్లాను పట్టించుకునే నాధుడే లేడా? మూడు లక్షల మంది గిరిజనులకి సంబంధించిన విషయం ఇది. చట్టాలను ఉల్లంఘించి, పోలవరం కడుతున్నారు. ప్రాజెక్టు కట్టడానికి అభ్యంతరం లేదు. బ్యారేజీలు నిర్మించండి, ఎత్తు పెంచవద్దని కోరుతుంటే, మీరు చేపడుతున్న చర్యలు ఏమిటి? మన ముఖ్యమంత్రిగారు కూడా ప్రధాన మంత్రిగారికి ఈ విషయంలో ఒక లేఖ రాసారు. మంత్రిగారు నిష్ణాతులు, చక్కటి అనుభవం ఉన్నటువంటి వారు. మా ప్రాంత ప్రజలు ఆశించే రకంగా రిప్లై రావాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు సుధాకరరెడ్డిగారి ఆవేదన అర్థం చేసుకున్నాను. వారు ఖమ్మం జిల్లా బిడ్డగా, ఖమ్మం జిల్లా ప్రజలకు అన్యాయం జరుగుతున్న ప్రతి సందర్భంలో కూడా వారు చాలా గట్టిగా మాట్లాడుతూ ఉంటారు. వారి ఆవేదనలో న్యాయం ఉంది, నిజం ఉంది అధ్యక్షా.

అయితే వారన్నట్లు ప్రశ్నలో లేదండి అని సమాధానం చెప్పాను. అయితే వారొక పత్రికలో చంద్రబాబు నాయుడు గారిచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా వారు ఇంకా అటువంటి కుట్రలు చేస్తున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. అది వాస్తవం. తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలో ఎత్తు పెంచే విషయం ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. ఆ విషయంలో ఎంత పోరాటమైనా చేస్తాం. అసలు ఉన్న ప్రాజెక్టు డిజైనే మార్చాలని సుప్రీం కోర్టులో కేసు నడుస్తాఉంది, ఆ కేసును తెలంగాణ ప్రభుత్వం pursue చేస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో ఎట్టి

పరిస్థితులలో వెనక్కు తగ్గదని నేను మీకు మనవి చేస్తున్నాను. ఈ మధ్యన శాసన సభలో కూడా చర్చ జరిగింది ఇక్కడ కూడా చర్చ జరిగింది. ఈ ఏడు మండంలాలు ఎవరు ముంపుకి గురి చేసారన్నదాని పైన కూడా చర్చ జరిగింది. నిన్న స్వయంగా చంద్రబాబు నాయుడు గారే ఆంధ్రప్రదేశ్ శాసన సభలో చెప్పిన మాటలు అధ్యక్షా. వారు అక్కడ మాట్లాడుతూ, తెలంగాణ శాసన సభ పేరు తీసుకువచ్చారు, వారు అన్నట్లుగా ఈ పట్టిసీమ విషయంలో తెలంగాణకి ఏమి సంబంధము అనే రీతిలో మాట్లాడారు.

మన ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారి పేరు వారు తెచ్చారు గనుక, ఇవ్వాళ మనం మాట్లాడవలసిన పరిస్థితి వచ్చింది. వారు మాట్లాడుతూ ఏమంటున్నారంటే పోలవరం మీద నా నిబద్ధతను ఎవరూ ప్రశ్నించలేరు, పోలవరం నిర్మించాలన్న ఆకాంక్షనాకు ఉంది కాబట్టే, నేను ప్రధాని దగ్గరకు వెళ్ళి, కూర్చున్నా, పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కాకముందే, ప్రధానిని ఒప్పించా, పోలవరం పరిధిలోని మండలాలను AP లో కలిసేలా Ordinance తెచ్చా, ఆ మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిపిన ఘనత నాదే, పోలవరం త్వరితగతిన పూర్తి కావాలనే ఉద్దేశ్యంతోనే ఈ పని చేసానని చెప్పి చంద్రబాబు నాయుడు గారు నిన్న ఆంధ్రప్రదేశ్ శాసన సభలో చేసిన ప్రకటన. మా మిత్రులు నర్సారెడ్డిగారికి కోపమొస్తూ ఉండొచ్చు. ఇవ్వాళ స్పష్టంగా చంద్రబాబు నాయుడు గారే చెబుతున్నారు, ఈ ఏడు మండలాలను ముంచిన ఘనత నాదే, ఈ ఏడు మండలాలను నేనే ముంచినా, నేనే ఢిల్లీలో పోయి, కూర్చున్నా. ఈ ఏడు మండలాలను ముంచి, తెలంగాణకు అన్యాయం చేసినా అంటూ స్వయంగా చంద్రబాబు నాయుడు గారే చెబుతూ ఉంటే, ఇంకా ఆయనే మా నాయకుడు, ఆయన వెనకే మేముంటాం, తెలంగాణకు అన్యాయం చేసినా, చంద్రబాబే మా నాయకుడు అని వారు మాట్లాడ్డం నిజంగా చాలా బాధాకరం. ఎంతో దురదృష్టకరం.

(అంతరాయం)

మీరు TRS లో చేరకండి. అన్యాయం చేసిన చంద్రబాబు నాయుడిని నిలదీయండి. ఏడు మండలాలను నేనే ముంచినానని స్వయంగా వారు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో చెబుతా ఉంటే, మీరు ఆయన మా నాయకుడు అని చెప్పకండి. బయటకు రండి. మీ ఇష్టమున్న పార్టీలో చేరండి. సొంత పార్టీ పెట్టుకోండి. కాని అన్యాయాన్ని అన్యాయం అని చెప్పండి. న్యాయం వైపు నిలబడండి, తెలంగాణ ప్రజల వైపు నిలబడండి. తెలంగాణ గడ్డ మీద పుట్టిన పాపానికి తెలంగాణ ప్రజలకి అండగా నిలబడవలసినటువంటి అవసరం ఉందని మాత్రమే నేను మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ టి.హరీష్ రావు: అధ్యక్షా, నేను పూర్తి చేసిన తరువాత, వారికి clarification కొరకు టైమివ్వండి. Let me complete. మొత్తం వినండి. నేను చెప్పినదాంట్లో తప్పుంటే ఎవరినన్నా మాట్లాడమనండి. నేను quote చేస్తున్నది ఆంధ్రప్రదేశ్ శాసన సభలో చంద్రబాబు నాయుడుగారు మాట్లాడిన, అధికారిక రికార్డు చెబుతున్న. కావాలంటే మీరు డాక్యుమెంటు తెప్పించుకోండి, ఇఈ చూడండి. నేను తప్పు చెబితే ఖండించండి. పట్టిసీమ ప్రాజెక్టు విషయంలో కూడా ఇప్పుడే మిత్రులు సుధాకర రెడ్డిగారు చెప్పినట్లు ఇది GO No.1. ఇందులో దురదృష్టం ఏమిటంటే జనవరి 1 వ తేదీనాడు G.O. వచ్చింది, తెలంగాణకు అన్యాయం ఆ రోజే జరిగింది. పోలవరంకి, ఈ ప్రాజెక్టుకి సంబంధం లేదు అని అసెంబ్లీలో చెబుతారు. ఈ G.O.No.1లో ఏం చెబుతారంటే, ఇందులో నాలుగవ పేరా, in the reference second read above, the Chief Engineer, Irrigation and Water Resources has submitted that as the proposed pumping of Pattiseema would be a part of Polavaram project to achieve early benefits by the way of diversion of Godavari water to river Krishna that proposal is well within the frame work.

అసెంబ్లీలోనేమో పోలవరానికి, పట్టిసీమకు సంబంధం లేదంటారు. వారిచ్చిన జీవోలోనేమో, ఇది పోలవరంలో అంతర్భాగం అంటారు. ఎవరిని మోసం చేస్తారు అధ్యక్షా? అంటే ఇచ్చిన జీఓకి, శాసన సభలొ మాట్లాడినదానికి సంబంధం లేకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఉన్నారు. అయితే జీఓలో చెప్పిన నాలుగవ పేరా ప్రకారం మేము గోదావరి నీళ్లను కృష్ణా నదికి మరలిస్తా ఉన్నాము, ఇది పోలవరం ప్రాజెక్టులో అంతర్భాగముని చెబుతున్నారు. అయితే అది చెబుతూనే తెలంగాణకు, పట్టిసీమకు ఏమి సంబంధం అని చంద్రబాబు నాయుడుగారు అడుగుతున్నారు. తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా, నా అంత అనుభవం ఎవరికీ లేదు, నేను అపారమైనటువంటి తెలివిమంతుడినని ఆయనకు ఆయనే self-certificate ఇచ్చుకుంటాడు. బచావత్ ట్రిబ్యునల్ ఏం చెప్పింది అని నేను

వారిని అడుగుతున్నాను. మీరు తెలిసి కూడా తెలియనట్లు అమాయకత్వాన్ని ప్రకటిస్తున్నారా, లేకపోతే నిజంగా మీకు తెలియదా?

బచావత్ ఏం చెబుతున్నదంటే పోలవరం ద్వారా 80 TMC ల నీరు కృష్ణాకి తరలించినప్పుడు, ఎగువ రాష్ట్రాలు ఆ 80 TMC ల నీటిని వాడుకునే హక్కును ఎగువ రాష్ట్రాలకు కల్పిస్తూ, బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ఇచ్చింది. అందులో 35 TMC లు మహారాష్ట్ర, కర్నాటకకి పోగా, మిగతా 45 TMC లు ఆంధ్రప్రదేశ్ వాడుకోవాలని ఆ రోజు చెప్పారు. అప్పటికి ఇంకా తెలంగాణ ఏర్పడలేదు. ఇప్పుడు ఏమయింది, ఎగువ రాష్ట్రాలు మూడు అయినాయి. ఈ మూడు రాష్ట్రాలకి ఆ నీటిలో వాటా రావాల్నా, వద్దా? మీరు గోదావరి నీటిని పట్టిసీమ ద్వారా కృష్ణానదీ పరివాహక ప్రాంతానికి మార్చినప్పుడు, బచావత్ ట్రిబునల్ చెప్పిన ప్రకారంగా తెలంగాణకు అందులో వాటా ఉంటుంది. మరి అలాంటప్పుడు తెలంగాణకు, పట్టిసీమకు ఏం సంబంధం అని ఎలా అంటారు? ఇప్పుడు తేలాల్సింది ఈ నీటి పంపకంలో మహారాష్ట్రకు ఎంతొస్తుంది, కర్నాటకకు ఎంతొస్తుంది, తెలంగాణకు ఎంతొస్తుంది అనేటటువంటిది తేలాల్సిన అవసరం ఉంది. ఈ పోలవరంలోనే అంతర్భాగంగా పట్టిసీమ కడుతూ, గోదావరి జలాలను కృష్ణాకు తరలిస్తూ, మీకేం సంబంధం అంటూ చంద్రబాబు నాయుడుగారు చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పక్షాన మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.

ఈ రోజు చంద్రబాబు నాయుడిగారి వైఖరి ఎట్లా ఉందంటే, ఇటు తెలంగాణ రాష్ట్రంతో పాటు, సొంత రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రజలని కూడా మోసం చేసే విధంగా ఉంది అధ్యక్షా. ఎందుకంటే G.O. లో ఏమి చెప్పారంటే ఈ పట్టిసీమ domestic and industrial అవసరాలకని GO లో చెప్పారు. కాని అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు గారు ఏం చెప్పారు నేను రాయలసీమకు నీళ్లు ఇవ్వడానికి కడుతున్నానని చెప్పారు. అంటే మీరు పక్క రాష్ట్రంవాళ్లనీ మోసం చేస్తారు, మీకు ఓటేసి గెలిపించిన ప్రజల్నీ మోసం చేస్తారు. అందువల్ల మనం ఈ రోజు తెలంగాణ ప్రజల పక్షాన ఒకటి మాత్రం స్పష్టంగా చెప్పదలచుకున్నాను. పోలవరం మీద మా పోరాటం కొనసాగుతుంది, పట్టిసీమ మీద కూడా కృష్ణా వాటర్‌లో మా వాటా ఏమిటో తేలేదాకా కూడా మా పోరాటం కొనసాగుతుంది. మా తెలంగాణ ప్రభుత్వం తరఫున అభ్యంతరం కూడా ఉంటుంది. మీ ప్రజలని మీరు మోసం చేసుకుంటామంటే మాకు అభ్యంతరం లేదు. మీ రాష్ట్రం మీరేమన్నా చేసుకోండి. మీ రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ప్రశ్నిస్తారు. కాని తెలంగాణ ప్రజలకి అన్యాయం చేస్తే మటుకు ఊరుకోము. పోలవరం ఎత్తు పెంచే విషయంలో రాజీ లేని పోరాటం కొనసాగిస్తాము. అవసరమైతే అన్ని విపక్షాలని కూడా కలుపుకుంటాం. పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ సహకారం తీసుకుంటాము. ప్రధానమంత్రిని కలుస్తాము. పోలవరం ఎత్తు పెంచడాన్ని అడ్డుకుంటాం. తెలంగాణకు న్యాయబద్ధంగా వచ్చే హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది అధ్యక్షా.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా serious issue. గతంలో ముఖ్యమంత్రిగారు delegates ను తీసుకువెళతామన్నారు. ఎప్పుడు తీసుకువెళతారు? ఆ ప్రయత్నం త్వరగా చేయవలసిన అవసరం ఉంది. విభజన చట్టంలో స్పష్టంగా చెప్పారు. మనకున్నటువంటి హక్కు అధ్యక్షా. మంత్రిగారు ఇప్పుడు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఈ కొత్త ప్రాజెక్టులు ట్రిబ్యునల్ పరిధిలోకి వస్తాయి. గతంలో ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. అఖిలపక్షాన్ని తీసుకువెళతామని. మా ఖమ్మం జిల్లాను ముంచే కార్యక్రమం జరుగుతుంది అధ్యక్షా. ఇప్పటికే మేము చాలా నష్టపోయాము. మీరు మా రెస్క్యూ కి రావాలి. ఇందులో చంద్రబాబు నాయుడి కుట్ర ఉంది. మేము on-record అప్పుడూ చెప్పాం, ఇప్పుడూ చెబుతున్నాం. రేపు కూడా పోరాటం చెయ్యడానికి సిద్దం. పక్క రాష్ట్రం వారు డెవలప్‌మెంట్ చేసుకుంటే మాకు అభ్యంతరం లేదు, కాని మమ్మల్ని ముంచి డెవలప్ చేసుకుంటే మటుకు ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ పక్షాన, శాసన మండలి సభ్యుడిగా నేను తెలియచేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, ఇది ఎట్లున్నదంటే ***.

(అంతరాయం)

ఇప్పుడు పరిస్థితి ఎట్లున్నదంటే మేము మా పార్టీ తరఫున స్పెసిఫిక్‌గా ఒక విషయం

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, వారు మాట్లాడిన భాష బాగాలేదు. మొన్ననే గాజులు తొడుక్కున్నామా అని ఇదే సభలో చెప్పారు. దానికి వారు క్షమాపణ కూడా చెప్పారు. ఈ రోజు కూడా మహిళలను కించపరిచే విధంగా, అవమాన పరిచే విధంగా మొగుణ్ణి కొట్టి మొగసాలకి ఎక్కినట్లు అన్నారు. అంటే తెలుగుదేశం

***Withdrawn by the Member

విధానమే మహిళలను కించపరచడమా, వారిని చిన్నచూపు చూస్తారా, వారంటే మీకు గౌరవం లేదా? మీకు సోదరీమణులు లేరా? వారు ముందు మహిళలకు బేషరతుగా క్షమాపణ చెప్పి, మాట్లాడాలి.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, వీళ్లకు subject అవసరం లేదు. issue divert చెయ్యాలి, మమ్మల్ని తిట్టాలి. ఇప్పుడు సుధాకర్ రెడ్డిగారు ప్రశ్న లేవనెత్తుతారు. మంత్రిగారు సమాధానం చెబుతారు. ఇద్దరూ కలిసి తెలుగుదేశం పార్టీని తిట్టాలని ఒక కార్యక్రమం పెట్టుకున్నారు. మాకేం అభ్యంతరం లేదు. మాకు మాట్లాడే అవకాశం ఇస్తే, మేము చెప్పుకుంటాము.

మిస్టర్ ఛైర్మెన్ : మహిళలను గౌరవిస్తూ, మీరు వాడిన మాటలు వాపసు తీసుకోండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి : ఇక్కడ మహిళలు ఎవరూ లేరు అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మెన్ : ఇక్కడ ఉన్నారు, లేరు అన్నది ప్రశ్న కాదు. మహిళలు సమాజంలో ఉన్నారు.

శ్రీ అరికెల నర్సారెడ్డి : సారీ అధ్యక్షా. నా మాటలు వాపసు తీసుకుంటున్నాను.

మ. 12.00 సార్, మహిళలకు ఇబ్బందికరమైన భాషవాడామని మీరు భావించినట్లయితే, మేము సంస్కారం ఉన్న వ్యక్తులం కాబట్టి, I am sorry for that. సమయాభావం వల్ల ప్రశ్నోత్తరాల సమయాన్ని ముగించాలని మీరు భావించారు. కానీ ఏమి మ్యాచ్ ఫిక్సింగ్ అయిందే ఏమో గానీ, మరొక ప్రశ్నని టేకప్ చేశారు.

మిస్టర్ ఛైర్మన్: అలాంటి పదాలు వాడకండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, వాళ్లు మా పేరు, మా నాయకుల పేరు తీసుకున్నపుడు మేము మాట్లాడాలి కదా!

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: గౌరవ సభ్యులను ఒక రిక్వెస్టు చేస్తున్నాను. మ్యాచ్ ఫిక్సింగ్ అయిందనో, లేక ఇంకొకటి అయిందనో ఛైర్ మీద ఆరోపణ చేయవద్దని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. సమయాభావం వల్ల మిగతా ప్రశ్నలన్నింటికీ సంబంధిత మంత్రులు సమాధానాలు ఇచ్చినట్లుగా భావించవలసి ఉంటుంది.

### పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు తెలంగాణ ఇంక్రిమెంటు

***ప్రశ్న నెం.503(69)** శ్రీ పూల రవీందర్ : గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా తెలంగాణ ఇంక్రిమెంటును మంజూరు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా ;

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, చిన్న మొత్తాల పొదుపు, రాష్ట్ర లాటరీలు, వినియోగదారుల వ్యవహారాలు, లీగల్ మెట్రాలజీ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్) : (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

### గిరిజన ప్రాంతాలలో ఆశ్రమ పాఠశాలల పనితీరు

***ప్రశ్న నెం. 342(70)** శ్రీ కె.ఆర్.ఆమోస్: గౌరవనీయులైన షెడ్యూల్డు తెగల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) గిరిజన ప్రాంతంలో ఉన్న నైవాసిక ఆశ్రమ పాఠశాలల సంఖ్య ఎంత, సదరు పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య ఎంత ;

(ఆ) హాస్టల్సకు త్రాగునీటి సౌకర్యాలను, పారిశుద్ధ్య సౌకర్యాలను సమకూర్చడమయిందా?

గౌరవనీయులైన షెడ్యూల్డు తెగల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ చందూలాల్): (అ) 43,265 మంది మంజూరైన విద్యార్థుల సంఖ్యతో 150 నైవాసిక పాఠశాలలు, 85,843 మంది విద్యార్థులతో 283 ఆశ్రమ పాఠశాలు ఉన్నాయి.

(ఆ) అవునండీ. అవసరమైన విధంగా అన్ని పాఠశాలలకు త్రాగునీటి సౌకర్యాన్ని, పారిశుద్ధ్య సౌకర్యాలను సమకూర్చడమయింది.

### ప్రభుత్వ భవనాలు మరియు భూముల అమ్మకం

***ప్రశ్న నెం. 483 (71)** సర్వశ్రీ పోట్ల నాగేశ్వరరావు, అరికెల నర్సా రెడ్డి : గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ)గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) ఆర్థిక వనరులను సమీకరించడం కోసం రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, భూములను విక్రయించాలని ప్రభుత్వం భావిస్తున్న విషయం వాస్తవమేనా ;

(ఆ) అయితే, అట్టి భవనాలు, భూముల వివరాలేమిటి ;

(ఇ) పరిపాలన సౌలభ్యం కోసం అట్టి భవనాల విషయంలో చేసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్ల వివరాలేమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) (శ్రీ మహ్మద్ మహ్మూద్ అలీ) : (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

MR. CHAIRMAN: Now, item No.III, Government Motion.

### ప్రభుత్వ ప్రతిపాదన

### "2014–2016 జడ్.ఆర్.యు.సి.సి. మరియు డి.ఆర్.యు.సి.సి.ల్లో సభ్యుల ఎన్నిక" - గురించి

SRI T. HARISH RAO, MINISTER FOR IRRIGATION AND LEGISLATIVE AFFIARS: Chairman Sir, I beg to move that:

"That the Members of this House do proceed to elect One Member each from amongst its Members in the manner required under the Rules of Procedure and conduct of Business in the Telangana Legislative Council to serve on the ZRUCC and DRUCC, Hyderabad division for the year 2014-16." be considered.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Members of this House do proceed to elect One Member each from amongst its Members in the manner required under the Rules of Procedure and conduct of Business in the Telangana Legislative Council to serve on the ZRUCC and DRUCC, Hyderabad division for the year 2014-16." be considered.

(PAUSE)

The Motion was carried.

MR. CHAIRMAN: Now, I have an announcement to be made.

### ప్రకటన

### "2014–2016 జడ్.ఆర్.యు.సి.సి. మరియు డి.ఆర్.యు.సి.సి.ల్లో సభ్యుల ఎన్నిక షెడ్యూల్" - గురించి

In accordance with the practice for conduct of the Elections to the reconstituted ZRUCC and DRUCC of the South Central Railway, Secunderabad for the year 2014-2016, according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme :

| | | | |
|---|---|---|---|
| 1. | Last date for filing of Nominations | : | upto 3.00 P.M. on 23.03.2015 |
| 2. | Date of scrutiny of Nominations | : | at 5.00 P.M. on 23.03.2015 |
| 3. | Last date for withdrawal of Candidatures | : | upto 3.00 P.M. on 24.03.2015 |
| 4. | Date on which a Poll shall if necessary, be held | : | between 10.00 A.M. and 1.00 P.M. on 25.03.2015. |

### సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల తిరస్కరణ గురించి

MR. CHAIRMAN: Adjournment Motion... శ్రీ అరికెల నర్సారెడ్డి గారు మరియు శ్రీ పోట్ల నాగేశ్వరరావు గారు ... రాష్ట్రంలో పెంచిన మెడికల్ కాలేజీల ఫీజుల విషయంపై చర్చించాలని ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైంది.

## రూల్స్ కమిటి నివేదిక సమర్పణ

A copy of the Report of the Committee on Rules, as required under Rule 257(1) of the Rules of Procedure and Conduct of Business.

గౌరవ సభ్యులు శ్రీ పీర్ షబ్బీర్ అహ్మద్ గారు మరియు శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ గారు స్పెషల్ మెన్షన్స్ ఇచ్చారు. వారిని మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

### Special Mention

جناب پیر شبیر احمد(Janab Peer Shabbir Ahmed): چیر مین صاحب! یہ آخری دن ہے، ذرا مجھے بولنے کا موقع دیجئے۔ حج کمیٹی میں کل جو قرعہ ہوا، پورے اندازے میں جو draw ہوا ہے، جو تلنگانہ کو دیا گیا ہے، وہ 2707 ہے، اور جو آندھرا کو دیا گیا ہے، وہ 2245 ہے جبکہ یہاں پر 14% مسلمان ہیں، اور آندھرا میں 6% مسلمان ہیں۔ وہاں پر 100% دیجئے، ہمیں کوئی شکایت نہیں ہے، لیکن تلنگانہ کے ساتھ ناانصافی ہوئی ہے ۔15,000 درخواستیں آئیں، ان میں جملہ 5,000 دیا گیا آندھرا اور تلنگانہ دونوں کو ۔وہاں پر جو درخواستیں آئی تھیں، وہ 3800 ہیں، اور ان کو دیا گیا 2,245، یعنی more than 80% ان کو دیا گیا، جبکہ ہماری آبادی کے حساب سے ہمیں صرف 10% دیا گیا۔ 2006, 2007 & 2008 میں جب میں حج کمیٹی کا چیر مین تھا، اس وقت 6800 حاجی جاتے تھے۔ آج تلنگانہ میں ہم کو جو حاجی دئے گئے ہیں، اسکو بالکل کم کر دیا گیا ہے۔ حیدرآباد میں ہمارے پاس پوری ریاست کے لوگ ہیں، ان کو بھی چلا گیا تو تلنگانہ کے جو main لوگ ہیں، ان کے ساتھ ناانصافی ہوئی۔ میری گزارش ہے، یہاں پر ہمارے سی ایم صاحب اور ڈپٹی سی ایم صاحب ہیں، ان لوگوں سے گزارش ہے کہ Central Haj Committee کو application دیں کہ ہم کو تلنگانہ میں کم سے کم 2,000 seats دی جائیں، کیونکہ گجرات میں حال ہی میں تین دن پہلے جو دیا گیا ہے، وہ more than 3,000 دیا گیا ہے۔ میری گزارش ہے کہ ہمارے تلنگانہ میں کم سے کم 2,000 seats دئے جائیں تو ہمارے سی ایم صاحب کے لئے اچھا رہے گا۔ اس سے پہلے محمد علی شبیر صاحب بھی منسٹر تھے، ہم نے کوشش کی تھی تو قرعہ کے اندر 7,000 کی اجازت ملی تھی۔ آج اتنا کم ہوا، جبکہ 15,000 applications آئے تھے ۔15,000 درخواست گزاروں سے ہر درخواست کے لئے 300 روپے لئے جاتے ہیں، اور وہ رقم مرکزی حج کمیٹی کو جاتی ہے۔ صاحب! مرکزی حج کمیٹی کے پاس ہمارے کروڑوں روپے موجود ہیں۔ سی ایم صاحب نے اسمبلی میں اعلان کیا تھا کہ پہاڑی شریف کے پاس حج ہاؤز بنائیں گے۔ میری گزارش ہے کہ مرکزی حج کمیٹی کے پاس ہمارا جو پیسہ ہے، ہم وہ پیسے واپس لیں، وہ تلنگانہ کا پیسہ ہے، اسے واپس لیں، اور اس کو نئے حج ہاؤز کے کام میں شریک کریں، یہ میری گزارش ہے۔ میں پھر ایک مرتبہ سی ایم صاحب سے گزارش کرتا ہوں کہ وہ ایک application دے کر تلنگانہ کے حاجیوں کے اس کوٹہ کو بڑھائیں تا کہ تلنگانہ کے حاجیوں کو زیادہ سے زیادہ تعداد میں حج کو جانے کا موقع مل سکے۔

جناب محمد محمود علی(Janab Mohd.Mahmood Ali): چیر مین صاحب! ہمارے ممبر نے جو بھی کہا ہے، اسے نوٹ کرلیا گیا ہے۔

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : సార్, తమరి ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. మెహిదీపట్నం జంక్షన్‌లో షానవాజ్‌ఖాన్ అనే మా మిత్రుడు 42 సంవత్సరాల నుంచి ఒక చలివేంద్రం నడిపాడు. ఒకప్పుడు రూ.5వేల ఖర్చుతో నాలుగు నెలల పాటు ఉచితంగా మంచినీళ్లు ఇచ్చేవాడు. ఆయన చనిపోయే నాటికి అది నాలుగు నెలలకి నాలుగు లక్షల రూపాయల వరకు ఖర్చు వచ్చింది. ఆవిధంగా 42 ఏళ్లు ప్రజలకి మంచినీళ్లు ఉచితంగా ఇచ్చాడు. ఆయన కొడుకు, ఆయన మిత్రులు, including myself దాన్ని నడుపుతున్నాం. నేను గత పది సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరమూ వేసవిలో అక్కడికి వెళ్లి చూస్తున్నాను. ఒక్క రోజులో యాభై వేల మందికి నీళ్లు ఉచితంగా ఆ చలివేంద్రం ద్వారా ఇస్తున్నారు. అంత అద్భుతమైన దృశ్యం అది. అదొక చిన్న స్థలం. ఆ స్థలానికి చెందిన రైట్స్ ప్రభుత్వమే ఉంచుకుని ఆయన స్మృత్యర్థం ఆ స్థలాన్ని లీజుకి ఇవ్వమని కోరుతున్నాం. మా ఖర్చుతో, రూ.20లక్షలతో అక్కడ పర్మనెంటుగా ఒక మినరల్‌వాటర్ ప్లాంటుని పెట్టి ప్రతి సంవత్సరమూ ప్రజలకి ఉచితంగా మంచినీళ్లు ఇచ్చే వ్యవస్థని అక్కడ సృష్టిస్తాం. I request the Hon'ble Deputy Chief Minister to kindly get that land allotted to the trust on lease basis.

శ్రీ మహ్మద్ మహమ్మూద్ అలీ(ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం . పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ ఛైర్మన్: టీ విరామం కొరకు సభను పదిహేను నిముషాలు వాయిదా వేయడమైంది.

(The House then adjourned at 12.08 p.m. for 15 minutes for tea break.)

***

మ. 12.20

(After tea break, the House re-assembled at 12.31p.m. with the Hon'ble Chairman in the Chair)

## లఘు చర్చ

### "రైతులకు గిట్టుబాటు ధర, విద్యుత్ పరిస్థితి మరియు రైతుల యొక్క ఇతర అంశాలు" - గురించి

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, వ్యవసాయ అంశం మీద మాట్లాడేందుకు అనుమతించినందుకు మొట్టమొదటగా

మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మన రాష్ట్రం ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. అనేక రకాలుగా నీటి సమస్యలు ఉన్నటువంటి నేపథ్యం. ముఖ్యంగా ఈ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో గాని, విద్యుత్ విషయంలో గాని అనేక ఇబ్బందులున్నాయి. ఈ అన్నింటిలో నేను ప్రభుత్వాన్ని కించపరుస్తూ చెప్పడం లేదు. కానీ, ముఖ్యమైన విషయం అని చెప్పుకుంటూ కూడా జరగాల్సిన రీతిలో బడ్జెట్ కేటాయింపులు జరగలేదని తెలియజేస్తున్నాను. వ్యవసాయ అనుబంధ విభాగాలన్నీ కలిపి రూ.9వేల కోట్ల పైగానే అని ఆర్థిక శాఖా మాత్యులు చెప్పడం జరిగింది.

నాకు నీటి బాధలు వద్దు, వడ్డీ బాధలు వద్దు, విద్యుత్ బాధలు వద్దు, పెట్టుబడి పెట్టింది తిరిగి రావాలని, అధిక వడ్డీలు చెల్లించే ఇబ్బందులు తొలగిపోవాలనే భావన సగటు రైతు ఆకాంక్ష. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో మన భూమి, మన నీళ్లూ మన నిధులు, మన కష్టాలు తొలగిపోవాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. 12వందల పైన అమరవీరులు ఎవరైతే ఉన్నారో వారిలో చాలామంది ఎవరి బ్యాక్‌గ్రౌండు తీసుకున్నా చిన్న, సన్నకారు రైతు కుటుంబాలకు సంబంధించిన వారే. దళితులు, బీసీలు ఇంకా ఇతర వర్గాలవారే ఎక్కువగా ఉన్నారు. వీరందరితో ఆత్మహత్యలు కొనసాగుతున్న నేపథ్యం.

వ్యవసాయానికి నిధులు ఇంకా పెంచాల్సిన అవసరం ఉంది. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ ఇంకా పెంచాల్సిన అవసరం ఉంది. ఇటీవల ఖమ్మం జిల్లాలోని చింతకానికి సంబంధించిన రైతు పత్తి అమ్మకం కాక ఖమ్మం మార్కెట్ యార్డులో బస్తాలమీదనే గుండె ఆగి చనిపోవడం జరిగింది. ఇలా అనేక హృదయ విదారక సంఘటనలున్నాయి. ఇది రాజకీయం చేసేటువంటి అంశం కాదు. కానీ, ఒక హృదయ స్పందన ఉండాల్సిన అంశంగా, ఒక రైతుబిడ్డగా నేను కోరుకుంటున్నాను. ఒకవైపు బంగారు తెలంగాణ అంటూనే, ఎందుకు ఇంతమంది రైతులు చనిపోతున్నారు? వాటికి కారణాలు ఏమిటి? ఈ పరిస్థితులకు ఎందుకు దారితీశాయి అని విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది.

మేము అధికారంలో ఉన్నప్పుడు ఈ సమస్య ఉందని శ్రీమతి సోనియా గాంధీ గారు పెద్ద మనస్సుతో రూ.72వేల కోట్లు రైతు ఋణ మాఫీ క్రింద విడుదల చేయడం జరిగింది. మన రాష్ట్రంలో ఈ ఋణమాఫీ క్రింద ఒక్కొరికి ఐదువేలు ఋణమాఫీ చేయడం జరిగింది. మొట్టమొదటి యుపిఏ ప్రభుత్వం ఆ రకమైన ఆలోచన చేసి ఈ వ్యవసాయ ఆధారిత దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ రైతు సిపిఎం రైతా, ఈ రైతు సిపిఐ రైతా, ఈ రైతు కాంగ్రెస్ పార్టీ రైతా, ఈ రైతు బిజెపి పార్టీ రైతా, ఈ రైతు తెలుగుదేశం రైతా అని చూడలేదు. అందరికీ ఋణమాఫీ వర్తించే విధంగా ఆ కార్యక్రమంతో మేలు చేయడం జరిగింది. ఆ కార్యక్రమాన్ని అందరూ శ్లాఘించడం జరిగింది.

ఈరోజు కూడా తెలంగాణ ప్రభుత్వం రూ.17వేల కోట్లతో రైతు ఋణమాఫీ చేపట్టడం జరిగింది. దానికి మేమందరం ఆహ్వానించడం జరిగింది. మొదటి దఫా నాల్గవ వంతు ఋణాలు బ్యాంకులకు చెల్లించడం జరిగింది. రెండవ దఫాకు కూడా సిద్ధమవుతున్నామని చెప్పారు. చనిపోయినటువంటి రైతు, వారి లీగల్ హైర్స్, వారి ఆధారిత కుటుంబ సభ్యులు, బ్యాంకు యొక్క నియమ–నిబంధనలు లాంటి కొన్ని గ్రౌండు రియాలిటీస్‌లో ఇబ్బందులున్నాయి. వాటిని ఎప్పటికప్పుడు మానిటర్ చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకు చెబుతున్నానంటే, దాదాపు 350 మండలాల్లో కరువు ఉంది. ఇంతవరకు కరువు మండలాలను ఎందుకు గుర్తించలేదో నాకు అర్థం కావడం లేదు. కరువు ప్రాంతాలకి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు అందే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఈ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు పైగా అయినప్పటికీ జిల్లా కలెక్టర్ల నివేదికలు, వ్యవసాయ శాఖ నివేదికలు ఎందుకు రాలేదు. ఎందుకంటే, భూగర్భజలాలు అడుగంటి పోయాయి, సామాన్య వర్షపాతం తగ్గిపోయింది. Drought affected area లో ఒక contingent plan అంటూ ప్రత్యేకంగా లేదు. ఋణమాఫీ పథకం క్రింద రూ.4,250కోట్లు ఇచ్చామని, గ్రీన్ హౌజ్ concept క్రింద ఇంకా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. గిట్టుబాటు ధరలు కల్పించేవిధంగా చెబుతున్నారు. కేంద్రం నుండి లెవి బియ్యం సేకరణ ఆగిపోయింది. మార్కెట్‌లో ధళారులు ఎక్కువ అయ్యారు. ఒక ఏసీబీ అధికారి వరంగల్‌లోని Cotton Corporation అధికారి ఇంట్లో దాడి చేస్తే కోట్లాది రూపాయలు దొరికాయి. అంటే దళారులతో ఎంతవరకు మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతుందో అర్థం అవుతుంది. కృతిమ కొరత చేయడం జరుగుతోంది. మార్కెట్ రేటు రాకుండా చేసి బలవంతంగా అమ్ముకునే పరిస్థితికి తీసుకురావడం, రైతుకు గిట్టుబాటు ధర

కల్పించకవారం పది రోజులు మార్కెట్‌లోనే ఉండేవిధంగా చేయడం జరుగుతోంది. ఒకవైపు మార్కెట్ శాఖ ఆధునీకరణలో భాగంగా మూడు, నాలుగు జిల్లాల్లో కంప్యూటరైజేషన్ చేస్తున్నామని చెబుతున్నారు. ఈ విషయాలన్ని సహృదయంతో స్వీకరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హైదరాబాద్ ఇమేజా, విశ్వనగరమా, బ్రహ్మాండంగా అగ్రిమెంట్‌లు చేసుకుంటారా అనేది అదొక నేపథ్యం. కానీ, గౌరవ మంత్రివర్యులు కూడా వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి, వ్యవసాయంలో అనుభవం ఉన్నటువంటి వారు.

మ. 12.40 అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు వారి ఫాం హౌస్ సేద్యంలో ఎకరానికి కోటి రూపాయల వరకు ఆదాయం వస్తుందని చెబుతుంటారు. వారికి పంటలు, వ్యవసాయం విషయంలో మంచి అనుభవం ఉంది. ఎకరానికి కోటో, ఎంతనో, గిట్టుబాటు ధరలు వచ్చేటట్లు, వ్యవసాయం, సాగుబడి రైతులందరికి అర్థవంతంగా ఉండేటట్లు, వ్యవసాయానికి, రైతాంగానికి ఆ రకంగా సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే మీరు market intervention fund తప్పనిసరిగా పెట్టవలసిన అవసరం ఉంది. ధరల్లో అనేక హెచ్చుతగ్గులు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. బియ్యం మార్కెటింగ్‌లో కూడా ఇబ్బంది ఉంది. లెవీ బియ్యం సేకరణలో ఇబ్బందులున్నాయి. Minimum Support Priceని గత యుపిఏ ప్రభుత్వం హయంలో ఐదు రెట్లు పెంచింది. ఐదు వందలు ఉన్నది, దరిదాపు పద్నాలుగు, పదిహేను వందలకు తీసుకువచ్చారు. ప్రస్తుతం అది కూడా సరిపోదు. ఆ నాటి రైతాంగానికి ఇబ్బందులు దూరం చెయ్యాలనే ఆలోచనతోనే మేము చర్యలు తీసుకున్నాము. ఇప్పుడు కనిసం రెండువేల రూపాయల వరకు వస్తేనే, ఆ పంటల పెట్టుబడికి, దానికి సరిపోతుంది.

ఈ రకమైన పరిస్థితులలో, ఇంతమంది రైతులు, ఫిబ్రవరి నాటికి 780 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతు స్వరాజ్ వేదిక వాళ్లు District Crime Record Bureau (DCRB) వారు ఇచ్చిన డేటా ఇది. G.O. 430 ప్రకారం ఋణమాఫీ క్రింద లక్షన్నర మాత్రమే ఇచ్చే పరిస్థితి ఉంది. దీనిని పెంచవలసిన అవసరం ఉంది. ఎందుకంటే రైతాంగాన్ని ఆదుకోవాలి. ఆర్థికశాఖామాత్యులు చెప్పారు. ఎద్దు ఏడ్చినటువంటి వ్యవసాయం, రైతు ఏడ్చినటువంటి రాజ్యం బాగుపడదని. ఇది అక్షరాలా నిజం. ఇప్పటికి మీరు ఇస్తున్నటువంటిది గాని, చేస్తున్నటువంటిది గాని ఆ సామెతని గుర్తుచేస్తున్నది. అలాగే కనీస మద్దతు ధరలకి తీసుకునే చర్యల వ్యవహారంలో కూడా నోట్ ఇచ్చారు. తరువాత భూ పరీక్షలు చేసే వ్యవహారం గాని, విత్తనాల పంపిణీగాని, యాంత్రీకరణ వ్యవహారం గాని, మాకు స్టేట్‌మెంటు రూపంలో ఇచ్చారు.

విత్తన భాండాగారం, Seed bowlగా చేసే కార్యక్రమంగాని, సాగునీటి ప్రాజెక్టు విషయంలో గాని, మన ఊరు, మన ప్రణాళికగాని, పూలు పెంచే కార్యక్రమం గాని, గౌరవ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు అనేక విషయాలు చెప్పారు. కాని మీరు భరోసా ఇవ్వడంలో, భద్రత ఇవ్వడంలో అది కనిపించలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చింది, ఇక నాకు ఇబ్బందులు దూరమవుతాయి, ఈతి బాధలు తొలగిపోతాయి, ఇక వడ్డీలు తీసుకునే పరిస్థితి ఉండదు, బంగారం కుదువ పెట్టే పరిస్థితి ఉండదు, ఐదు రూపాయల నుంచి పది రూపాయల వరకు వడ్డీలు ముక్కుపిండి వసూలు చేసే పరిస్థితి ఉండదు, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి, బోర్లు ఎండిపోయే పరిస్థితులు రావద్దు ఇవన్నీ కూడా ఉండకూడదని, మేము తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా, ఈ మంచి మార్పులే మేము కోరుకునేది. వ్యవసాయ రంగం పైన లఘు చర్చలో నేను కోరుకునేది ఆ రకంగా మీ చర్యలు ఉంటాయని, అలాగే రైతాంగం యొక్క డిమాండు, మీరు ఇస్తున్నటువంటి సపోర్టుకి ఎంతో వ్యత్యాసం ఉంది అధ్యక్షా. ఈ వ్యత్యాసాన్ని పూరించండి. Contingency Plan మూడు నెలల ముందే చేయవలసిన అవసరం ఉంది. ఈ రోజు నాగార్జునసాగర్ వాటర్ రిలీజ్ కాక, రబీ పంట ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. ఖమ్మంనల్గొండ ప్రాంతాలలో వేలాది ఎకరాలు ఎండిపోయే పరిస్థితి ఉంది.

ఈ రకంగా మీరు ముందస్తు ప్రణాళికలతో, పకడ్బందీగా నిధులు పెంచి, కేంద్రం నుంచి కూడా సహాయం తీసుకుని, కరువు డిక్లేర్ చేసి, ఆ కరువు మండలాలలోని రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం ఉంది. అలాగే కరెంటుకి దీనితో కనెక్టివిటి ఉంది. మూడు సంవత్సరాల తరువాత కోతలుండవు, మా ప్లాన్ ఇదని చాలా బ్రహ్మాండంగా 2600MW వ్యవహారం గురించి చెప్పారు. మరి ఇప్పుడున్నటువంటి Demand-Supply, discomలు ఇస్తున్నటువంటి పరిస్థితి, వారిచ్చిన నివేదికలు, ప్రభుత్వం ఇస్తున్నటువంటి సపోర్ట్‌కి అదనంగా ఇంకొక మూడువేల ఐదొందల

కోట్లు కావాలని ERC చెబుతున్నది. ఇది చాలా అన్యాయం. ప్రభుత్వం కరెంటు షాక్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందని వార్తలొస్తున్నాయి. 5.75% చార్జీలు పెంచడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తున్నది. ఈ రోజు సోలార్ పంపు సెట్ల వ్యవహారంలో మంత్రిగారు అన్నారు గతంలో కిర్లోస్కర్ కంపెనీ ముందుకి వచ్చిందంటున్నారు. కాని, ఈ రోజు కేంద్ర ప్రభుత్వం కూడా సోలార్ విధానం మార్చింది. తక్షణమే విద్యుదుత్పత్తి చేయడానికి ఆలస్యం జరిగేటట్లయితే, 19 లక్షలకి పైగా ఉన్న పంపుసెట్లకి సోలార్ కనెక్టివిటి ఇచ్చినట్లయితే, మీరు రైతాంగానికి మేలు చేసిన వారవుతారు. సబ్సిడి వస్తుంది. Matching grant ఇవ్వొచ్చు. గౌరవ సభ్యులు మనవి చేసినట్లు G.O.Ms.No.421 ప్రకారం లక్షన్నర రూపాయల సబ్సిడీని ఇంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. దయచేసి ఇప్పుడు, రైతు మేలు కోరే ప్రభుత్వం అని మీరు చెబుతున్నారు కాబట్టి, దాన్ని ఐదు లక్షలు చేయవలసిన అవసరం ఉంది. 770 మంది రైతులు చనిపోయిన నేపథ్యం. కాబట్టి నేను కోరుకునేది market intervention fund తో పాటు, గిడ్డంగుల నిర్మాణం కూడా చేపట్టి, లక్షల టన్నులు స్టోర్ చేసుకునే అవకాశం కల్పిస్తామని చెబుతున్నారు. సంతోషం. నాబార్డు కూడా నిధులు ఇస్తుందన్నారు.

కాని అధ్యక్షా, ఇందులో నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుకునేది వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో 5% matching grant ఇస్తేనే వాళ్లకి తప్పనిసరిగా ఆ loan eligibility ఉంటుందనే నిబంధన ఒకటి ఉంది. ఆ matching grant ఇచ్చే పరిస్థితి కొన్ని మార్కెట్ కమిటీలకు లేదని తెలుస్తుంది. కోపరేటివ్ మార్కెట్ సంఘాలు ఏవైతే ఉన్నాయో, ఆ రకంగా మీరు వ్యవసాయ మార్కెట్ కమిటీలనుగాని, పోని కోపరేటివ్ అగ్రికల్చర్ సంఘాలు గాని, ఆ matching grant ప్రభుత్వం తక్షణం శాంక్షన్ చేస్తేనే గిడ్డంగుల నిర్మాణానికి, ఈ లోన్‌కి matching అవుతుందని ఈ సందర్భంగా నేను మీకు మనవి చేస్తున్నాను. ఈ రకంగా మీరు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఎట్టి పరిస్థితులలో కూడా పన్ను పోటు లేకుండా చూడండి. ఎందుకంటే అప్రతిష్టపాలు అయ్యేది మీరు. ఒకవైపు ధనిక రాష్ట్రం అని చెప్పి, ఒకవైపు మిగులు బడ్జెటు అని చెప్పి, వ్యవసాయ రంగం ఇబ్బందులు లేకుండా, పంపు సెట్లు ఎండిపోతుంటే, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అధ్యక్షా. ఇందులో కరెంటు రిలేటెడ్ ఆత్మహత్యలే ఎక్కువగా ఉన్నాయి. పంపుసెట్లు కాలిపోయి, రిపేర్ లేకుండా, అరకొర కరెంటు సప్లై వలన, చాలామంది రైతులు అదే కరెంటు తీగెలని ముద్దాడి, ఆత్మహత్యలు చేసుకున్న దాఖలాలు ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు దురదృష్టకరం. అసలు జరుగకూడదు.

గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. ఏ రైతు కూడా చనిపోవాలని ఎవరూ కోరుకోరు. ఎందుకంటే అది మంచిది కూడా కాదు. మీరు ఆ భరోసా ఇవ్వాలని చెప్పి కోరుకుంటున్నాను. మీరు ఎన్నో కార్యక్రమాలు చేస్తామని చెబుతున్నారు, సంతోషం. ఆచరణలో ఇవన్నీ చేస్తేనే రైతులకి మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. విద్యుత్తు కూడా ఇంతకుముందు నేను చెప్పినట్లు, సోలార్ కనెక్టివిటీ ఇస్తేనే ఇబ్బందులు దూరం చేసిన వారవుతారు. రెన్యువబుల్ ఎనర్జీకి రూ.36 కోట్లు మాత్రమే, అంటే పదిశాతం మాత్రమే పెట్టారు. 800 MWకి మీరు చూపిస్తేనే, మీరు produce చేస్తున్న 6000 MWకి matching అవుతుంది. ఏది ఏమయినా మణుగూరు ప్లాంటుకి ఇబ్బందులున్నాయి. అటవీ అనుమతులు, పర్యావరణ అనుమతుల్లో అనేక ఇబ్బందులున్నాయి. యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకోండి.

Power Finance Corporation నుంచి నిధులు తెస్తామంటున్నారు. ఇప్పటికే మనం రూ.67,000 కోట్ల రూపాయలు అప్పు పంచుకున్నాం. మరి పక్క రాష్ట్రం వారు లోయర్ సీలేర్‌లో మనకు రావలసిన వాటా ఇవ్వడం లేదు. నిన్న కూడా ముఖ్యమంత్రిగారు ఆ సభలో చెప్పారు. దానికి తీసుకుంటున్న న్యాయపరమైన చర్యలగురించి చెప్పవలసిన అవసరం ఉంది. హిందూజా గాని, కృష్ణపట్నం గాని, మనకు న్యాయబద్ధంగా రావలసిన వాటా వుంది. ఎవరి దయాదాక్షిణ్యం కాదు. విభజన చట్టంలోనే స్పష్టంగా పేర్కొన్నారు. ఆ రకంగా చేస్తేనే Demand and Supply మధ్య ఉన్నటువంటి వ్యత్యాసం తొలగిపోతుంది. కేంద్ర ప్రభుత్వం దగ్గరనుంచి కూడా కొంత రిజర్వుడ్ విద్యుత్తును గ్రిడ్ నుంచి తీసుకునే అవకాశం ఉంది. కాంగ్రెస్ హయాంలో ఆ రకంగా, హర్యానాలో ఉన్న జిజర్ పవర్ ప్లాంటునుంచి తీసుకున్న విషయం కొందరు గౌరవ సభ్యులకు తెలిసే ఉంటుంది. ఆ రకంగా ఇప్పుడు కూడా తెచ్చుకునే కార్యక్రమం చెయ్యండి.

విద్యుత్తు చార్జీలు పెంచే కార్యక్రమం మటుకు ఎవరూ సహించరు. ఎందుకంటే మొట్టమొదటి తెలంగాణ రాష్ట్రంలో ఈ పన్నుపోటు వ్యవహారం, అప్పుల వ్యవహారం మంచిది కాదు.

నాకిచ్చిన ఈ అవకాశం ద్వారా ఎట్టి పరిస్థితులలో ప్రజలు పన్నుపోటుని భరించలేరని తెలియచేసుకుంటూ, అలాగే మా పార్టీ తరఫున నేను కూడా నిరసన తెలియచేస్తున్నాను. ఇంకా విద్యుత్తు కష్టాలు ఉన్నాయి. పరీక్షల సమయంలో కూడా చాలా చోట్ల కరెంటు కోతలున్నాయి. మేవుుండే ప్రాంతంలో కూడా కోతలు ఉంటున్నాయి. ఏజెన్సీ ఏరియాలలో కూడా అనేక ఇబ్బందులున్నాయి. ఏదేమైనా రైతాంగం గురించి మీరు ఇచ్చిన స్టేట్‌మెంటుtrue letter and spiritలో అమలు చేయాల్సినటువంటి అవసరం ఉంది. నేను లేవనెత్తినటువంటి అంశాలను దయచేసి సహృదయంతో పరిశీలించండి. ఒక రైతు విస్తృత ప్రయోజనాలు ఆశించే వ్యక్తిగా చెప్పాను. మేము మా హయాంలో చెయ్యగలిగింది చేసాం. ఇప్పుడు మీకు ప్రజలు అధికారం ఇచ్చారు. తప్పనిసరిగా రైతును ఆదుకోవలసిన బాధ్యత మీపైన ఉంది. ఆత్మహత్యలు చేసుకున్న రైతులని పరామర్శించడంలో మీ వైఫల్యం కనబడుతోంది. ఎట్టి పరిస్థితుల్లోను ఆ రకంగా జరగకూడదు. రైతాంగం మంచిగా ఉండాలి. సస్యశ్యామలంగా ఉండాలి. నీటి వసతులు ఉండాలి. పంటలు ఎండిపోకూడదు. కరెంటు కష్టాలు ఉండకూడదు. ఆ రకంగా చర్యలుతీసుకుంటారని, నా కిచ్చిన సమయాన్ని కుదించుకుని, మీరిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు చెప్పుకుంటూ, మరియు గౌరవ మంత్రివర్యులు దీన్ని తీవ్రంగా పరిశీలించాలి.

కొన్ని రసాయన ఎరువుల విషయాలు కూడా చెప్పాలి. నాణ్యత పరిశీలించి, ఏ రసాయన వివరాలు అవసరమో, రైతాంగాన్ని ఎడ్యుకేట్ చెయ్యండి. Onlineలో మీరు ఇప్పటికే చేస్తున్నప్పటికి, ground levelలో JD(Agri) సమీక్షా సమావేశంలో వాళ్ల లొసుగులు బయటపడ్డాయి. వ్యవసాయదారులని educate చేయడంలో చాలా వైఫల్యం చెందారు. ఏ భూమికి ఏ పంట వేసుకోవాలి, ఎలాంటి mechanism, research and development అవసరం వంటి విషయాలు వారికి బోధపరచాలి. ఈ వ్యవసాయ శాఖకి Research and Development అనేది continuous process. అధిక దిగుబడులు రావడానికి ఎట్లాగయితే ముఖ్యమంత్రి గారు చెప్పారో, ఎకరానికి కోటి రూపాయలు వస్తాయని, ఆ రకంగా సామాన్య రైతుకి కూడా research and developmentని మీరు అందుబాటులోకి తీసుకురాగలిగితే, తప్పనిసరిగా వ్యవసాయం అర్థవంతంగా, ఆరోగ్యవంతంగా ఉంటుంది. రైతు మేలు కోరిన వారవుతారు. విద్యుత్తు రంగాన్ని కూడా సంస్కరించవలసిన అవసరం ఉంది. పన్నుపోటుని ప్రతిపక్షాలే కాదు, ప్రజలు కూడా సహించలేరు అని మనవి చేసుకుంటున్నాను. అలాగే రసాయన ఎరువుల విషయంలో గత ప్రభుత్వంలో ఉన్న కొందరు లాబీ చేసి, నిరుద్యోగుల నోట్లో, మన్ను కొట్టారు. కొంతమంది అధికారులను పట్టుకుని, తప్పుదారి పట్టించారు. Ground reality వేరే వుంది. అది కూడా దృష్టిలో పెట్టుకుని, సహృదయంతో ఆలోచించి, రైతాంగానికి మేలు చేస్తారని ఆశిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు: అధ్యక్షా, ఏ ప్రభుత్వం వచ్చినా వ్యవసాయానికి సంక్షోభం మాత్రం తప్పట్లేదు. వ్యవసాయ సంక్షోభానికి అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రభుత్వాలు కారణమయ్యాయి. ఓట్లు ఎక్కువున్నాయి కాబట్టి ఇది రైతు రాజ్యం, రైతుని అన్ని విధాలా ఆదుకుంటాం అంటారు. అసలు ఏ విధమో, ఒక్క విధం కూడా చెప్పరు. ఇదొక పరిపాటి అయిపోయింది. రైతుకు కష్టం వస్తే సహించేది లేదు, రైతు ఇబ్బందులలో ఉంటే మేము పండగలు చేసుకోము, అని చాలా పెద్దపెద్ద ఉపన్యాసాలు అన్ని పార్టీలు ఇస్తుంటాయి. నేను ఒక టిఆర్ఎస్‌నో, లేక కాంగ్రెస్‌నో లేక TDP నో నేను ఏ ఒక్క పార్టీని కూడా మినహాయించడం లేదు. ఎందుకంటే సార్, రోజురోజుకి నానాటికి తీసికట్టు నాగంబొట్టు అని, ఈ వ్యవసాయం రోజు రోజుకి బురదలో కూరుకుపోతుంది. 2004–05లో మన రాష్ట్రంలో మొత్తం స్థూల ఉత్పత్తి లెక్కేసుకుంటే వ్యవసాయానిది 24.07 శాతం వుంది. అప్పటినుంచి దిగజారుతూ, దిగజారుతూ, గత సంవత్సరం మైనస్ 10% GSDP గా నమోదు అయింది. అంటే వ్యవసాయం మైనస్‌లోకి పోయింది. ఎక్కడో ఇరవై నాలుగున్నర పర్సెంటు ఉన్నది, నిన్న పన్నెండు శాతానికి వచ్చింది. నేను చెబుతున్నది ప్రభుత్వం ఇచ్చిన నివేదికల ఆధారంగానే. ఎందుకొస్తున్నది అంటే స్థూలంగా ప్రభుత్వం ఇచ్చే సమాధానం ఏమిటంటే కరువు. కరువు వస్తే, మీరు ప్రత్యామ్నాయంగా ఏం చేసారు? ఇప్పటివరకు ఫలానా మండలం కరువు మండలం అని ప్రభుత్వం ప్రకటించిందా? కరువు మండలాలలో రైతులు తీసుకున్న అప్పులకి ఈ ప్రభుత్వం ఏమన్నా భరోసా ఇచ్చిందా? మీరే ఒప్పుకుంటున్నారు, వర్షాలు రాలేదని సాధారణ వర్షపాతం 900 మిల్లీమీటర్లు కురవాలి. కాని 600 మిల్లీమీటర్లు కురిసిందని చెబుతున్న మీరే, కరువు మండలం ఎక్కడుందో గుర్తించే పరిస్థితులలో ఈ ప్రభుత్వం లేదు.

కరువు మండలాలను గుర్తించి, కేంద్ర సహాయం పొందేటటువంటి చర్యలు ఈ ప్రభుత్వం చేపట్టలేక పోయింది. వ్యవసాయం మౌలికమైనటువంటి సమస్యలలో ఉంది. ఆ సమస్యల్లోకి ప్రభుత్వం పోవటం లేదు. పై పైన కట్టు కట్టేసి, గాయ నయం అయిందని అనుకుంటున్నారు. సార్ రాష్ట్రంలో రైతాంగం 67% మంది రెండు ఎకరాల లోపు ఉన్నవారే. ఇక్కడ వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు కూర్చుని ఉన్నారు. మీరు పంట మార్పిడి జరగాలని కోరుకుంటున్నారు. ఉన్న రెండు ఎకరాలలో ఏమి వేయాలి సార్? ఉన్న రెండు ఎకరాలలో పంట మారిస్తే, అసలు సేద్యం కొనసాగేదెట్లా? వారికి భృతి జరిగేదెలా? అతనికి ఉపాధి దొరికే రెండు ఎకరాల భూమిలో శాస్త్రవేత్తలు సూచిస్తున్నటువంటి పంట మార్పిడి విధానం సాధ్యమా? ఇక్కడ నేను చెప్పదల్చుకున్నదేమిటంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్నటువంటి వ్యవసాయ కమతాలు viable కావడం లేదు. వ్యవసాయానికి ఆ రెండు ఎకరాలతోటి mechanizationకి గాని, లేదంటే అధిక ఉత్పత్తి సాధించడానికి అవసరమైన కార్యక్రమాలేవీ రైతు చేపట్టలేక పోతున్నాడు. ఈ కోవలో అరవైశాతం మంది ఉన్నారనే విషయం ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. 87% మంది రెండు హెక్టార్ల లోపు వాళ్లు. అంటే అది, ఇది కలిపితే ఆ 62 శాతం, ఈ 25% కలిపితే, 87% మంది రెండు హెక్టార్ల లోపు ఉన్నవారే. వ్యవసాయం చేసేది ఎట్లా సార్? ఒక ట్రాక్టర్ కొనలేడు, రైతు కూలీని పిలవాలంటే మూడు వందల రూపాయలు. గిట్టుబాటు ధర పెరగదు. విత్తనాలు నాసిరకంవి దొరుకుతాయి. ప్రభుత్వ అప్పుల మాఫీ పథకంలో వీరికి అప్పు పుట్టదు. రైతు అప్పుల ఊబిలో కూరుకుపోతుంటే, ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలు కనబడడం లేదు. రైతుల్ని ఈ ప్రభుత్వం ఎట్లా ఆదుకుంటుంది సార్? రైతు రాజ్యం ఎక్కడ? వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని చెబుతారు. మీరు గిట్టుబాటు ధరల విషయంలో పోయిన సంవత్సరం market intervention కోసం రూ.350 కోట్ల రూపాయలు ఇచ్చారు సార్. ఈ సంవత్సరం రూ. వంద కోట్లు ఇచ్చారు. అయితే మీరు డబ్బు తగ్గించారని దీన్ని రైతు రాజ్యం అనాలా? Market intervention అనేది ప్రభుత్వం చేపట్టబోయే చర్యల్లో ప్రధానమయినటు వంటిది. పోయిన సారి రూ.350 కోట్లు ఇస్తే, ఈ సారి రూ. 500 కోట్లు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానిది. మీరు వందకోట్లు ఇచ్చి, చేతులు దులిపేసుకుని, ఇది రైతు రాజ్యం అంటారు. ఏం మాట్లాడినా తెలంగాణ బిడ్డ, ఏం మాట్లాడినా బంగారు తెలంగాణ. వీటితోనే వస్తుందా సార్? నేను అందుకే అడిగా. నేను తప్పు చెబితే చెప్పండి. మీరు మాట్లాడిన మాటలే గుర్తు చేస్తున్నాను. వ్యంగ్యం కాదు సార్. మీరు ఈ సంవత్సరం రూ.100 కోట్లు market intervention క్రింద ఇచ్చి, బంగారు తెలంగాణ సాధించాలనుకుంటున్నారా? దెప్పి పొడవడం కాదు సార్, మీ లెక్క మీకు చెబుతున్నాను. మీ బంగారు తెలంగాణ కోసం, వంద కోట్లు ఇచ్చి, రైతుల్ని ఆదుకుంటామంటే, మరి పోయిన సంవత్సరం రూ.350 కోట్లు ఎందుకు ఇచ్చినట్లు?

మ. 1.00 ఈసారి వంద కోట్లతో బంగారు తెలంగాణ వస్తుందంటే పోయినసారి రూ.350కోట్లు ఎందుకు ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న పెద్దలంతా అనుభవం ఉన్న వాళ్లే. మేము ఈ చట్టసభలలో కొత్త తరం వాళ్లం. మాకున్న అవగాహనతో మాట్లాడుతున్నాం. మేము మాట్లాడుతున్నది తప్పని, లేకపోతే వ్యంగ్యంగా ఉందని మీకు అనిపిస్తుంటే అది అవగాహన లేని తనమని అనుకోండి. ఏ విషయంలో కూడా ఎగతాళి చేయాలని మాకు లేదు. మీరు బంగారు తెలంగాణ సాధిస్తామంటే, దానికి సంబంధించిన విజన్ డాక్యుమెంటు ఇవ్వమని అడిగాం. ఎందుకు అడిగామంటే... ఏది చేసినా ఇదే, దీన్నే బంగారు తెలంగాణ అనుకోండి.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి (వ్యవసాయ శాఖామాత్యులు): అధ్యక్షా, కొంత మందికి చెప్పే అలవాటే కానీ చేసే అలవాటుండదు. మాటలు కోటలు దాటుతాయి కానీ చేతల్లో మాత్రం చేయరు. మీటింగుల మీద మీటింగులు, రెవ్యూలు, చర్చలు చేస్తారు కానీ అమలు చేయరు. అటువంటి వాళ్లకి కావాలి విజన్ డాక్యుమెంటు. ఎందుకంటే పని చేయరు కాబట్టి, అది చూపించి ప్రజల్ని మోసం చేస్తారు. కానీ మా ముఖ్యమంత్రి కెసిఆర్ గారి నేతృత్వంలో తప్పకుండా బంగారు తెలంగాణ సాధిస్తాం, అమలు చేసి చూపిస్తాం. సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం. ఏదైనా ఉంటే సలహాలు ఇవ్వండి. పెద్దలు సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ సలహాలు ఇచ్చారు. వ్యంగ్యంగా మాట్లాడుతూ, అనుభవం లేదని క్షమించమని అడుగుతున్నారు. సభకి చాలా మంది కొత్తవాళ్లు వచ్చారు. అందరూ అలాగే మాట్లాడితే సభా సాంప్రదాయాలు ఏమి కావాలి? నాగేశ్వరరావు గారు యువకులు, దయచేసి మంచి సలహాలు ఇవ్వండి. లేదు, రాజకీయంగా మాట్లాడాలంటే చాలా ఉంది. గతంలో మేము కూడా ఉన్నాం, టిడిపి పరిపాలనలో

రైతాంగానికి ఏమి చేశారో చెప్పడానికి మేము రెడీగా ఉన్నాం. కానీ అది పద్ధతి కాదు ఇక్కడ. వ్యవసాయమే దండగ అన్నారు ఆనాడు, కానీ ఈరోజు మా ప్రభుత్వం – వ్యవసాయం పండగ అని చేసి చూపిస్తుంది. కాబట్టి అలాంటి దానికి పోకండి. టిఆర్‌యస్, టిడిపి పార్టీలు వ్యవసాయదారునికి ఏమి చేశాయో చర్చ పెట్టండి, మాట్లాడుదాం. మేము వచ్చి కేవలం తొమ్మిది నెలలు మాత్రమే అయిందండీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 58 సంవత్సరాలు సుదీర్ఘంగా పరిపాలించిన పార్టీలు ఇక్కడ ఉన్నాయి. మేము వచ్చి తొమ్మిది సంవత్సరాలు కూడా కాలేదు, అల్లావుద్దీన్ అద్భుత దీపం లేదు మాదగ్గర. మొన్న పెట్టింది సగం బడ్జెట్, ఇప్పుడిది పూర్తి బడ్జెట్. ఈ బడ్జెటులో మేము పెట్టిన అంశాల మీద మాట్లాడండి. మార్కెటింగ్ ఇంటర్‌వెన్షన్ గురించి మీరు చెప్పారు, మేము దానికి సమాధానం చెబుతాం. అంతేగానీ వ్యంగ్యంగా మాట్లాడితే ఇక్కడ వినడానికి ఎవ్వరూ సిద్ధంగా లేరు.

శ్రీ పొట్ల నాగేశ్వరరావు : చేస్తున్నామని మీరు అంటున్నారు కాబట్టి చేయమనే అడుగుతున్నాను. ఎక్కడైతే తప్పుదారి పట్టిందో దాన్ని గుర్తుపట్టి సరిజేయమని అడుగుతున్నాం. గత లెక్కలు, ఇప్పటి లెక్కలు చూసి మీరు ముందడుగులో లేరన్నది గుర్తు చేయడానికే నేను చెబుతున్నాను. ఒక పార్టీ మనిషిగా సభలో సూటిగా మాట్లాడగలను తప్ప మీ విధివిధానాలను మార్చగలిగే స్థితిలో నేను లేను సార్. మీరేమి చేయాలో నిర్ధేశించే స్థాయిలో నేను లేను సార్.

మీరు వ్యవసాయానికి ఊతం ఇవ్వదలుచుకుంటే ముందు కమతాల సంగతేమిటో ఆలోచన చేయండి. కమతాలు చిన్న కమతాలై వ్యవసాయం viable కావడం లేదు కాబట్టి ఏమి చేస్తే రైతుకి viability వస్తుంది, ఉన్న చిన్న కమతాలలో లాభం ఎలా సంపాదించగలడు, వ్యవసాయం ఎలా గిట్టుబాటు అవుతుందో ఆలోచన చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీరు ఫార్మ్ మెకనైజేషన్ చేస్తామని చెప్పి దానికి రూ.250 కోట్లు కేటాయించారు. మీరు కేటాయించిన మొత్తంతో మండలానికి రెండు ట్రాక్టర్లు వస్తాయి. మీరు ఆ మొత్తాన్ని పెంచడానికి ప్రయత్నం చేస్తే తప్ప రైతాంగానికి అవి విస్తృతంగా అందుబాటులోకి రావు. నా సూచన ఏమంటే – పంజాబు తరహాలో ఈ ఫార్మ్ మెకనైజేషన్ కోసం ఒక సొసైటీ క్రియేట్ చేసి, అక్కడ అన్ని పని ముట్లు అందుబాటులో పెట్టి ఏరోజుకారోజు తక్కువ కిరాయితో ఒక్కొక్క రైతుకి ఆ ట్రాక్టర్లని, పవర్ స్ప్రేయర్లను, వాళ్లు ఏది కోరితే అది, ఒక రోజుకోసం ఆ చిన్న రైతు afford చేసే కిరాయికి ఆ యంత్రాన్ని వాడుకునే పరిస్థితిని తీసుకరమ్మని ఈప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను. పంజాబులో ప్రతి గ్రామంలో సొసైటీ ఉంది, ప్రతి సొసైటీలో ఈ మెకనైజేషన్‌కి సంబంధించిన యంత్ర సామగ్రి దొరుకుతోంది. ఒక పర్మనెంటు ఆఫీసుంది, దానికి ఒక యార్డు ఉంది. అక్కడ పొలం లెవెలింగ్ ఇన్‌స్ట్రుమెంటు, పొలం దున్నే ఇన్‌స్ట్రుమెంట్లు, అన్ని రకాల పనిముట్లు, ఒక గ్రామాన్ని యూనిట్‌గా చేసి అక్కడ అందుబాటులో ఉంచడం వల్ల వాటిని రైతులు వాడుకునే పరిస్థితి ఉంది. రైతు సొంతంగా కొనుక్కోలేని పరిస్థితి ఉంది కాబట్టి వాటిని అందుబాటులో ఉంచమని కోరుతున్నాను.

సార్, ఏదో ఒక కారణంతో రైతుకి అప్పు దొరకడం లేదు. నూటికి నూరు పాళ్లు రైతులకి అప్పు దొరుకుతోందనుకుంటే పొరపాటు. వ్యవస్థీకృతంగా బ్యాంకుల ద్వారా ఇప్పించే అప్పులు 60శాతం రైతులకి కూడా దొరకడం కష్టంగా ఉంది. 40శాతం మంది రైతులు ప్రైవేటు వ్యక్తుల మీద ఆధారపడి ఎక్కువ వడ్డీకి అప్పు తెచ్చుకుంటున్నారు. దాని నుంచి రైతుని బయటకి లాగేస్తే తప్ప మీ పావలా వడ్డీ రుణం రైతుకి అందుబాటులోకి వచ్చే పరిస్థితి రాదని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

ఈ సంవత్సరం ఇంకొక ప్రమాదం రాబోతోంది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన యఫ్‌సిఐ లెవీ విధానాన్ని రద్దు చేసుకునే పరిస్థితి కనబడుతోంది. వాళ్ల గనక లెవీ విధానాన్ని రద్దు చేసుకుంటే ఈ రాష్ట్రంలో పండించే రైస్‌కి మద్దతు ధర రాదు. వ్యాపారస్తులు ఏ ధరకి అడిగితే ఆ ధరకి అమ్ముకొని వెళ్లవలసిన పరిస్థితి రైతుకు వస్తుంది. దాని నుంచి రైతుని కాపాడడం కోసం మీ మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌ని విస్తృతంగా పెంచుకోమని కోరుతున్నాను సార్.

మీరు ఏమి చేసినా కూడా రైతు మీద ఏమీ భారం వేయడం లేదని అంటున్నారు. కానీ నేను ముఖ్యమంత్రి గారి ఉపన్యాసం చూశాను. వ్యాట్‌లో రూ.11వేల కోట్లు ఈ సంవత్సరం అదనంగా రాబడుతామని చెబుతున్నారో అది రైతు మీద కూడా భారమే సార్. ముఖ్యమంత్రి గారు చెప్పిందేమంటే రూ.4వేల కోట్లు కోర్టు వివాదాలలో ఉంది, దాన్ని వసూలు చేస్తామన్నారు. కానీ ఆపైన ఇంకా రూ.7వేల కోట్లు ప్రజల మీద భారం వేస్తే అది పరోక్షంగా రైతుల మీద పడే ప్రమాదం ఉంది. తక్కువ ఆదాయం పొందుతున్న రైతాంగానికి సంబంధించి ప్రధానమంత్రి జనధన్ ఖాతాలో సబ్సిడీ జమ చేసే పద్ధతి ఏదైతే ఉందో, మీరు రైతాంగం మీద వసూలు చేసిన వ్యాట్‌ని తిరిగి వారి ఖాతాలోకి పంపించే

విధానం ఏదైనా ఉంటే చూడండి, చూసి రైతుని ఆదుకోమని చెబుతున్నాను.

సార్, నేను పోయిన సీజనులో నా నాలుగు ఎకరాల పొలంలో వరి వేశాను. పగటిపూట రెండు రెండున్నర గంటలు కరెంటు ఇచ్చారు. రాత్రి పూట మూడు గంటలు ఇచ్చారు. మొత్తం ఐదు గంటలు కరెంటు వచ్చింది. మాదగ్గర బావుల మీదే వ్యవసాయం ఆధారపడి ఉంది. నాది ఒక ఎకరం ఎండిపోయింది, నీళ్లున్నా కరెంటు సరిగా లేక పంటను పండించలేకపోయాం. అంటే ప్రతి రైతుకీ ఈ రకంగా ఇబ్బంది జరిగిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. మీరు మీ మేనిఫెస్టోలో పెట్టిన 9గంటలు, 8గంటలు, 7గంటల గురించి నేను ఏమీ అడగడం లేదు. కనీసం ఒక ఆరు గంటలు కరెంటు పగటి పూట లేకపోతే వ్యవసాయం చేయలేరు సార్. ఎందుకంటే పాము కాటుకి గుర్రై, విద్యుత్ తీగలు తగిలి ఎంత మంది రైతులు ప్రాణాలు కోల్పోయారో మీకు తెలుసు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు సంబంధించి లెక్కలు ఏమున్నాయో తెలియదు. ఎంత మంది ఆత్మహత్య చేసుకున్నారనే దాన్ని వివాదం చేయదలుచుకోలేదు. పొరుగు రాష్ట్రంతో అన్నింటికీ పోటీ పడుతున్నాం కదా, అన్నింటిలో పరస్పరం పోటీ పడుతున్నాం కదా, వాళ్ల పేద రాష్ట్రమంటున్నారు, డబ్బులు లేవంటున్నారు. కానీ అక్కడ ఆత్మహత్యలకు పాల్పడిన రైతుకు పరిహారం క్రింద రూ.5లక్షలు ఇస్తున్నారు. కాబట్టి మీరు కూడా ఆవిధంగా రైతుని కనికరించండి. ప్రమాదంలో మరణించినా లేదంటే ఆత్మహత్యలు చేసుకున్న రైతాంగాన్ని ఆదుకోండి. విద్యుత్ సరఫరాని ఏడు గంటలకు పెంచండి. పగటి పూట ఐదు గంటలు కరెంటు ఇచ్చే ప్రయత్నం చేయండి. ఫార్మ్ మెకనైజేషన్‌ని పెంచండి. సబ్సిడీ క్రింద ఇచ్చే వాటన్నింటినీ చిన్న రైతులకు విస్తృతంగా అందుబాటులో ఉండేలా చూసుకోండి. తద్వారా వ్యవసాయోత్పత్తులు ఏ రకంగా పెంచాలో ఆలోచించండి. రైతుని బలోపేతం చేసే విధంగా, వ్యవసాయాన్ని వదలేయకుండా, పట్టణీకరణ వైపు ఆకర్షితులు కాకుండా, వాళ్ల గ్రామాలలోనే ఉంటూ వ్యవసాయం చేసే పరిస్థితులు ఈ ప్రభుత్వం కల్పిస్తుందని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచాలనే ఆకాంక్షతో ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. మా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్వయంగా ఒక వ్యవసాయదారుడు. వ్యవసాయంలో ఏవిధమైన మెలకువలు తీసుకరావాలి, వ్యవసాయంలో రైతులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగుతున్నాయి అనే దాని మీద సుమారు 30సంవత్సరాలు అధ్యయనం చేసిన మంచి మేధావి మా ముఖ్యమంత్రి గారు. ఆ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఏర్పడిన మంత్రివర్గంలో – వ్యవసాయంలో బాగా రాటుదేలి వ్యవసాయమంటే బాగా తెలిసిన వ్యక్తి, రైతు బిడ్డ అయిన పెద్దలు మా పోచారం శ్రీనివాసరెడ్డి గారిని వ్యవసాయ శాఖామాత్యులుగా నియామకం చేశాం. పెద్దలు నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ – అసలు ఏ ప్రభుత్వాలు రైతుల గురించి ఏమీ చేయడం లేదనే రీతిలో మాట్లాడారు. కాబట్టి దాని మీదే మాట్లాడుదాం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టాం. 2014-15 వరకు గతంలో ఏ, ఏ అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు, రైతులను ఏవిధంగా ఆదుకున్నారనే విషయం గురించి ఒకసారి ఆలోచన చేద్దాం. 2009లో తెలంగాణ ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. మా తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ తుఫానులైతే రావు గానీ మా ప్రాంత రైతులకు వడగండ్ల వాన వల్ల ఎక్కువ నష్టం వాటిల్లుతుంది. వర్షాభావ పరిస్థితులు కూడా ఎక్కువగా ఉంటాయి. మాది వర్షాధార ప్రాంతం కాబట్టి వానలు వస్తాయనే ఉద్దేశ్యంతో జొన్న, మొక్కజొన్న, పెసర్లు వేసుకుంటాం. వర్షాభావ పరిస్థితులు ఏర్పడడం వల్ల ఆ పంటలకి ఇబ్బంది కలిగే పరిస్థితి ఏర్పడింది. 2000 సంవత్సరం నుంచి 2014 వరకు ఆవిధంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరాం. ఇప్పుడు నీటిపారుదల శాఖా మంత్రిగా ఉన్న మా హరీశ్‌రావు గారు 2009లో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్‌కుమార్ రెడ్డి గారిని అసెంబ్లీలో కోరారు. అయ్యా, మా ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి రైతాంగమంతా నష్టపోయింది, వారిని ఆదుకోవలసిన అవసరం ఉంది, వారికి ఇన్‌పుట్ సబ్సిడీని మంజూరు చేయమని హరీశ్‌రావు గారు కోరారు. అప్పుడు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్ కుమార్‌రెడ్డి గారు అసెంబ్లీలో ఏమన్నారంటే – ఒక్క పైసా కూడా ఇవ్వను, నువ్వు ఏమి చేసుకుంటావో చేసుకో పో అని మాట్లాడారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని, మా రైతాంగాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో, మా ప్రభుత్వం రాగానే మా శ్రీనివాసరెడ్డి గారి నేతృత్వంలో, వారికి బాగా తెలుసు కాబట్టి ఇన్‌పుట్ సబ్సిడీకి రూ.480.43కోట్లు మంజూరు చేశాం. సభ్యులు నాగేశ్వరరావు గారు అర్థం చేసుకోవాలి, కొత్త కొత్తగా ఏర్పడిన రాష్ట్రం, రైతులంటే ఏమిటో తెలిసిన వాళ్లం. తెలంగాణ రైతాంగం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకుని, జీఓ లను అమలు చేస్తూ

రైతుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయో లేదో తెలుసుకుని, ఎప్పటికప్పుడు రెవ్యూ చేసి రూ.480.43కోట్లు జమ చేశాం. ఇదొక మచ్చుతునక గా చెబుతున్నాను.

ఉభయ గోదావరి జిల్లాలు వరికి ప్రధానమైన జిల్లాలుగా పేరుగాంచాయి. వాటిని తలదన్నే విధంగా, తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, నిజామాబాదు జిల్లాలలో వరి వంగడాలను అభివృద్ధి చేయడానికి, వరి వంగడాలు ఎలా ఉండాలంటే ఇలా ఉండాలని రైతులను ప్రోత్సహించడానికి, సీడ్ చైన్‌ని పటిష్ఠపరచడానికి మా రైతుల కొరకు రూ.50కోట్లు పెట్టాం. రైతాంగానికి గిట్టుబాటు కావడం లేదనే ఉదేశ్యంతో తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ బౌల్‌గా తీర్చిదిద్దడానికి రూపకల్పన జరుగుతోంది. కరీంనగర్, నిజామాబాదు జిల్లాల్లో ఉండే రైతాంగం ఆ వరి వంగడాలను అభివృద్ధి చేసే కార్యక్రమం చేపట్టాం.

పంట రుణాల మాఫీ గురించి మనందరికీ తెలుసు. ఎన్ని కష్టాలున్నా, ఎన్ని ఇబ్బందులున్నా చేశాం. అధికారుల పంపిణీ సరిగా జరగలేదు. బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులు ఎంతమంది ఉన్నారనే లెక్కలు సరిగా లేకపోయినా, మొత్తం లెక్కలు సమీకృతం చేసి చేశాం. జూన్ 02, 2014 నాడు మేము పదవీ బాధ్యతలు స్వీకరించాం. 3వ తారీఖు నాడే మా ముఖ్యమంత్రి గారు బ్యాంకర్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి, మా రైతాంగంలో ఎంత మంది రుణాలు తీసుకున్నారో చెప్పమని కోరారు. ఆ లెక్కలు, ఈ లెక్కలేవో చెప్పబోయారు వాళు. అలా కాదు,లెక్కలు స్పష్టంగా ఉండాలన్నారు. లక్ష రూపాయల లోపు లోను ఉన్న రైతులు ఎంత మంది ఉన్నారు, బ్యాంకుల్లో బంగారు కుదువుపెట్టి లోన్లు తీసుకున్న రైతులు ఎంత మంది ఉన్నారో లెక్క తీసి విడమరచి చెప్పి, తద్వారా రూ.17వేల కోట్ల రుణాలు ఉన్నట్లుగా తేల్చాం. దాని మీద చిన్న తతంగం చేశామా అధ్యక్షా! ఇది రైతు ప్రభుత్వం, ఇది రైతుని ఆదుకునే ప్రభుత్వం కాబట్టి, ఈరోజు రైతు శ్రేయస్సు దృష్ట్యా వాళ్ల రుణాలు ఎంత ఉన్నాయో లెక్క గట్టి దానికి అనుగుణంగా మొదటి విడతగా రూ. 4250 కోట్లు పోయిన సంవత్సరం బడ్జెటులో కేటాయించాం.

మ. 1.20 రైతులు ఎంతమంది ఉన్నారు. వారి ఖాతాల్లో ఎంత జమైంది అనే విషయాన్ని కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వచ్చాము. సుమారు 35,56,678 మంది రైతులు అప్పులు తీసుకున్నట్లుగా గుర్తించి, రూ.4,969.89కోట్లు వారి ఖాతాలో జమ చేయడం జరిగింది.

నేల సారాన్ని బట్టి దానికి అనుగుణంగా పంటలు వేస్తే, రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందనే ఆలోచనతో వారిని ప్రోత్సహించి నేలమీద అవగాహన కలిగించడానికి వారికి నేల సారాన్ని పరీక్షించే కార్డులు ఏర్పాటు చేశాం.

భూ వనరుల ఇన్‌వెంటరీ కోసం ఎల్‌బిఎస్ఎస్ఎల్‌యు తో ఒప్పందం కుదుర్చుకొని నేల, నీటి విశ్లేషణ పరీక్షల కోసం సుమారు రూ.10కోట్లు మంజూరు చేయడం జరిగింది. సేంద్రీయ ఎరువులతో కాకుండా భూసారాన్ని మెరుగుపరచుకోడానికి గానుగ చెట్లను పంటనేలలో తొక్కి దున్నితే భాగుంటుందనే ఆలోచనతో దైంచా, సైన్యం, పిల్లిపెసర లాంటి విత్తనాలను సుమారు 58,849 క్వింటాళ్లు పంపిణీ చేయడం జరిగింది.

విత్తనాలు బాగుంటేనే, పంట బాగుంటుందనే అవగాహనతో సుమారు రూ.7,750.50లక్షల సబ్సిడీ వ్యయంతో సుమారు 4.08లక్షల క్వింటాళ్ల విత్తనాలు ఖరీఫ్‌కి సరఫరా చేసింది ఈ ప్రభుత్వం.

గతంలో వ్యవసాయమంటే ఎట్టికి చేసేవారిమి, మాకు మెలకువలు ఎవరూ చెప్పేవారు కాదు. గతంలో మండలానికో విస్తీర్ణాధికారి పోస్టులు ఉండేటివి వాటిని అప్పటి ప్రభుత్వాలు రద్దు చేశాయి. కానీ, ఇప్పుడు 4,442 ఏఈఓ పోస్టులను మంజూరు చేసిన ఘనత మా ప్రభుత్వానిది.

నిజామాబాద్ జిల్లాలో ఎర్రజొన్నలు ఉత్పత్తి చేసేటువంటి రైతాంగానికి నష్టం జరిగిందని, వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో స్వయంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆర్మూర్‌కు వెళ్లి అక్కడి రైతాంగంతో సంప్రదింపులు చేసి వారికి రూ.9.07కోట్లు మంజూరు చేయడం జరిగింది.

రైతులకు 50శాతం సబ్సిడీతో వారికి పనిముట్లను, ట్రాక్టర్లను ఇవ్వడం కోసం 2014–15కు గాను రూ.200కోట్లు, 2015–16కు గాను రూ.200.49కోట్లు మంజూరు చేయడం జరిగింది.

హైదరాబాద్‌లో కూరగాయలు కొనాలంటే, మహరాష్ట్ర, చత్తీస్‌ఘడ్ నుండి తెప్పించుకునే పరిస్థితి వస్తుందని చెప్పి అలా జరగకుండా మహబూబ్‌నగర్, నల్గొండ, మెదక్ జిల్లాల్లో గ్రీన్ హౌజ్ కల్టివేషన్ చేస్తే ఒక్కొక్క యూనిట్‌కి కొంత ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉందని గ్రీన్ హౌజ్ కల్టివేషన్ మొదలు పెట్టడం జరిగింది.

డ్రిప్ ఇరిగేషన్‌లో ఎస్సీ/ఎస్టీలకు వందశాతం, చిన్న, సన్నకారు రైతులకు, బిసిలకు 90శాతం అలాగే ఇతర రైతులకు 80శాతం

సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందజేయడం జరుగుతోంది. ఈ రకంగా 2014-15 సంవత్సరానికి 55,630 హెక్టార్లకు గాను రూ.402కోట్లు మంజూరు చేయడం జరిగింది.

ఇంతమంచి వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు సిటీలో ఉండేదానికి కన్నా వారి నివాసం వ్యవసాయ విశ్వవిద్యాలయంలోనే ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని వారిని కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ః గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లుగా ప్రభుత్వం చాలా ప్రోయాక్టీవ్ చర్యలు తీసుకుంటుంది. అందులో అనుమానం ఏమీ లేదు. కాకపోతే, స్పెసిఫిక్‌గా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.

అసలు రైతుకు ఉండేటువంటి సమస్యలు వేరు. వారికి అందుబాటులో ఉండేటువంటి వాటిని చూసుకొని ఒక రకమైనా పంట వేసుకుంటాడు, లేదంటే ఇంకొక రకమైన పంట వేసుకుంటాడు. మన రాష్ట్రంలో రైతులను sensitize చేయాల్సిన అవసరం ఉంది. cropping pattern according to availability of water వారు డిజైన్ చేసుకునే పద్ధతికి మనం ముందుగానే సూచనలు ఇచ్చినట్లైతే చాలా ఆత్మహత్యలు నివారించేటువంటి అవకాశం మన దగ్గర ఉంటుంది. ఆవిధంగా రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించి గాని, అందుబాటులో ఉన్న నీటిని బట్టి ఫలానా, ఫలానా పంటలు వేసుకోవాలనే సూచనలు చేయాల్సిన అవసరం ఉందని మీద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

చాలా కంపెనీల్లో నకిలీ విత్తనాలు వచ్చి, mostly ఆంధ్రా కంపెనీల్లో నకిలీ విత్తనాలు ఉంటున్న సందర్భాలున్నాయి. కాబట్టి అది మన రాష్ట్రంలో జరగకుండా quality seeds వారికి సకాలంలో అందజేసే ప్రయత్నం మన ప్రభుత్వం చేసినట్లయితే వారు మంచి విత్తనాలు వేసుకొని మంచి పంటలు పొందేటువంటి అవకాశం ఉంటుంది.

పంట కాలం వచ్చిందంటే, రైతులు ఎరువుల గురించి ఎప్పుడూ దుకాణాల ముందు వరుసలు కట్టి నిలబడి ఉండడం మనం గమనిస్తూ ఉంటాం. ఎరువులు రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో ఉండవు, కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉండవు. ఎరువుల కంపెనీలన్నీ కూడా ఒక nexus లాగా ఫాం అయి, ఒక గ్రూపులాగా ఫాం అయి artificial scarcityని create చేసి వారు రేటుమీద, availability మీద కంట్రోల్ పెట్టుకుంటారు. కాబట్టి, దీనిని మన డిపార్టుమెంటు ద్వారా ప్రభుత్వం నియంత్రించడానికి చాలా అవకాశాలున్నాయి. అలా ఎరువుల కంపెనీలను నియంత్రించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Minimum support price దీనిని మీరు చూసినట్లయితే, మార్కెట్‌లో ఉదాహరణకు Cotton Corporation of Indiaను తీసుకుంటే, వారు క్వింటల్‌కాటన్‌కి రూ.4,080/- ఇవ్వాలంటే రక, రకాల సాంకేతిక కారణాలు పెట్టి రైతు నేరుగా ఆ ఉత్పత్తిని మార్కెట్‌కి తీసుకురాంగనే దీనిలో moisture content ఎక్కువ ఉందని చెప్పి వారికి క్వింటాల్‌కి రూ.3,500/-లకు గాని, రూ.3,200/-లకు గాని ఇస్తామంటారు. కానీ, రైతు ఒక్కసారి ఆ ఉత్పత్తిని మార్కెట్‌కి తీసుకువచ్చి మళ్లీ వెనుకకు తీసుకుపోలేక బ్లాక్ మార్కెటింగ్ చేసేవారికి గాని, ట్రేడర్‌కి గాని, మధ్యవర్తికి గాని తప్పనిసరిగా అమ్ముకొనే పరిస్థితి వస్తుంది. అదే ఉత్పత్తిని ట్రేడర్స్ Cotton Corporation of India వారికి అమ్ముకోవడంతో మధ్యవర్తిగా వారు లాభం పొందుతున్నారు. అందుకని మార్కెట్‌లో ఉన్నటువంటి nexus ని అదుపు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం గనుక దృష్టి పెట్టినట్లయితే ఇది ఖచ్చితంగా సాధ్యపడుతుందని తెలియజేస్తున్నాను.

## Facilities :

ఈమధ్య కాలంలో ఖమ్మం జిల్లాలో ఒక రైతు పత్తిని అమ్మడానికి తీసుకువచ్చి దానికి సరైన రేటు రాక ఆ రైతు అక్కడనే గుండెనొప్పి వచ్చి చనిపోయాడు. Market infrastructure కి ఈసారి అధనపు నిధులు కేటాయించారు. రైతు ఉత్పత్తి చేసి అమ్ముకోడానికి తీసుకువచ్చిన దానికి storage facility ఉండాలి మార్కెట్‌లో. అలాగే ఆ రైతు ఉండడానికి కూడా అక్కడ అవకాశం కల్పించాలి. ఇలా infrastructure facilities గనుక ఏర్పాటు చేయగలిగితే రైతులకు మనం మేలు చేసిన వారం అవుతాము.

ఎలక్షన్ మ్యానుఫెస్టోలో ప్రామిస్ చేసినట్లుగా గతంలో రైతులకు కొంత లోన్స్ ఇవ్వడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకుల నుండి ఋణం పొందే అవకాశం ఎప్పుడైతే లేదో తక్షణమే వీరు ప్రైవేటు వెండర్ దగ్గర, ప్రైవేటు లోన్స్ ఇచ్చేవారి దగ్గర, మైక్రో ఫైనాన్షియర్స్ దగ్గర ఆధారపడతారు. దానితో వారు వడ్డీమీద వడ్డీ రైతుల దగ్గర వసూలు చేయడం వల్ల రైతులు చాలా నష్టపోతున్నారు. రైతు ఒకసారి పంట వేసుకున్న తరువాత డబ్బుల కోసం రక, రకాల మార్గాలు వెతుక్కుంటారు. కాబట్టి, ఆ మైక్రో ఫైనాన్షియర్స్‌ని, ప్రైవేటు

వెండర్స్‌ని కంట్రోల్ చేసి రైతులకు సరైన సమయంలో ప్రభుత్వం అప్పు ఇచ్చేటువంటి ఏర్పాటు చేయగలిగితే అప్పుడు రైతుకు రిలీఫ్ దొరుకుతుంది.

గుజరాత్ రాష్ట్రంలో crop insuranceకి రూ.365కోట్లు కేటాయించారు. మన రాష్ట్రంలో రూ.105కోట్లు కేటాయించడం జరిగింది. All kinds of crops కి ప్రభుత్వం insurance చేయాలి. ఏదైనా అనుకోని సంఘటనలో రైతుకి పంటలో నష్టం జరిగినట్లయితే దానికి పరిహారం దొరికే అవకాశం రైతుకి దొరుకుతుంది. అలా, ఆ విధానాన్ని గనుక ప్రభుత్వం రూపొందించినట్లయితే, పంటల బీమా వంద శాతం మనం ఇవ్వగలిగినట్లయితే, రైతు ఆత్మహత్య దిశగా పోనేపోడు.

ప్రతి సంవత్సరం National Census కండక్ట్ చేస్తే, ఒక జాతీయ సంస్థ కండక్ట్ చేసిన సెన్సస్‌లో ప్రతి సంవత్సరం కూడా వ్యవసాయం మానుకొని మూడు శాతం మంది వ్యవసాయదారులు, వ్యవసాయం కూలీలు గ్రామాలను వదిలి పట్టణాలకి వలస వెళ్లిపోతున్నారని తేలింది. ప్రతి సంవత్సరం మనం పండిస్తున్న ప్రాంతాన్ని మూడు శాతానికి గనుక తగ్గించుకొంటూ పోయినట్లయితే రాబోయే 15 సంవత్సరాల్లో 50శాతం వ్యవసాయం తగ్గిపోతుంది. రాబోయే రోజుల్లో పంటను ఎంతైతే ఉత్పత్తి చేయగలుగుతామో దానికి సీరియస్‌గా దెబ్బకొడుతుంది. అందుకని దానిని ఆపాల్సిన అవసరం ఉంది. అందుకని వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు కూడా వలస వెళ్లకుండా చూస్తే తప్ప, మన వ్యవసాయాన్ని మనం కాపాడుకోలేం. కాబట్టి, బంగారు తెలంగాణాలో మన కాన్సెప్ట్ ఏముండాలంటే, మన రాష్ట్రం వ్యవసాయంలో కూడా భారతదేశంలో మొదటి రాష్ట్రంగా ఉండేటువంటి పరిస్థితికి తీసుకురావాలి.

అందుకని ఆవిధమైనటువంటి విధానాలని రూపొందించాలని, ప్రభుత్వం ఆదిశగా చర్యలు చేపడుతుందని ఆశిస్తూ మీరిచ్చిన అవకాశానికి నా ధన్యవాదాలతో ముగిస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Friday, the 27th March, 2015.

(The House then adjourned at 1.36 p.m. to meet again at 10.00 a.m. on Friday, the 27th March, 2015).

******

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**